# ఒక పురాతన చిహ్నం

## (వింధియా కథలు)

### మూలం: తమిళం



అనువాదం:ఏండి  సుందరేశస్

**OKA PURATANA CHIHNAM (Vindhiya Kathalu)**
(Anthology of Vindhiya’s Tamil Short Stories)
తెనుగు అనువాదం© Kurinji Publications, California, USA

సంపుటం - 7

**First Edition, 2021**
© KNS Family/Surviving Members

***Cover Design:***
Amir Butt

The front cover illustration is from the ***Kaveri Magazine*** issue dated August, 1952. Used with permission.

The translator acknowledges with thanks the permission to use the illustrations from the various magazines that originally published these short stories.

***Photo Credits:***

***Back Cover:***
Dassen Studio, Coimbatore, India

**Printed at:**

Copy World
1375 University Avenue
Berkeley, CA 94702
Telephone: 1-800-690-2679 (Toll Free)

# ఒక పురాతన చిహ్నం

## (వింధియా కథలు)

**మూలం: తమిళం**

**అనువాదం:**

**ఏండి సుందరేశన్**

**Published By**

**Kurinji Publications**
**El Cerrito, CA 94530, USA**
**10944 San Pablo Avenue # 610**
**Email: rangan.sundaresan@gmail.com**

# ఇందులో

## ముందు మాట

1. ఒక పురాతన చిహ్నం
2. జ్ఞానం వద్దు!
3. హితబోధన
4. తీయని ఆజ్ఞ
5. కొంటెతనం
6. ఆదర్శం నెరవేరింది!
7. తుదిశ్వాస ఆలోచనలు
8. అలనాటి ఆలోచనలు
9. వెంటాడే ఆలోచనలు
10. దాంపత్యంలో నాటకం

# ముందు మాట

ఈ సంపుటంలోని కథలు రచయత వింధియా తన సాహిత్య ఉద్యమం అరంభ దశలో (1948-52) లో రాసినవి. ఇటీవల, అంటే సుమారు 70 సంవత్సరాల తరువాత, ఈ కథలని నేనూ, అక్కయ్య సెల్వి, శ్రీను, మొట్టమొదట చదివాం అన్న మాట! ఇందులోని కొన్ని కథలు వెలుబడిన సమయం మా అన్నయ్య 'నన్ను'[1] Benares Hindu University లో M.Sc., చదువుతున్నారు. అందువలన అతను కూడా ఈ కథలన్నీ చదివారో లేదో అనే అనుమానం మాకు ఇటీవల కలిగింది.

ఇంతకు ముందు ప్రచురించిన ఆరు సంపుటాల్లో వింధియాకి New York Herald Tribune 1950 లో నడిపిన అంతర్జాతీయ కథానిక పోటీలో ప్రసిద్ధి తెచ్చిన ***ప్రేమ హృదయం*** కథ, కళైమగళ్ పత్రిక లో ఆవిడ పురస్కారం అందుకున్న కథలు, వచ్చాయి. వాటిని ప్రసిద్ధి కదలు (well-known) అని వర్గీకరించుతే ఈ సంపుటంలోని కథలని అల్ప ప్రసిద్ధి (less well-known) అని పిలవవచ్చు.

కాని ఈ సంపుటంలోని కథలగురించి మాటాడానికి చాలా సరసమైన విషయాలున్నాయి.

ముఖ్యంగా ఇందులోని మూడు కథలగురించి మన విమర్శ మొదలిడుదాం:

1. తుదిశ్వాస ఆలోచనలు
2. అలనాటి ఆలోచనలు
3. వెంటాడే ఆలోచనలు

ఈ కథలు తమిళంలో చదివినప్పుడు - మూడు కథల పేర్లు గమనించినప్పుడు - వీటికి తప్పకుండా మూలాధారంగా ఒక సంబంధం ఉండాలని అని నాకనిపించింది; దాని గురించి పరిశోధన చెయ్యాలని అనుకున్నాను.

మొదటి కథ 1948 లో వెలుబడింది; తక్కిన రెండూ 1952 లో ప్రచురమయ్యాయి. మూడు కథల్లోనూ మనం చదివేది వేరే వేరే ఘటనలు, వేరే వేరే పాత్రలు అని గుర్తు

---

[1] Dr. S. నారణన్ (1930-2019)

చేసుకోవాలి.  ఐతే మూడు కథల్లోనూ సామాన్యాంశం ఏమిటా అని ఆలోచించి చూస్తే వృద్ధాప్యంలో  ఒక వితంతువు స్పష్టంగా కనిపిస్తుంది. ఒక గుదిబండగా - కుటుంబంలో కట్టుబాటు, క్రమం, దిద్దుబాటు - అమలు చేసే వ్యక్తి ఆ స్త్రీ. ఆవిడ ప్రభావితం ఈ మూడు కదల్లోనూ ప్రతిఫలింపడం మనం చూస్తాం. ఆవిడ పోయిన తరువాత కుటుంబంలో  - మూడు సందర్భాల్లో - ఎటువంటి ఆలోచనలు చోటుచేసుకున్నాయని మనకి అర్ధమౌతుంది. ఇదే ఈ మూడుకథలలోని సాంకేతిక పోలిక - Symbolic Similarity.

ఈ కథలు రాసినప్పుడు విందియా 21-25 ఏళ్ళ యువతి. ఈ కథల్లోని ఘటనలు, వయసు చెల్లిన అత్తగారు,  రచయిత స్వయంగా అనుభవించారని అనిపిస్తోంది. మూడు కథల్లోనూ వచ్చే కోడళ్ళ పాత్రలలో వింధియా అక్కక్కడ పరకాయ ప్రవేశం చేసి ఉండాలి. ఇవన్నీ ఊహామాత్రంగా  రాయడానికి అవకాశం తక్కువ.

ఈ మూడు కథలు ఒకే సంపుటంలో సమకూర్చాలని అక్కయ్య సెల్వీ సలహాతో నేను ఏకీభవించాను.

***ఒక పురాతన చిహ్నం*** లోని ఘటనలు, పాత్రలు ఇన్ని సంవత్సరాల తరువాత నాకు కళ్ళకి కట్టినట్టుగా కనిపిస్తున్నాయంటే దానికి కారణం అవి నిజంగా మా పిన్ని ఊరులో జరిగినవి అని మీకు తెలియజేస్తున్నాను.

**జ్ఞాపకం వద్దు!** 1948 లో రాసిన కథ. కాని 1950 లో దాన్ని - అదే ఇతివృత్తంతో - కొన్ని అప్రధాన పాత్రల పేర్లు మార్చిన తరువాత  - వేరే వివరణాత్మక శైలిలో - ***ప్రేమ హృదయం*** గా పాఠకులు చదివారు. రెండు కథల్లోనూ మానసిక బాధతో అల్లాడుతున్న పడుచు భార్య పేరు భాను.  1948 కథలో ఆమె సఖి మనకి వివరాలు చెప్తున్నారు. 1950లో భానువే సూటిగా పాఠకులతో మాడాడుతోంది. ఈ కాకతాళీయం మాలో ఎవరూ చాలా కాలం వరకూ  గమనించకపోవడం గమనార్హం!

***హీతబోధన,  కొంటెతనం*** - ఈ రెండు కథలకి మధ్యతరగతి కుటుంబం ఆధారం. మొదటి కథలో విషాదాంత స్థితిని  భరించే దంపతులున్నారు; రెండవ దానిలో సరదాకి సరసమైన చేష్టలు చేసే పెద్దలూ, అబ్బాయిలూ ఉన్నారని తెలుసుకుంటాం.

***తీయని ఆజ్ఞ, ఆదర్శం నెరవేరింది!***  ఇవి - ప్రణయ కథలు (Romantic Stories) కాకపోయినా శృంగార రసం వీటిలో ఉంది. విచిత్రమేమిటంటే ఈ కథల్లోని యువతులు

పాఠకులు ఎదురుచూడని సాహసం చేస్తున్నారు! మొదటికథలో శంకర్ సరస్వతిని పెళ్ళాడుతున్నాడు. అది "ఆదర్శ సంబంధం!" అని విజీ అతన్ని పొగడుతోంది! రెండవ కథలో రామనాథన్ రాధైని ప్రేమించడం ఆమెకే ఆశ్చర్యంగా ఉంది! పాత్రల చిత్రీకరణ ఆరసించి చూస్తే ఈ ముగింపులు తప్పనిసరి అనే భావన కలుగుతుంది.

ఈ సంపుటంలో ఆఖరిగా ***దాంపత్యలో నాటకం*** చేర్చడం గురించి నాకు సంతోషంగా ఉంది. దాంపత్య పరిస్థితులు ఆరసించి వింధియా ఎన్నో కథలు రాసారు. ఈ కథని వేరే ధోరణిలో, హాస్యరసానురంజకంగా రాసారు; చదివిన తరువాత నాకు చురుక్కుమనిపించింది!

***దాంపత్యలో నాటకం*** అని ఆఖరి కథకి పేరు నిర్ణయం చెయ్యగానే నాకు పేరు మోసిన ఒక పాత పాట గుర్తుకి వచ్చింది:

". . . ఆటలు, పాటలు, నాటికలు -నేటికి ఇక చాలిద్దామా? . . ."[1]

ఎప్పటిలాగే నేను అనువదించిన కథలని తమిళంలోనూ, తెలుగులోనూ చదివి మంచి సలహాలు ఇచ్చిన అక్కయ్య సెల్వీకి, మా పరివర్తనలో పాల్గొని, తర్కించిన శ్రీనుకి నా ధన్యవాదాలు.


********

[1] రేడియో అన్నయ్య, అక్కయ్య నడిపిన బాలానందం కార్యక్రమం ముగింపులో ఈ పాట వింటాం

# పాఠకులకి ఒక సందేశం

మా అక్కయ్య వింధియా కధలని తెలుగులో అనువదించి 8 E-Books గా ప్రచురించాలని 2018 లో ఒక అనువాద బృందం స్థాపించడమైంది. ఆ తరువాత సహృదయులు, మా పాతాకాల కుటుంబ మిత్రులు శేషారావు గారు  మా బృందంలో చేరి తనూ కొన్ని కధలు అనువదించారు. ఇంతకు ముందు ప్రచురమైన Cupid's Alarm సంకలం లోని కొన్ని కధలు అతను ఏరుకున్నారు.

ఇక్కడ బృందం సభ్యుల పేర్లు ఇస్తున్నాం.



(కీర్తిశేషులు) S. నారణన్

(Chennai, India)



సెల్వీ విశ్వనాధన్

(Los Alamos, New Mexico)



ఏండి సుందరేశన్

( El Cerrito, California)



S. శ్రీనివాసన్

(Austin, Texas)



K.V. శేషారావు

(Vizainagaram, India)


ரௌபாக்...

# ఒక పురాతన చిహ్నం

ప్రొఫెసరు చులకనగా ఆ ప్రశ్న అడిగేసారు: "మామల్లపురం[1]లో శిల్పాలు మీకు ఎంతవరకు నచ్చాయి?"

అతని కంఠధ్వనిలో దృఢత్వం కనిపించింది, కాని మొహంలో చిరునవ్వు చోటుచేసుకుంది.

రామనాథన్, అతని బృందం ఇచ్చిన జవాబులు విని నవ్వుతూ అతను మళ్ళీ అన్నారు: "నా మాటలు వినండి. మహేంద్ర పల్లవుడు, నరసింహ పల్లవుడు, రథాలు, ఏనుగుల భారీ శిల్పాలు - ఇవన్నీ విని, చూసి, నాకూ విసుగు పుట్టేసింది! మీకు ఎవి వింతగా, కొత్తగా . . . లేదు, లేదు , నిలకడగా కనిపిస్తున్నాయో, అవన్నీ అలాగే ఉండనీ! . . . ఇప్పుడు, ఒక కొత్త పోటీ! దానికి బహుమతి ఒక గొప్ప కళాత్మక పుస్తకం! వివరాలు, ఇదిగో! మనకి రెండు వారాల సెలవులు వస్తున్నాయిగా? మీరందరూ, వేరేవేరేగా, మీకు నచ్చిన పురాతన, చరిత్ర సంబంధమైన ఒక ఊరు, లేక ఒక కొండ, కోవిలకి వెళ్ళి దాని గురించి ఒక వ్యాసం రాయాలి! మన కాలేజీ పత్రికలో ప్రతీ నెలా ఒక వ్యాసం ప్రచురించి, ఆఖరికి, ఉత్తమ వ్యాసంకి బహుమతి ఇవ్వాలని నిశ్చయించాం!"

"సార్, మీరే మాకు సలహా ఇవ్వండి, సార్! . . . ఆ మంచి జాగాలేవో మీరే మాకు చెప్పండి!" అని కొందరు విద్యార్థులు అతన్ని ఆతురతతో అడిగారు.

"వినండి, మీరందరూ కలిసి వెళ్ళకూడదు! ఒంటరిగా, వేరే వేరే చోటలకి వెళ్ళి రావాలి, అదే ముఖ్యం! అవేం ప్రసిద్ధి చెందిన స్థలాలుగా ఉండనక్కరలేదు; వాటిగురించి చాలామంది ముందే రాసివున్నారు. మనకి తెలియకుండా ఎక్కడో దాగివున్న చోట్లగురించి మీరు రాయండి! పురాతన ఖ్యాతితో చిన్న చిన్న గ్రామాలు మన తమిళనాడులో బాగా వ్యాపించి ఉన్నాయి; అవన్నీ మన కాలేజీ పత్రిక మూలంగా మనం సర్వ జనులకు తెలియజేయాలి!"

---

[1] చెన్నై పట్టం చేరువలో ఉండే ఒక దేవాలయం

ప్రొఫెసరు  మాటలు విని విద్యార్థుల ఉత్సాహం ఎక్కువైంది; అందరూ అతని అభిరుచిని శ్లాఘించారు.

నేల వాలిన పాదరసంలాగ  విద్యార్థులు ఒకరికొకరు వేరయ్యారు.

'మనం ఎక్కడకి వెళ్దాం?' అని రామనాథన్ ఆలోచించాడు; ఏం చెయ్యాలో తెలియక బాధ పడ్డాడు.

"పేరు మోసిన ఊరులు తెలుసుకోవాలంటే పుస్తకాలు చదివితే దొరుకుతాయి! ఇప్పుడు మనం చేసేదేముంది? ముఖ్యత, గౌరవం లేని ఊరులు కనిపెట్టడం ఎలాగ?" అని రామనాథన్ తండ్రిని అడిగాడు.

రామనాథన్ బాగా పెరిగిన యువకుడు - ఆకారం, దేహబలం, భంగిమ - అన్నీ చూడడానికి ఎంత ఇంపుగా ఉన్నాయి! పిల్లవాడులాగ వాడు తనముందు పాకులాడడం చూసి ఆ తండ్రికి మనసులో ఆశ్చర్యంతోబాటు, కొంచెం గర్వమూ చోటుచేసుకుంది. ఆ నిమిషం పాదరసంతో కలుపుకున్న బంగారంలా అతను మారిపోయారు!

"ఈ చెన్నై పట్టంకి చేరువలోనే పాడి[2], తిరుత్తణి, అని ఎన్నో గ్రామాలున్నాయి! వాటికి స్థల పురాణాలుకూడా రాసిపెట్టారే?" అన్నారు అతను.

"నాన్నగారూ, మనకి కావలసినది చరిత్రసంబంధమైన ఒక ఊరు. భక్తులకీ, మతాలకీ, అక్కడ పని లేదు!" అన్నాడు రామనాథన్.

అప్పుడే తలజుత్తుని దువ్వుకుంటూ శాంత అక్కడకి వచ్చింది.

"అలాగైతే, అన్నయ్యా,  నీకు కావలసిన ఏ ఊరూ దొరకదు!"  అని అంది.

రామనాథన్ ఆమెని తేరిపాఱ చూసాడు.

"ఆ రోజుల్లో మహారాజులకీ, మతాలకీ, మంచి పొత్తు ఉండేది . . . మహారాజులు పెద్ద పెద్ద ఆలయాలు కట్టారు . . .  భక్తులు . . . "

రామనాథన్ చెల్లెల్ని అశ్రద్ధతో చూసాడు. ఇంతలో నాన్నగారు తన భార్యని రెండు సార్లు పిలిచారు. "మీ అమ్మని అడగండి. దానికి గుర్తుందేమో?

---

[2] చిత్తూరు జిల్లాలో ఒక గ్రామం

శ్రీనివాసనల్లూరు[3]లో కొరంగనాధర్[4] కోవిల ఉంది. దానికి చరిత్రసంబంధం ఉంది; సర్కారు సంరక్షణ కూడా ఉందని విన్నాను," అన్నారు.

శాంతా వెంటనే వెళ్ళి తల్లిని ఈడ్చుకొని వచ్చింది; ఆ తల్లి మొహంలో  చెప్పలేని సంతోషం చోటుచేసుకుంది.

"అవును, అక్కడొక కోవెల ఉందని విన్నాను," అని చెప్పి, అసలు సంగతి ఏమిటో తెలుసుకొని ఆవిడ ఆహ్లాదపడ్డారు. "రాము, ఇదొక నెపంగా పెట్టుకొని నువ్వు తప్పకుండా వెళ్ళిరావాలి! పాపం, పోయిన సంవత్సరం వదిన నాతో ఏమందో తెలుసా? 'నీ పిల్లలెవరూ మా పల్లెటూరుకి రాకూడదని ప్రతిజ్ఞ చేసుకున్నారా?' అని ఆవిడ అడిగినప్పుడు నాకెలాగో అనిపించింది. నువ్వు పట్ణంలో పెరిగిన అబ్బాయివి, నువ్వు వచ్చావని వదిన మైమరచిపోతుంది! తప్పకుండా వెళ్ళి రా!" అని ఆవిడ అభినందించారు.

శాంతా, మెల్లగా, "అమ్మా, నాకూ వెళ్ళాలని ఉంది," అని అనగానే రామనాధన్ మొహం వర్షాన్ని చూసి ఆనందిస్తూ వడగళ్ళు పోగుచేస్తున్న బాలుడులాగ మురిసిపోయింది.

"అమ్మా, అమ్మా, శాంతా కూడా నాతో వస్తే మంచిది . . . ఆ పల్లెటూరులో నేను ఒంటరిగా ఏం చేస్తాను? అదే నాకు బెంగ!" అని రామనాధన్  అడగ్గానే తల్లి ఆక్షేపించలేదు.

"వదిన మీకు అన్ని విధాలా అతిథి సత్కారం చేస్తుంది. మీకేం భయం వద్దు! శాంతా, వదినని ఏమని పిలవాలని బెంగ పడకు. ఆవిడ నీకు మామి;[5] జ్ఞాపకం ఉంచుకో! అవి తల్లి సముదాయించింది.

** ** **

కొంచెం ముందుగానే ఒక ఉత్తరంలో తమ ప్రయాణ వివరాలు తెలియజేసి, రామనాధన్, శాంతా, తిరుచ్చి వచ్చిచేరారు. వాళ్ళు బస ఉన్న ఇంటికి శ్రీనివాసనల్లూరు మామయ్య వచ్చి, కలుసుకొని ప్రేమానురాగాలతో వాళ్ళని

---

[3] తిరుచ్చి సమీపంలో ఒక చిన్న గ్రామం

[4] తిరుచ్చి-సేలం రహదారిలో ఇది ఉంది. ఈ కోవిలకి అధ్యక్ష దేవత విష్ణువు.

[5] మేనమామ భార్య

బస్సులో తన గ్రామంకి తీసుకొనివెళ్ళారు. బస్సు ప్రయాణంలో అతను అన్నారు: "మా ఊరు కోవిలని చూడాలని మీరు వస్తున్నారే, అదే మాకు చాలా సంతోషంగా ఉంది!" కాని ఆ తరువాత అతను అన్న మాటలు విని రామనాధన్ ఉత్సాహం వెనకాడింది.

"మా ఊరుకి ఏమైనా ముఖ్యత ఉందంటే, అదంతా ఈ కొరంగనాధర్ కోవిల గురించే; మరేం లేదనే చెప్పాలి . . . మేం - మీ బంధువులం - ఇక్కడ ఉన్నాం, ఆ కారణంవలనే మీరు రావడం అలవాటు చేసుకోవాలి!" అన్నారు అతను.

"మీ ఊరులో ఒక పురాతన కోవిల ఉంది, అదే ఒక పెద్ద విశేషంకదా!" అని శాంతా అన్న ప్రశంస మామయ్య లెక్క చెయ్యలేదు. "అదేం గొప్ప కోవిల? ఎప్పుడూ మూసినట్టే ఉంది. కావాలంటే మనం వెళ్ళి ఎప్పుడైనా దాన్ని చూడవచ్చు! మేం మా అగ్రహారంలో ఉన్న కోవిలలోనే పూజలన్నీ చేస్తున్నాం. ఈ కోవిల గురించి ఎవరో ఒక రాజు ఏదో రాసిపెట్టాడట, అందుకే సర్కారు దాని సంరక్షణకి డబ్బు ఖర్చు పెడుతున్నారు!" అని ఎటువంటి ఉత్సాహం లేని ధోరణిలో అతను మాటాడారు. అది విని ఆ మిగిలివున్న సంతోషమూ రామనాధన్ మనసులోనుంచి మాయమైపోయింది!

ఒక చిన్న వంతెన రాగానే బస్సు ఆగింది. అక్కడ కావేరీనది పాయ లాగ ఒక చిన్న సెలయేరు కనిపించింది; ముగ్గురూ దిగి నడిచారు. అక్కడున్న ఇద్దరు ముగ్గురు నౌకర్లకి మూటాముల్లెలు అప్పగించి, ఇంటికి తీసుకురమ్మని ఆజ్ఞ ఇచ్చి, మామయ్య గట గట నడిచారు. "ఇల్లు ఎక్కడ?" అని శాంతా అడగ్గానే అతను వేలుతో చూపించిన దిశలో, దూరంలో ఒక మట్టి గోడ కనిపించింది. మౌనంగా అందరూ నడిచారు. పట్టంలో పెరిగిన పిల్లలు కాలువగట్టుని చూస్తూ నడిచి, మట్టి గోడని దాటి, లోపలికి ప్రవేశించారు. వరుసగా, ఒక నుయ్యి, ధాన్యపుకొట్టు, కొన్ని అరటి చెట్లు కనిపించాయి: 'ఓహో, ఇది ద్వారం కాదు!' అని పిల్లలు తెలుసుకున్నారు.

"ఇదేం పెరడా?" అని శాంతా అడిగింది.

"అవునమ్మా! . . . ఇదే త్వరగా ఇంటికి వెళ్ళే మార్గం . . ."

పుస్తకాల్లో, కథల్లో, శాంతా చదివి, ఆనందించిన గ్రామాల్లో మామూలుగా చోటుచేసుకునే దృశ్యాలు - గలగల కొమ్ముల గజ్జెలు, ఘుణ ఘుణ మెళ్ళో గంటలతో ఎద్దుల బండ్లు, వీధుల్లో గ్రామస్తులు - ఎవరూ ఇక్కడ కనిపించనేలేదు!

ఒక పిల్లవాడు పరుగెత్తుకొని వచ్చాడు, వీళ్ళని ఒక సారి తొంగి చూసి వెంటనే లటుక్కున పారిపోయాడు. మళ్ళీ, తిరిగి వచ్చి రామనాధన్ దగ్గరకి వచ్చి “బావ!” అని ప్రేమతో అతని చేతులు పట్టుకున్నాడు. పిల్లవాడి మొహం చూసి రామనాధన్ మనసు పులకరించింది.

ఆ తరువాతి పది, పదిహేను నిమిషాల వరకూ ఆ ఇంటిలో జరిగిన ఘటనలు త్వరగా కొనసాగాయి. పిల్లలందరితో కలుసుకొని అన్నయ్యా, చెల్లెలు, ఆనందించారు. మేనమామ, అతని భార్య అభినందించిన విధంగా రామనాధన్, శాంతా అందరితోనూ కలిసి మెలిగారు. ఆ ముచ్చటలలో రామనాధన్ కంటే శాంతాపే ఎక్కువగా సంతోషం అనుభవించింది; రామనాధన్ మనసంతా ఆ కొరంగనాధర్ కోవిల మీదే ఉంది!

గ్రామం చేరుకున్న రెండవరోజే మామయ్య వాళ్ళతో కొరంగనాధర్ కోవిలకి వెళ్ళారు. సర్కారు సంరక్షణలో ఆ కోవిల ఉందనే ఒక ప్రకటన అక్కడున్న ఒక బోర్డులో రాయబడి ఉంది. అది చదివి రామనాధన్ హర్షించాడు; కాని కొంచెం సేపట్లో వాడికి నిరుత్సాహం వచ్చేసింది!

ఒక చాలా చిన్న గోపురం; గర్భగృహం పదిహేను అడుగులకి మించి లేదు, కోవిల అంటే అంతే, మరేం చెప్పడానికి లేదు! దాని చుట్టూ ఒక ఇనుము దడి లేవనెత్తి సర్కారు తమ బాధ్యత నెరవేర్చుకున్నారు. బయటనున్న గోడలలో ఏవో కొన్ని శాసనలు కనిపించాయి కాని అవి రామనాధన్కి బోధపడలేదు. గోడలమీద చెక్కివున్న శిల్పాలు వికారంగా, దారుణంగా కనిపించాయి. ‘సరే, కోవిల లోపల ఏమైనా గొప్పగా ఉందా?’ అంటే, అక్కడా ఏమీ లేదు. దాన్ని ఆవరించిన చీకటిలో ఏమీ కనిపిస్తేనా? ఒక చిన్న ప్రమిదె కూడా లేదు. ఓరవాకిలిగా ఉన్న ద్వారం మూలం దొరికిన ఆ కొంచెం వెలుతురులో ఒక మూల గుండ్రంగా ఏవో కనిపించాయి. వాటిగురించి రామనాధన్ ఉత్సాహంగా అడిగాడు. “అవి కుండలు, మేమే పెట్టాం!” అని ఒక నౌకరీ చెప్పాడు. అంతే, రామనాధన్ విశ్వాసం

కృషించిపోయింది! మళ్ళీ కోవిల బయటికి వచ్చి పరిసరాలు బాగా చూసాడు. తన వ్యాసంకి ముఖ్యంగా  కావలసినదేదీ లేదని గుర్తుచేసుకున్నాడు.

"ఈ బోర్డులో రాసివున్నారే, అందుకే ఈ సంరక్షణ అంతా!" అని మామయ్య కూతురు అన్నం[6] శాంతాకి చెప్పడం రామనాధన్ విన్నాడు; ఆ సందేశం తన మనసులో పదిలం చేసుకున్నాడు.

"అదీ చాలా ముఖ్యం! ఒక కోవిల గురించి సాక్ష్య పత్రం, శాసనం అని ఏమైనా దొరికిందనుకో, దాన్ని మనం జాగ్రత్తగా కాపాడి తీరాలి! మనం దీన్ని కోవిల అని పిలవకపోయినా,  ఇదొక అచలమైన రాతి శాసనం అని ఒప్పుకోవాలి! కోవిల అని నొక్కిచెప్పడం ఎందుకు? విగ్రహం అంటూ ఏమీ లేదే?" అని అడిగింది శాంతా.

"ఉందే, లోపల ఉందే?" అన్నారు మామయ్య.

"అవును,  ఉన్నారు . . . చీకటిలో అతను మనకి కనిపించరు!" అంది అన్నం.

"అయ్యయ్యో, అలాగా? ఎవరా దేవుడు?"

"అతనే . . . ఆంజనేయుల స్వాములవారు . . . "

రామనాధన్, శాంతా, ఒకరినొకరు అర్ధపుష్టితో చూసుకున్నారు.

అక్కడున్న మూడు రోజులూ రామనాధన్ చేతుల్లో కేమెరా, టార్చ్ లైటుతో, రెండు మూడుసార్లు ఆ కోవిలకి వెళ్ళాడు. కాని ఏదీ ముఖ్యంగా దొరక్కపోవడంతో తన అన్వేషణ గురించి గొప్పగా చెప్పుకోడానికి జంకాడు. శాంతా మరదలు అన్నంతో కలిసి కావేరీ నదికి స్నానంకి వెళ్ళడం అలవాటు చేసుకుంది. రామనాధన్ ఒంటరిగా కోవిలకి వెళ్ళి కొన్ని ఫోటోలు తీసాడు.

రామనాధన్, శాంతా తిరుగు ప్రయాణంకి సిద్ధమైయ్యారు. వాళ్ళని సాగనంపినప్పుడు ఆ ఇంటి ఇల్లాలు "రాము, నాకు తెలుసు, మా ఊరులో గొప్పగా నీకేం దొరుకుతుంది?" అని బాధ పడ్డారు. కాని శాంతా నవ్వుతూ "అలాగ అనకండి. మా రోజులు ఇక్కడ మజాగా గడిచాయి. నేను అన్నయ్యతో రావడం మంచిదైందని నాకు సంతోషంగా ఉంది!" అని అంది.

[6] తమిళంలో దీనికి అన్నపూరణి, హంస అని కూడా అర్ధం ఉంది

"నాలుగు రోజుల ముచ్చటలు  మజాగానే ఉంటాయి. మరి నిత్యమూ ఇక్కడ ఉండేవారికి ఎలాగుంటుంది?" అని అప్పుడు మెల్లగా వినిపించిన మాటలు అన్నం అంతరాత్మలోనుంచి వచ్చాయా?

రామనాథన్ ఆమెను ఉగ్రతతో చూసాడు. ఆ మొహంలోని శోకం, ఉత్సాహం గమనించాడు. ఇప్పుడే అన్నం అతనికి ఒక వ్యక్తిగా కనిపించింది. నాలుగు రోజులుగా తన అవగాహనలో ఆమెకి చోటు లేదని గ్రహించి అతనికి కొంచెం విచారమూ కలిగింది. 'అవును, ఆమె చెప్పినది ఎంత నిజం! ఎంత అణకువతో చెప్తోంది!' అని తన్ను తానే ఓదార్చుకున్నాడు.

** ** **

మద్రాసుకి తిరిగి వచ్చే ప్రయాణంలో శాంతా ఉత్సాహంతో తను అనుభవించిన అతిథి సత్కారం గురించి అన్నయ్యతో పదే పదే మాటాడింది. ఒక్కొక్క పేరుగా అందరినీ వల్లించి, వాళ్ళని పొగడుతూ వచ్చింది. "అవును, మనకి ఉపచారం చేసినవారిని మనం ఎన్నడూ మరిచిపోకూడదు!" అని రామనాథన్ ఏకీభవించగానే,  నవ్వుతూ "అన్నయ్యా, నువ్వు నీ డైరీలో ఏమైనా గురుతులు రాసావా?" అని అడిగింది.

రామనాథన్ పెదిమలని అదుముకున్నాడు; "నువ్వు నీ డైరీలో ఏదో రాయడం నేను చూసాను; కోవిలగురించి నీవేం రాసావ్?" అని అడిగాడు.

"కొరంగనాదర్ అంటే ఆంజనేయుల స్వాములవారని మనకి తెలియకపోవడం వింతగా లేదూ?" అని శాంత నవ్వుతూ అడిగింది; తన డైరీ అన్నయ్యకి అందించింది.

పట్టుచొక్కాయి కావాలని ఆశ పడుతున్న పాప అర్ధణా మిఠాయి ఇస్తే చాలని సంతోషపడినట్టు రామనాథన్ ఆ డైరీని ఆతురతగా చదవసాగాడు:

*"గ్రామం అంటే ఇక్కడ మరేం లేదు, ఒకే ఒక వీధి. సరాసరి పది ఇళ్ళు - అదే ఈ అగ్రహారం! ఇక్కడ జీవించే ప్రజలు తాము ఎన్ని ఇక్కట్లు అనుభవించినా మాకు ఏ కష్టమూ రాకూడదని అతిథి మర్యాద చేస్తున్నారు. ఇటువంటి అతిథి సత్కార్యం పట్ణంలో మచ్చుకైనా కనిపించదే? నిన్నరాత్రి తలనొప్పి అని నేను చాలాసేపు నిద్రపోలేదు. అది చూసి మామయ్య బాగా నిద్రపోతున్న మామిని లేపేసారు.*

ఆవిడ లేచి ఏం జరిగిందో తెలియక గాబరాలో పడిపోయారు. మామయ్య చెప్పిన తరువాత, తొందరగా, మేడమీదనుంచి కింద దిగివచ్చి, కుంపటి ముట్టించి, మిరియాలతో కాషాయం తయారు చేసి, నాకు ఇచ్చారు. అప్పుడు అర్ధరాత్రి! చూసారా, ఎంత ఆదరణ, ఎంత సానుభూతి!

ఇవాళ తెల్లవారుజామున ఒక దృశ్యం చూసాను. మామీ కుంపటి ముట్టించి కాఫీ డికాక్షణ్ తయారు చేస్తున్నారు. ఇంతలో అన్నం గోశాలకి వెళ్ళింది. పశువుల కాపరి ఆవుని, దూడని తీసుకొని వచ్చాడు. అన్నం పాలు పితికింది. పళ్ళు తోముకుంటూ నేను ఆ దృశ్యం చూసాను.

పదిహేనేళ్ళు నిండిన అన్నం ఎంత చక్కగా పూజ చేస్తుందో మీకు తెలుసా? ఆమె పేయజలంకోసం కావేరీనదికి వెళ్ళినప్పుడు నేనుకూడా వెళ్ళాను; ఇంటిలో స్నానం చేసి మేం వెళ్ళాం. మేం ఆ రోజు వచ్చిన బస్సు ఆగిన వంతెన దాటి, కొంచెం దూరం నడిచి, ఒక చెట్టు చేరుకున్నాం. అక్కడ శిధిలమైన కొన్ని ప్రతిమల మధ్య ఒక విఘ్నేశ్వరుడు ఎత్తుగా కనిపిస్తున్నాడంటే దానికి కారణం అన్నం రోజూ చేసే పూజే అని చెప్పాలి . . .

సెలయేరులోనుంచి బిందెలో నీళ్ళు నింపి అన్నం విఘ్నేశ్వరునికి స్నానం చేసింది; తను తీసుకొనివచ్చిన ఇత్తడి బుట్టనుంచి పెరుగు, పాలు తీసి అభిషేకంకి వాడింది. మళ్ళీ బిందెలో నీళ్ళు నింపి విగ్రహంమీద కుమ్మరించింది. ఆ బుట్టలో చిన్న చిన్న డబ్బాలు ఎన్ని ఉన్నాయో! విగ్రహం మీద, చాలా చోట్ల, పసుపు, కుంకుమం, పూసింది. ఏనుగు తొండంలో వరుసగా కుంకుమంతో చుక్కలు పెట్టి అలంకరించింది. ఆ తరువాత విఘ్నేశ్వరుని ముందు ఒక ముగ్గు గీసి, పళ్ళు, తమలపాకు, వక్కపొడి, బెల్లం, నైవేద్యంగా పెట్టి. పూజ చేసి, నవస్కరించి, లేచింది.

ఆహా, అన్నం ఏది చేసినా అందులో ఒక సొగసు, ఒక ఘనత ఉంది! ఇక దాని పెళ్ళికి వయసు వచ్చేసింది, తనకి మంచి వరుడు రావాలనే ఆకాంక్ష వలన వాళ్ళ అమ్మమ్మ సలహా ప్రకారం అన్నం ప్రతీ రోజూ విఘ్నేశ్వరునికి, తులసీదేవతకి పూజ చేస్తోందని విన్నాను . . .

*పూజకి కావలసిన సామగ్రి - పసుపు, కుంకుమం, ముగ్గులకి పిండి, అక్షింతలు - వీటికని అన్నంకి ప్లాస్టిక్ డబ్బాలు పంపాలని నేను ఆలోచిస్తున్నాను. అన్నయ్యా, ఏమంటావ్?"*

"నీ డైరీలో గురుతులన్నీ అన్నం గురించే," అని అంటూ రామనాధన్ డైరీని తిరిగి అందించాడు.

"అన్నయ్యా, నాకు అన్నం బాగా నచ్చింది; గ్రామంలో మనం చూసే పిల్లలెవరూ దానిలాగ లేరు!"

పురాతన స్త్రీల ఘనతకి సాటిగా అన్నం మెలుగుతోంది. 'అన్నయ్య అవగాహనలో కనిపించని ఒక ప్రాచీన వైభవం నేను చూసాను!' అని శాంత గర్వపడవచ్చుగా?

"అన్నయ్యా, ఇదిగో విను. మనం చూసి ఆహ్లాదించిన అతిథి సత్కారం, పూజలు గురించి కథలు, వ్యాసాలు రాయవచ్చుగా? నువ్వే నా డైరీలో గురుతుల ఆధారంతో ఎందుకు ఒక వ్యాసం రాయకూడదు?"

ఆమె ప్రశ్న విని రామనాధన్ చిరునవ్వు నవ్వాడు.

అవును. ఎన్ని సార్లు చూసినా తన మనసులో ఆ కొరంగనాధర్ కోవిల గురించి తాయడానికి ఏ ఆలోచనా తోచనేసేలేదు. కాని ఓ రెండు మూడు సార్లు తను వాడిగా చూసి పదిలం చేసుకున్న ఆ యువతి గురించి, ఆమె పరిసరాలగురించి రాయడం సాధ్యం అని తెలిసింది.

ఐతే ప్రొఫెసరు దానికి బహుమతి ఇస్తారా? ఇవ్వరు.

ఇక రామనాధన్ స్నేహితులు అతనొక ప్రేమలేఖని రాసినట్టు గోల పెడతారు. "అన్నం నీకు దొరికిన బహుమానం!" అని కొనియాడతారు!

"ఈ పోటీలో నా వ్యాసంకి యోగ్యత లేదు!" అని రామనాధన్ అన్నాడు; శాంత అన్నయ్యతో ఏకీభవించింది.

కాని రామనాధన్ మనసు దాన్ని నమ్మకుండానే ఉంది!

********

**(మూలం ప్రచురణ: కావేరీ, ఆగస్ట్, 1952)**



# జ్ఞానం వద్దు!

“భాను!”, “భాను!” అని రెండు సార్లు పిలిచాను. తలుపు ద్వారంని చాలా సార్లు తట్టాను; జవాబు రాకపోవడం చూసి ఆశ్చర్యపడ్డాను.

‘ఇవాళ ఏం వారం? - ఆదివారం కాదే!’ అని మళ్లీ గుర్తుచేసుకున్నాను.

ఇవాళ ఆమె భర్త ఆఫీసుకి వెళ్ళి ఉంటారే? లేకపోతే నేనెందుకు వస్తాను? ఆదివారం యౌవనదశలోని ఈ దంపతులు ఇంట్లో chess ఆడుకుంటారు. అటువంటి సమయాల్లో నేను వెళ్ళను. కాని మా ఆయన ఆఫీసు పనిమీద tour వెళ్లారనే కారణం వలన వారం తెలియక వచ్చాసేనేమో అని నాకు అనుమానం కలిగింది. ‘ఇది ఆదివారం!’ అని ఖాయపరచుకొని మళ్ళీ “భాను!” అని తలుపు తట్టాను.

“ఓ, కప్పు, నువ్వా . . . ఇదిగో వస్తున్నాను!” అని జవాబు వచ్చింది; కొన్ని నిమిషాల తరువాత భాను తలుపు తెరచింది.

ఆమెను చూసి నేను ఉలికిపడ్డాను; నేను మొదట పిలిచినప్పుడు భాను, కృంగిన మనసుతో, చిన్నబోయి  ఉండాలి; అందుకే నేను పిలిచానని ఆమె గ్రహించలేదు.

“ఇదేంటి? ఏమైంది నీకు ఒక నెలలో - కొంప మునిగినట్టు!” అని వెంటనే ఆడిగేసాను.

“ఏమీ లేదులే . . . లోపలికి రా!” అని భాను నాకు స్వాగతం చెప్పింది.

“ఏమీ లేదంటున్నావ్, నీ మొహం చూస్తే అది అబద్ధం అని నాకు తెలుసు . . . నిజం చెప్పు! లేకపోతే ‘భానుకి డోకు, వాంతులు!’ అని అందరికీ చెప్తాను!” అని బెదిరించాను.

“నా మనసు పడుతున్న బాధకి అదొక్కటే తక్కువ!” అని భాను వాపోయింది. అలసటతో పడకమీద వాలింది.

"సరేలే, నువ్వు ఎందుకిలా అల్లాడుతున్నావో చెప్పు . . . మనసులో దాచుకొని బాధ పడకు, ఆరోగ్యం ఇంకా బాగా దెబ్బ తింటుంది . . . ఒక నెలలో ఇలాగ విపరీతంగా ఏమైంది నీకు?" అని నేను ఓదార్చుతూనే అడిగాను.

"చెప్పడానికే సిగ్గేస్తోంది! . . . వింటే నువ్వూ నవ్వుతావేమో? చెప్పకపోతే నా మనసులోని భారం నేనే భరించాలి, అవునా? . . . ఇతరులకి ఇవన్నీ అల్పవిషయాలుగా కనిపించవచ్చు . . . కాని, నాకో . . . " అని అంటూ భాను తటపటాయించుతూనే నాతో తన క్షోభ చెప్పుకుంది..

పువ్వులు రాలడానికి సిద్ధంగా ఉన్న చెట్టుకి ఒక ఊపు చాలుగా, పువ్వులన్నీ గబగబమని నేల వాలుతాయి! అలాగే భాను నాతో అన్ని కబుర్లూ తెలియజేసుకుంది.

సంతుష్టమైన జీవితంలో మొట్టమొదట ఒక అల్పమైన కలత చోటుచేసుకుంటే, అది బ్రహ్మాండంగానే కనిపిస్తుంది; అసలు దాన్ని ఎలా లోబరచుకోవాలో తెలియదు. అదే ఒక పెద్ద సమస్యగా మారితే, మనసూ, దేహమూ నీరసంగా కనిపిస్తాయి.

అవన్నీ నాకు తెలియదా? భాను వ్యాకులత చూసి నేను నవ్వలేదు; ఆమె మనోవ్యధ నేను గ్రహించాను.

ఇంతవరకూ భాను దాంపత్య జీవితంలో కళంకమంటూ రవంతైనా ఏమీ చొరబడలేదు. ఆ దంపతుల మధ్య అనురక్తి, దానికి మించిన నిబద్ధత నాకు అసాధారణంగా కనిపించేవి. కాని ఇప్పుడు భాను మనసులో ఒక కళంకం చోటుచేసుకుంది; ఆమె దాన్ని భరించలేక బాధపడుతోంది.

అప్పుడే పుట్టిన శిశువులో వైకల్యం కనిపిస్తే ఒక తల్లి బాధ పడుతున్నట్టు, కష్టపడి తను పూర్తిచేసిన వర్ణచిత్రంలోని పొరబాటు చూసి తపించిపోయే ఒక చిత్రకారుడులాగ, భాను నరకవేదనతో కూలిపోతోంది.

ఆమె భర్త రఘు తోటి ఉద్యోగి నరసింహన్ తన భార్య జయంతో తరచుగా వీళ్ళ ఇంటికి వస్తూవుంటాడు. వీళ్ళుకూడా చాలాసార్లు వాళ్ళని చూడడానికి వెళ్ళేవారు. మగవారిద్దరూ మంచి స్నేహితులు; స్త్రీలూ అలాగే అన్యోన్యంగా మెలిగారు. ఆదివారం అని వస్తే నలుగురూ, కుషీగా, బీచూ, సినిమా, తక్కిన చోట్లకి కలిసి వెళ్ళడం అలవాటు చేసుకున్నారు.

భాను సహజంగా అందరితోనూ స్నేహభావంతో, చనువుగా మెలిగే మనిషి; కొంచెం పరిచయం అవగానే ఇతరులతో సరళంగా మాటాడుతుంది. జయం ఎవరితోనూ నోరు విప్పి నాలుగు మాటలు కూడా అనదు. అందువలనే భాను నరసింహన్ తో మాటాడినట్టు జయం రఘుతో మాటాడదు. ప్రారంభంలో భానుకి తనుమాత్రం నరసింహన్ తో ఎక్కువగా మాటాడడం చూసి జయం అపార్థం చేసుకుంటుందేమో అని భయం కలిగింది. కాని జయం స్వభావం తెలిసిన తరువాత ఆ బెంగ పూర్తిగా పోయింది.

రెండు నెలలకి ముందు జయం పుట్టిల్లుకి వెళ్ళిపోయింది. అప్పటినుంచి నరసింహన్ వీళ్ళ ఇంటికి మాటిమాటికి రావడం అలవాటు చేసుకున్నారు. ఏ కారణం వలనో అతని రాకపోకలు తగ్గాలని భాను అంతరంగం ఆశించింది.

'పాపం, అతని భార్య ఇంట్లో లేదు. ఇక్కడ మావారితో మాటాడానికి అతను వస్తున్నారు, అది న్యాయమేకదా? మనకెందుకీ ఈ కారణం లేని ద్వేషం?' అని మొట్టమొదట భాను తన్ను తానే మందలించుకొంది.

ఐనాకూడా ఆమె మనసులో ఆ అసంతృప్తి మళ్ళీ మళ్ళీ లేచింది. తన భర్త అతన్ని తమ ఇంటికి ప్రతీ ఆదివారం రావాలని పిలవడమూ, నరసింహన్ 'సరే!' అని వెంటనే సమ్మతించడమూ చూసి భాను చీదరపడింది.

'ఇతనెందుకు మాతో నిత్యమూ రావాలి?అదేదో జయం మాతో ఉన్నప్పుడు కుషీగా ఉండేది; ఇప్పుడు ఇతనెందుకు మా ఇద్దరిమధ్య?' అని భాను ఆలోచించింది.

అసలు అతనితో కలిసి మాటలాడానికి తనకి ఇష్టం లేనప్పుడు, కారణం లేకుండా అతనిగురించి తన మనసులో అసంతృప్తి లేచినప్పుడు, అతనితో తన భర్త అన్యోన్యత పెరుగుతూంటే తనకి మనశ్శాంతి ఎలాగ సాధ్యం? 'కాని అందువలన నా ద్వేషం పెరగకూడదు!' అని భాను నిశ్చయించింది.

'జయం లేకపోయినా ఎప్పటిలాగే నేను అతనితో మాటాడుతున్నాను. అలాగే, అతనూ అలవాటుగా మన ఇంటికి వస్తున్నారు. రానీ, మనకేం పోయింది?' అనికూడా భాను తనలో కారణం చెప్పుకుంది.

కాని అదీ మనసులో స్థిరంగా నిలబడలేదే? పాపం! అనుమానం, అసంతృప్తి ఇంకా ప్రబలమయ్యే విధంగా ఘటనలు జరుగుతుంటే తను చేసేదేముంది? 'నరసింహన్ యోగ్యుడైన మనిషా?' అనే ప్రశ్నకి 'కాదు!' 'కాదు!' అనే జవాబే మళ్ళీ మళ్ళీ ఆమె అంతరాత్మలో లేచింది. ఆకాశంలో ఎందుకు మెరుపులు? సముద్రంలో ఎందుకు అలలు? ఈ ప్రశ్నలకి ఎవరైనా కారణాలు చెప్పగలరా లేక ఆ సంఘటనలు ఆపగలరా? అలాగేకదా మన మనసు కూడా? అది పరిశోధనలకి లోబడదే?

ఒకరోజు బస్సులో ప్రయాణం చేసినప్పుడు, భాను, ఆమె పక్కనే రఘు, అతనికి పక్కన నరసింహన్ - అని వరుసగా - కూర్చొనివున్నారు. 'బస్సులో జనం కిక్కిరిసిగా ఉన్నా మేం ముగ్గురం ఇలాగ వరుస క్రమంగా కూర్చోగలిగాం!' అని భాను సంతోషించింది.

అప్పుడే ఒక స్త్రీ బస్సెక్కింది. ఆమె నిలబడవలసిన అగత్యం చూసి రఘు మర్యాదతో వెంటనే లేచి తన జాగా ఆమెకి ఇచ్చారు.

"మీరు కూర్చోండి!" అని భాను ఆవిడకి చెప్తూంటే గభీమని నవసింహన్ భానుని తన పక్క జరిగి కూర్చోమని చెప్పి ఆ స్త్రీని భాను జాగాలో కూర్చోమని సూచించారు.

భానుకి ఒళ్ళు మండింది. "నాకు వద్దు!" అని అంటూ ఆ స్త్రీనే ఆ ఖాళీ జాగాలో కూర్చోమని చెప్పింది. ఆ స్త్రీ "మీరిద్దరూ కూర్చోండి!" అని చెప్పింది. కాని భాను కదల్లేదు, అలాగే నిలబడింది; ఆఖరికి ఆ స్త్రీ ఆ ఖాళీ జాగాలో కూర్చోంది.

భాను తన భర్త మొహం చూసింది; అందులో ఏ మార్పూ కనిపించలేదు. తను నోరు విప్పి చెప్పకుండానే భర్తకి నరసింహన్ మీద అసహ్యం కలుగుతుందని భాను ఊహించింది. కాని అతని మొహంలో శాంతం చూసి ఆమెకి జుగుప్స కలిగింది.

వెంటనే 'భర్త అంటే ఇలాగెవరైనా ఉంటారా? ఇదేం బోళాతనం?' అని ఆమెకి పట్టరాని కోపం వచ్చింది. కాని త్వరలోనే అది నరసింహన్ మీద రోతగా మారింది.

'ఇతనేం మనిషి! తను వెంటనే లేచి ఒక ఆడదానికి జాగాలివ్వని అతనికి అనిపించదేం? నాకు ఉపకారం చేస్తున్నారట - తను జరిగి నాకు జాగా ఇస్తున్నారు! మర్యాదగా, మూడవ మనిషిగా తను లేచి నిలబడకపోయినా, నోరు

మూసుకొని ఉండాలి! ఛీ, ఛీ, ఆ రోజు బస్సులో అన్య పురుషుడెవడో నా భర్త అని అందరూ అనుకున్నారు!" అని భాను చీదరపడింది.

"ఇక అతన్ని మనతో రమ్మని పిలవకండి!" అని నిర్మొహమాటంగా భర్తకి చెప్పాలనుకుంది; కాని ధైర్యం రాలేదు.

'మావారి మనసులో దుర్బుద్ధి అనేది లేనేలేదు! కళ్ళతో చూసినా అతను ఏదీ గ్రహించరు! ఇతరులని తప్పుబెట్టకూడదని అతని భావన, మరి నా మాటలు అతనెలా నమ్ముతారు? అతని మనసులో సహజంగా అసూయ, జుగుప్స లేవనప్పుడు నేను చేసేదేముంది?" అనే బెంగ, అనుమానం భానుకి వచ్చేసాయి; భర్తని ఏమీ అడగలేదు.

ఆ మరుసటి వారం ఆమె భర్త సినిమాకి వెళ్దామని అన్నప్పుడు భాను 'నేను రాను!' అని అనాలనుకుంది. కాని అతను ప్రేమతో పిలిచినప్పుడు అలా అనడానికి ఇష్టం లేదు;ముగ్గురూ కలిసి వెళ్ళారు.

ఆ సినిమాలో హీరోయిన్ గా నటించే రత్నమాలతో భానుని చాలామంది సరిపోల్చేవారు; నేనూ చెప్పివున్నాను; ఆమె భర్తకూడా భానుకి చెప్పివున్నారు. అందగత్తె ఐన ఆ నటితో తన్ను సరిపోల్చడం విని భాను చాలా సంతోషించేది, గర్వపడేది. కాని ఆ రోజు నరసింహన్ అదే అభిప్రాయం తెలియజేసినప్పుడు, భాను చిన్నబుచ్చుకుంది. కాని తన్నే నిందించుకుంది.

'అందరూ అంటున్నదే అతనూ అన్నారు; నేనెందుకు దాన్ని అపార్థం చేసుకోవాలి?' అని భాను తనలో అడుక్కుంది.

'ఇటువంటి మానసిక వ్యధలనుంచి మనం తప్పించుకోవాలి; ఇక వీళ్ళ ఇద్దరితో నేను ఎక్కడకీ వెళ్ళను!' అని భాను నిశ్చయించింది.

కాని ఆ మరుసటి వారం, కొత్త మాసంలో, భర్తకి జీతం వచ్చే వారంలో, ఇంటికి కావలసిన చిల్లరసామానులు కొనవలసిన అగత్యం వచ్చేసింది.

'ఈ వారం మాత్రం వెళ్దాం!' అని భాను వాళ్ళతో వెళ్ళింది.

ఒక పుస్తకాల దుకాణంకి ముగ్గురూ వచ్చిచేరారు. లోపల ప్రవేశించడానికి ముందు రఘు "భాను, నువ్వు ఏమైనా మంచి పుస్తకాలు చూసి తీసిపెట్టు. నేనింతలో పక్కనే కొట్టుకి వెళ్ళి నాకు Brush, Toothpaste కొని తెస్తాను,"

అన్నాడు. ఉక్కిరిబిక్కిరవుతూ, బాధతో, "నేను ఒంటరిగా ఉండాలా? నేనూ వస్తాను" అని భాను అంది. "ఒంటరితనం ఏమిటి . . . నరసింహన్ ఉన్నాడుగా? నేను త్వరగా వచ్చేస్తాను," అన్నాడు రఘు.

'బాగుంది! నరసింహన్ నాకు మంచి తోడట!' అని భాను చీదరించుకుంది. 'ఇతనికి నరసింహన్ యోగ్యత గురించి మంచి అభిప్రాయం ఉందా, లేకపోతే తెలిసే ఇలా చేస్తున్నారా?' అని ఆమెకి అనుమానం కలిగింది.

కాని భర్త మొహంలో అతనికి నరసింహన్ మీదున్న నమ్మకం, విశ్వాసం గుర్తుచేసుకున్న తరువాత ఆ అనుమానం తొలగింది.

'ఆశ్చర్యం, మావారులాగ ఎవరుంటారు? వీళ్ళిద్దరి గుణాల మధ్య హెచ్చుతగ్గులు ఎంత దూరంగా ఉన్నాయో! కాని వీళ్ళ స్నేహంలో ఎంత ఆసక్తి, మమకారం!నిజంగా ఇదొక సరసమైన సహవాసం!' అని ఏవేవో ఆలోచనల్లో మునిగిపోయి భాను పుస్తకాలు తిరగవేస్తోంది; నరసింహన్ని చూడడానికి కూడా ఆమెకి ఇష్టం లేదు.


"భాను, ఇదిగో, చూసావా?" అనే నరసింహన్ పిలుపు విని భాను అసమ్మతంగా వంగిన తలెత్తి అతన్ని చూసింది.

"ఈ కళ్ళు చూసావా? అసలు నీ కళ్ళలాగే! . . . అవును, నీ కళ్ళలాగే! . . . చూడు!" అని అంటూ ఆమె కళ్ళు తేరిచూస్తూ ఒక పుస్తకం ఆమె చెయికి అందించి, ఒక పేజీని సూచించారు.

అదొక ఆంగ్ల పత్రిక. 'అందమైన కళ్ళు' అనే శీర్షిక కింద రకరకాల కళ్ళ ఫోటోలు ఆ పేజీలో కనిపించాయి. 'తుమ్మెద కళ్ళు' అనే వర్ణనతో కనిపించే ఒక జతని నరసింహన్ భానుకి చూపిస్తున్నారు. కాని ఆ సమయంలో భాను కళ్ళకి అతను నరసింహ అవతారంగా కనిపించారు; తనకీ ఆ అవతారం రావాలని భాను ఆశించింది. కాని నిమ్మళంగానే అతనికి జవాబు చెప్పింది.

"హూం . . . అలాగే కాబోలు!" అని చిక్కగా అనేసి ఊరుకుంది.

'మా ఆయన రావాలి త్వరగా . . . అతను లేరని ఇతనికి ఎంత పొగరు! మర్యాదలేని మనిషి! ఏకాంతంగా ఉన్నానని నన్ను వర్ణించడానికి పూనుకున్నారు!' అని భాను శరీరంతో ప్రతీ అణువు ఉడికింది.


Book Shop

‘ఇతనికెందుకు నాతో ఇంత చనువు?నాకు రోతగా ఉంది! మా ఇద్దరి కుటుంబాలకీ పరిచయం ఉన్నా దానికొక పరిమితి ఉండాలి! ఇవాళ ఇంటికి వెళ్ళగానే మావారికి నా మనసు విప్పి అన్నీ చెప్పేయాలి!” అని భాను నిర్ణయించుకుంది.

కొంచె సమయం తరువాత రఘు వచ్చారు. ఉద్రేకపడుతున్న భాను కొంచెం కఠినంగానే “ఎందుకింత ఆలస్యం?” అని అడిగింది.

“ఇదేం ఆలస్యం? పదకొండు నిమిషాలే అయ్యాయి!” అన్నారతను.

‘ఇతని దగ్గర నరసింహన్ గురించి లోపం చెప్తే లాభం లేదు!’ అని భానుకి బోధపడింది. ‘మరే మార్గం ఏమైనా ఉందా?’ అని ఆలోచించింది:

‘తన భర్త కుటిల మనస్సు జయంకి తెలియదు. నాకు నరసింహన్ గురించి మంచి అభిప్రాయం లేదు, మరి జయం మనసులో ఏముందో? అది నేను తెలుసుకోవాలి!”

ఆ ఆలోచన రాగానే, మరుదినమే, పుట్టిల్లులో ఉన్న జయంకి భాను ఒక ఉత్తరం రాసింది.

ఏవేవో కబుర్లు ఉత్తరంలో పంచుకుంటూ మాటవరుసకి ఇలా రాసింది:

“జయం, ఏమైనా సరే, ఈ మగవాళ్ళని మనం నమ్మలేం! వాళ్ళ ఉనికిలో మనం ఉన్నప్పుడు ‘నా భార్యగాని లేదంటే మరి ఈ ప్రపంచంలో నాకేమీ లేదు, దానికి సాటి లేదు!” అని గొప్పగా పొగడుతారు. కాని రేపే మనం కనిపించకపోతే అవే మాటలు ఇంకొక స్త్రీతో వాగుతారు! ‘మనిషి కనిపించకపోతే చాలు, దూరమైపోతాడు!’ అన్నది ఈ మగవాళ్ళ విషయంలో చాలా నిజం!” అని భాను రాసింది.

“అవును!” అని జయం ఏకీభవించందంటే తన ఊహ ఖాయమవుతుందని తలబోస్తూ భాను ఆ ఉత్తరం టపాలో చేర్చింది. కాని ఆ ఉత్తరం రాసినది మంచి వేళ కాదు కాబోలు, అదొక చెడ్డ పరిణామంకి దారి తీసింది.

ఆ ఉత్తరం రాసినప్పుడు భాను ‘ఈ నిందారోపణ నా భర్తని తాకదు! నేను ఇతర మగవాళ్ళు - ముఖ్యంగా నరసింహన్ లాంటివారిగురించే - మాటాడుతున్నాను!’ అని గుర్తుచేసుకుంది.

కాని, దానికి బదులు, అయ్యయ్యో, భాను తన భర్త గురించి పొరపాటు పడే సమయం వచ్చేసింది! అవును, జయం రాసిన జవాబే అంత పనీ చేసింది! ఎదురుచూడనిది జరిగింది! భాను మనసు అల్లాడిపోయింది.

"మామూలుగా మగవారిని నమ్మకూడదనే లోకంలో అందరూ అంటారు. కాని అందరు మగవాళ్ళందరినీ అలాగ తప్పుబెట్టడం శుద్ధ తప్పు. కొందరు ఉత్తమ పురుషులు ఎప్పుడూ తప్పకుండా ఉంటారు. నేనొక ఆదర్శ భర్తకి భార్యగా ఉన్నానని గర్వపడుతున్నాను. ఏం, మీ ఆయనగురించి నీకలాంటి గర్వం లేదా?" అని జయం రాసింది.

'అయ్యో, ఇదేంటి? జయం తన భర్తని ఆదర్శ భర్త అంటూందే? భార్య అనే స్థానంలో ఆమెకి అతని కొఱతలు తెలియవా?'

'అవును, అదే నిజమనిపిస్తోంది! లేకపోతే ఆ నరసింహన్ గురించి నాకున్న అభిప్రాయం ఏమిటి? జయం మనసులో ఏముందని? పాపం, భార్య అనే వంకలో అజ్ఞానం ఆమె మనస్సుని పూర్తిగా మూసేసింది! . . .

అవునా? . . . అలాగైతే, మరి నేను? . . . నేనుకూడా ఒక భార్య స్థానంలో ఉన్నాను, నా భర్త గుణవంతుడు, ఉదాత్తుడు అని నమ్ముతున్నాను . . . అదీ నా భ్రమ, అజ్ఞానం అనవచ్చా? నా భర్త నాకు కనిపించినట్టు ఇతరులకి కనిపించడం లేదా?'

ఆ ఉత్తరం చదివి, ఇటువంటి ఆలోచనల సుడిగుండంలో, భాను చిక్కుకుంది.

ఆ రోజునుంచి ఇవాళ వరకూ అంతులేని ఆలోచనలు, పరిశీలనలు, ఆమె మనసుని తారుమారు చేసాయి.

'ఏది ఎలాగున్నా, నరసింహన్ తో మావారిని పోల్చకూడదు!' అనే నమ్మకం ఆమెని వదల్లేదు.

'కాని నా నమ్మకంకి, విశ్వాసంకి ఆధారం నాకున్న భార్య అనే స్థానం వలన ఏర్పడిన అజ్ఞానం అనవచ్చా?' అనే భ్రమా పోలేదు.

'మావారినికూడా నమ్మకూడదు!' అనే వక్కాణింపుని భాను భరించలేకపోయింది.

'ఇదొక అగత్యంలేని అనుమానం!' అనే భావనతో భర్తతో మెలగడమూ అసాధ్యంగా కనిపించింది.

"జయంని హెచ్చరించాలని నా ఉద్దేశం, కాని ఆఖరికి అదే నన్ను హెచ్చరించి నా మనసుని గందరగోళం చేసేసింది! జయం లేనప్పుడు మా ముగ్గురిలో నేను నరసింహన్ తో సహజంగా మెలగడం చూసికూడా మా ఆయన నన్ను తప్పుబెట్టనేలేదు. అందుకు బదులు నేనిప్పుడు మావారిని అనుమానిస్తున్నాను! అందువలనే అతన్ని అన్నివిధాలా పరీక్ష చెయ్యాలని నా మనసు చెప్తోంది! అతని చేష్టలన్నీ అనుమానించాలని నా కఠిన హృదయం చెప్తోంది! కాని అందుకు నాకు అతనిమీదున్న విశ్వాసం వలన ధైర్యం లేదు! కొన్ని సార్లు ధైర్యం వచ్చినా వెంటనే నా మనసు ఏదో పెద్ద దోషం చేసినట్టు తపించిపోతోంది! నేనేం చేస్తాను, చెప్పు!" అని భాను నాతో మొరబెట్టుకుంది.

'నా మనసు మళ్ళీ నిర్మలంగా మారాలి!' అని బాధ పడుతున్న ఆమెకి సాయం చెయ్యాలని నా ఆకాంక్ష. మా గాఢమైన స్నేహంకి మరేం రుజువు కావాలి?

ఆ సమయం నా మనస్సులో మహా సముద్రంలో ముత్యాలకోసం దూకేవాడి ఆతురత, ధైర్యం చోటుచేసుకున్నాయేమో? లేకపోతే తత్తరపాటు పడుతున్న నా మనసులో ఆ ఆలోచన లేవడం ఎలాగ?

నేను చెప్పాను:

"భాను! అజ్ఞానంవలన జయం తన భర్త గురించి అలా అంటోందని అన్నావ్. 'నాకూ అజ్ఞానమే, భార్య స్థానంలో నేనుకూడా మోసంపోతున్నాను!' అని నువ్వూ వాపోతున్నావ్. విను, అదే నీ పెద్ద పొరబాటు!

జయంకి తన భర్త స్వభావం బాగా తెలుసు. భార్యకి ఇవన్నీ తెలియక ఉండవు, కొంచెమైనా తెలిసివుండాలి. అలాగైతే మరెందుకు ఆమె అతన్ని ఒక ఆదర్శ భర్త అని నీకు నొక్కిచెప్తోంది? భర్తని బట్టబయలు చెయ్యకూడదు, అతని గౌరవం కాపాడాలి, అతని స్థాయిని పెంచాలనే ఆతురత . . . అదే ఆమె లక్ష్యం.

అసలు నిజమేమిటో నీకు అర్థం కాలేదు! దాని ఉత్తరం చూసి నీ మనసు తారుమారైపోయింది! తన భర్త యోగ్యుడు కాదని తెలిసినా, జయం అది లెక్క చెయ్యలేదు. మరి నువ్వేమో, నీ భర్త ఉత్తముడని తెలిసినా, అజ్ఞానం వలన, ఏవేవో

కల్పించుకొని, భ్రమ, భ్రాంతితో, నీ నరకవేదనకి నువ్వే స్వాగతం చెప్పుకున్నావ్! మరి కొన్ని రోజుల్లో నీ అనుమానం దృఢమై, నువ్వూ మీ ఆయన్ని కారణం లేకుండా దూషించడానికి అవకాశం రావచ్చు! అది తలచుకుంటే నాకు నవ్వాలా, ఏడవాలా, అని తెలీదు!

నమ్మరాని తన భర్త గౌరవంకి హాని రాకూడదని జయం తన భావనలని ఎలా అణచుకుందని గుర్తు చేసుకో! ఇప్పుడు నీ ఆందోళనకి కారణమైన జయం ఉత్తరమే భవిష్యత్తులో ఎటువంటి సమస్య లేచినా దాన్ని సాధించడానికి నీకు సాయం చేస్తుంది!"

నేనొక చిన్న ప్రసంగమే చేసేసాను!

భాను ఆవేశంతో లేచి కూర్చోంది. "అవును, కప్పు! నువ్వు చెప్పేది నిజం. నా మనసు ఇప్పుడు కుదుటపడింది. జయం రాసిన మాటల్లోని ఉదాత్త లక్ష్యం నాకిప్పుడు బోధపడింది!" అని అంటూ పాత రోజుల్లాగ సంతోషంతో నా రెండు చేతులూ పట్టుకుంది.

ఆ రోజునుంచి భాను అజ్ఞానం తొలగింది. తను ఊహించినట్టే తన భర్త గుణవంతుడనే పాత విశ్వాసం వచ్చేసింది; సంతోషంగా ఉంది.

ఇంతకు ముందు 'నాకు జ్ఞానం కావాలి!' అనే ఆకాంక్షతో భాను పడిన బాధలు గుర్తు చేసుకుంటే, 'నా భర్తలో నాకు ఎటువంటి లోపాలు కనిపించకుండా, నన్ను కాపాడడానికి, మా దాంపత్యం కొన సాగడానికి నాలో అజ్ఞానం నిత్యమూ ఉండాలి!' అని ఆమెకి తెలియక పోవడం, నాకు చాలా వింతగానూ, బాధగానూ ఉంది!

********

**(మూలం ప్రచురణ: స్వదేశమిత్రన్, జనవరి 4, 1948)**


அனுபவ வார்த்தை
"விந்தியா"

# హితబోధన

## 1

వేసవికాల వాతావరణంలో ఎండ చాలా తీవ్రంగా ఉంది. కాని మీనాక్షి దానిగురించి పట్టించుకోలేదు; ఆమె మనసు చల్లగానే ఉంది; అసలు బయట వీస్తున్న నిప్పుగాలి ఆమెను బాధించనేలేదు. ఆకాశంలో మబ్బులు దట్టంగా కమ్ముకున్నప్పుడు, చీకటి పడిపోయిన తరువాత, ఉత్సాహంతో పురివిప్పి నాట్యం చేస్తున్న నెమలి ధోరణిలో  ఆమె కూడా ఇంటిలో ఇక్కడా అక్కడా తిరుగుతూ అన్ని పనులూ చూసుకుంది; తన పాదాలు నేలని తాకనట్టూ, తను ఆకాశంలో తేలుతునట్టూ ఒక ఇంపైన స్పందన ఆమెను ఆవరించుకుంది.

ఆమె ఉల్లాసంకి ఉపమానం ఏమిటనాలి? 'పౌర్ణమి వెన్నెలని ఆతురతతో కాచుకొనే సముద్రం' అని అనవచ్చా? అలాక్కాదు; 'రేషన్ దుకాణంలో బియ్యం, పంచదార కొనే సమయం వచ్చేసింది!' అని సంతోషించే ఇల్లాలుని అదరగొట్టే స్థితిలో ఇప్పుడు మీనాక్షి ఉంది!

ఆమె భర్త ఆఫీసునుంచి తిరిగి వచ్చే వేళ దగ్గరపడుతూంటే మీనాక్షిలోని ఉత్సాహమూ, తొందరా, హెచ్చుతూ వచ్చాయి. వంటగదికి, వసారాకి మధ్య నడకలు వేస్తూ ఆమె తన ఆహ్లాదం తెలియజేసింది. పొయ్యిలో పాలు పొంగుతుంటే వెంటనే ఆ గిన్నెని పొయ్యినుంచి తీసేయాలి! దానికి బదులు నీళ్ళు జల్లితే ఆ పొంగడం తగ్గదే!

ఆమె ఎదురుచూసిన సమయం వచ్చింది. పొంగుతున్న ఉల్లాసంని భర్తతో పంచుకోవాలని కాచుకున్న మీనాక్షి, అతను రాగానే, తొందర, తొందరగా, "ఇదిగో చూడండి, మా అమ్మ ఉత్తరం! 'తమ్ముడు శీనుకి ఒడుగు, మేనకోడలికి సీమంతం' అని రాసింది. మనం తప్పకుండా రావాలని రాసింది!" అని అంటూ భర్త మొహం ఆతురతో చూసింది.

పాపం, ఆమె ఉత్సాహమంతా ఒక క్షణంలో అణగినట్టు గణపతి జవాబు చెప్పేసాడు.

“ఓహో, అలాగా? వాళ్ళు రమ్మన్నారని నువ్వేం మూటాముల్లె కట్టడం ఆరంభించవద్దు! నేను ఇప్పుడే చెప్తున్నాను, విను!” అని దృఢంగా చెప్పేసాడు.

పొంగుతున్న పాలు గిన్నెని పొయ్యినుంచి దింపే ప్రయత్నంలో పాలుని పొయ్యిలోనే ఒలకబోసి, మంట ఆరిపోయి, లేచి వస్తున్న పొగని చూసి నిర్ఘాంతపడే ఇల్లాలులాగ మీనాక్షి అదిరిపడింది.

భర్తని బుజ్జగించే ధోరణిలో అతనిమీద ఒక చూపు విసిరి “ఏం, మనం వెళ్ళనక్కరలేదా?” అని అడిగింది.

“అవును! అందుకే ‘మూట కట్టవద్దు!’ అని అన్నాను. తప్పకుండా వెళ్ళాలంటే, మూటాముల్లె కట్టు! . . . త్వరలో నీ కడుపులోని పాప ప్రాణం ఏమౌతుందని నాకు తెలుసులే!” అని అంటూ అతను తన జోడుని సడలించాడు.

“ఓహో, అదా?” ఏదో కనిబెట్టినట్టు మీనా అంది. ఇంతవరకూ గుర్తు రాని ఒక నిజం అర్థమవగానే ఒక క్షణంలో ఆమెకి భర్త మనసు బోధపడింది.

ఇప్పుడు మీనా కడుపులో ఉన్న శిశువు రెండవది. మొదటి శిశువుని మీనా మోసినరోజులనుంచి ఈ రెండవ శిశువు గర్భధారణకి కొన్ని రోజుల్లో జరిగిన ఘటనలన్నీ ఇంతవరకూ చాటుగా ఉండిపోయాయి. ఇప్పుడు తల్లి సందేశంలో - పిలుపులో - ఉన్న బలంవలన మీనాక్షి తన పొరబాటు గ్రహించింది.

రెండు సంవత్సరాలముందు మీనాక్షి మొదటిసారిగా గర్భం దాల్చింది. పెళ్ళయి మూడు సంవత్సరాలవరకూ సంతానం లేకపోవడంతో ఒక పాప కావాలని దంపతులు ఆశ పడ్డారు; ఆఖరికి ఆ ఆశ నెరవేరింది.

మొదటి కానుపు అనే కారణం వలన మీనా కలకత్తానుంచి మద్రాసుకి చాలా ఉత్సాహంతో వచ్చింది; భర్త సంతోషంతో ఆమెని సాగనంపాడు. కాని మీనా ఇంటికి తిరిగివచ్చినప్పుడు ఆమెలో ఆ ఉత్సాహం లేదు, భార్యకి స్వాగతం చెప్పినప్పుడు అతనికీ అది లేదు. చంటి పాపతో, ఉయ్యాల, ఆటవస్తువులతో రావలసిన మీనా ఉత్త చేతులతో వచ్చింది.

పాప పుట్టిన సమయం లేడీడాక్టరు చెప్పినట్టే వచ్చింది, కాని దానితోబాటు పాపకి చావుకూడా వచ్చేసిందే! పుట్టిన ఒక వారంలోనే ఆ శిశువు ఆ గ్రామంలో

దొరికిన స్వదేశీ, ఆంగ్ల వైద్యం మందులన్నీ రుచిచూసి, అవేం నచ్చక, ఏదీ అంగీకరించక, ఆఖరికి ఆ వ్యాధితో, రోగిగానే, కన్నుమూయడమైంది.

ఆ దుర్ఘటన విన్న రోజు గణపతి కోపంతో "గ్రామంలో మంచి వైద్యం ఎక్కడ దొరుకుతుంది? అక్కడ మంచి డాక్టరులు ఎక్కడున్నారు? సరైన వైద్యం లేకుండా మా చంటిపాపని చంపేసారు!" అని రవరవలాడాడు. భార్య పుట్టిల్లునుంచి వచ్చిన తరువాత ఆమె దగ్గర అదే చెప్పాడు.

తను పుట్టిపెరిగిన ఊరుని, పుట్టిల్లుని భర్త తప్పుబెట్టటడం చూసి మీనా బాధ పడినా అతను దుఃఖం, నిరుత్సాహం వలన అలా మాటాడుతున్నాడని ఆమె గ్రహించి, అతని ఎత్తిపొడుపులు సహించుకుంది.

ఆ తరువాత మీనా రెండవసారి చూలుగా ఉందని తెలియగానే గణపతి "ఈ సారి నువ్వు మీ ఊరుకి వెళ్ళనక్కరలేదు. ఇక్కడే హాస్పిటల్లో నేనన్ని ఏర్పాట్లు చేస్తాను!" అని చెప్పాడు.

"సరే," అని మీనా ఒప్పుకుంది. తన భర్త చెప్పినది, దానికి తన జవాబు, ఇంతకు ముందే తన తల్లిదండ్రులకి దీనిగురించి తను రాసినది - ఇవన్నీ మీనా పూర్తిగా మరిచిపోయింది. ఈ రోజంతా 'పుట్టిల్లులో ఒక వైభవం జరుగబోతుంది, మనం తప్పకుండా వెళ్ళాలి!' అనే ఆలోచనలో ఆమె నిమగ్నమైపోవడంవలన, తక్కిన కబుర్లన్నీ కనుమరుగైపోయాయి.

ఎవరో తన్ను నిద్రనుంచి తట్టి లేపినట్టు మీనా "ఓ!" అని అంది. భర్త మనసులో ఏముందో తెలిసినా, ఆ రోజు మధ్యాహ్నమంతా తను కల్పించుకున్న ఆకాంక్ష గొంతెమ కోరికగా కూలిపోకూడదని ఆశించింది.

"ఓ, అలా అంటున్నారా? నేనొక ఆలోచన చెప్తాను, వినండి. నన్ను ఒంటరిగా పంపించవద్దు, మీరూ రండి! మనమిద్దరం కలిసి వెళ్ళి, ఒడుగు, సీమంతం, చూసి ఇద్దరం తిరిగివచ్చేద్దాం. అక్కడ నేను మీతో తప్పకుండా తిరిగిరావాలని మీరు వక్కాణించి చెప్పండి, నేనూ వెళ్ళాలని అంటాను. మా అమ్మా, నాన్నా సరే అంటారు, నన్ను పంపించేస్తారు. మనతో మా అమ్మ రానీ . . . నేను అక్కడ ఉండనక్కరలేదు . . . ఏమంటారు?" అని అడిగింది.

"మీనా, అదేం జరగదు! నిన్ను పంపించమని ఇంతకు ముందే మీ అమ్మ రాసినప్పుడు నేను "వీల్లేదు!" అని రాసిన తరువాతే ఆవిడ తన హఠం మానుకున్నారు. ఇప్పుడు నువ్వు వెళ్ళావంటే ఒడుగు ఐనవెంటనే నిన్ను నాతో పంపించేస్తారా? 'రెండు వారాలు ఉండి వెళ్ళు!', 'ఒక నెల మాతో ఉండు!' అంటారు. నువ్వూ 'సరే, ఉంటాను!' అంటావు. ఆ తరువాత ఎనిమిది నెలలకి నువ్వు తిరిగిరావమనేది జరుగదు! ఆఖరికి, 'ఎవరి మాటలకీ లొంగని అల్లుడు!' అని మీ ఇంటిలో అందరూ నన్ను నిందిస్తారు! ఎందుకు చెప్పు ఈ బాధలన్నీ? నువ్వు వెళ్ళకపోవడమే మంచిది. ఈ పాప కూడా  మనకి దక్కకుండా పోవాలా? వద్దు, నేను నిన్ను మీ ఇంటికి పంపించను! నీతోనూ రాను! మరేం ఆలోచన వద్దు!" అని గట్టిగా చెప్పి గణపతి అక్కడనుంచి నిష్క్రమించాడు.

మీనాకి హృదయం గడ్డకట్టిపోయింది, కాని మనసు బగ బగమని మండింది. భర్త ఎత్తిపొడుపుమాటలు విని ఏడవాలనిపించింది. కాని మితిమీరిన విచారం, నిరాశ ఆమె నోరుని మూసేసాయి. ఆమెకి ప్రేమానురాగాల్లో మంచి విశ్వాసం ఉండడం వలన తన దుఃఖం అణచుకొని ఆఫీసునుంచి అలసటతో వచ్చిన భర్తకి సేవలు చెయ్యడానికి పూనుకుంది. తన భావనలు వశంలో ఉంచుకొని, వంటగదిలో దూరింది.

కాళ్లు, చేతులు కడుక్కొని భోజనంకి రావలసిన గణపతి చాలా సేపు ఆలస్యం చెయ్యడంవలన మీనా మళ్ళీ ఆలోచనలో పడింది. అల్లరి చెయ్యడం మనసుకి మామూలేకదా? కుంపటిలో రేగుతున్న నిప్పులాగ, గిన్నెలో ఉడుకుతున్న అన్నంలాగ, ఆమె మనసు అల్లాడింది:

'అబ్బబ్బా, ఇతను ఎంత నిష్ఠురంగా మాటాడుతున్నారు! మాటల్లో ఎంత క్రూరత్వం! నా మాటల్లో రవంతైనా నమ్మకం లేదు! నాకు చపల బుద్ధి, నేను పుట్టిల్లు వదలి రానంటున్నారు! అవును, నేను పుట్టిల్లులో ఉండిపోతే ఏం, అదేం పెద్ద పొరబాటా? నా బిడ్డ కానుపులో కన్ను మూయాలని దేవుడు విధి. అందుకు నా అమ్మా, నాన్నా ఏం చేస్తారు? ప్రాణం పోవాలని ఉంటే ఎవరూ ఆపలేరని అతనికి తెలియనట్టు మాటాడుతున్నారే? ఇప్పుడు మా ఇంటిలో రెండు వేడుకలు జరుగబోతున్నాయి. అందుకే ఇన్నిరోజులూ ఏమీ అనక ఊరుకున్న నేను



ఇప్పుడు పుట్టిల్లుకి వెళ్ళాలంటున్నాను! అదీ ఇతనికి బోధపడదే! ‘మనం వెళ్దాం, తిరిగి వచ్చేద్దాం!’ అని అన్నా ఇతనికి నమ్మకం లేదు! అక్కడ నేను ఉండవలసిన అగత్యం వస్తే అదీ ‘విధివశం’ అని మనం గుర్తు చేసుకోవలసిందే!” అని మీనా వాపోయింది.

కాని దానితోబాటు భర్తపై సహానుభూతికూడా కలిగింది: ‘పాపం, అతన్ని తప్పుబెట్టకూడదు! బిడ్డపోయిన తరువాత అతనూ బిడ్డలాగ మొండిగా ఐపోయారు! ఆతురతతో ఎదురుచూసిన బిడ్డ పోగానే నిరాశ, దుఃఖం వచ్చేసాయి! అతను పుట్టిపెరిగినది నగరంలో; మరి గ్రామంలోని వైద్యంగురించి అతను చికాకు పడడంలో ఆశ్చర్యమేముంది?’ అని మీనా ఆలోచించింది.

గణపతి వాలుకుర్చీలో కూర్చున్నాడని చూసి మీనా అతనికి టిఫన్, కాఫీ ఒక పళ్ళెంలో తీసుకొనివచ్చి మేజామీద పెట్టింది.

ఆమె మొహంలో చలనం లేకపోవడం పక్కచూపులో గ్రహించి గణపతి ఆ ప్రశ్న అడగలేకపొయాడు: “మీనా, నీకు ఊరుకి వెళ్ళాలని చాలా ఆతురతగా ఉంది కదూ?”

“అవును మరి! మీకు తెలుసుగా, ఆ దాక్షాయణే పుట్టిల్లు వైభవంకి తను వెళ్ళాలని ఎలా ఆశించింది! పగపట్టుకున్న తండ్రి రమ్మని పిలవకపోయినా వెళ్ళింది! మరి నాకెలా ఉంటుంది, చెప్పండి!” అని మీనా తలెత్తకుండా అడిగింది.

“మీనా, ఏమంటున్నావ్? అని అదిరిపడి గణపతి తన్ను చూడడం, అతని మొహంలో మార్పు రావడం చూసి మీనా మాటాడింది:

“కాని ఆ దాక్షయణిలాగ నేను మొండిగా పుట్టిల్లుకి వెళ్ళను! మీకిష్టం లేకపోతే నేను వెళ్ళను! ఆ దాక్షాయణికి జరిగినట్టు - దురదృష్టవశంగా నాకూ ఏమైనా జరిగిందంటే - ఆ తరువాత మీరు రుద్రమూర్తిగా ఐపోతారు! ‘నేను చెప్పలేదూ?’ అని అదమాయిస్తారు! నేను వెళ్ళను!”

“సరేలే, నువ్వు నిర్ణయం చేసేసావన్నమాట! మంచిది . . . ”అని గణపతి అనడంలో దంపతుల సంభాషణ ముగిసింది.

వంటగదికి తిరిగివెళ్ళిన మీనా ఇక భరించలేకపోయింది; వెక్కి, వెక్కి ఏడుస్తూ తన్ను ఓదార్చుకుంది. ఊరడింపే ఆమెకి ప్రాప్తం అన్నట్టు గణపతి ఆమె వంక ఒక

సారైనా తలెత్తి చూడనేలేదు. ఎది ఏమైనా సరే, స్త్రీల ధోరణి వేరు, మగవారి ధోరణి వేరు! అది అందరికీ తెలిసినదేకదా?

ఏడ్చినతరువాత ఆమెలో ఒక విధమైన మనశ్శాంతి చోటుచేసుకుంది. కాని, ముందులాగ, సహజంగా మెలగడం మీనాకి అసాధ్యమైపోయింది. ఏవో రెండు మూడు ముఖ్యమైన మాటలతో మీనా రాత్రి భోజనం ముగించుకుంది.

ఇంటిలో నిశ్శబ్దం, కాని దంపతుల జ్ఞానంలో ఆరాటం. ఈ అవస్థ మీనాకి నచ్చలేదు, గణపతి కూడా సహించలేకపోయాడు. ప్రతీ క్షణం ఒక గంటలాగనిపించింది. దానిగురించి ఇద్దరూ లోలోపల తపించిపోయారు.

ఆఖరికి గణపతి నోరు తెరిచి భార్యని అడిగాడు.

"మీను, నీకు నామీద కోపం కదూ?"

ఆ క్షణమే మీనాకున్న కోపం, విచారం మాయమైపోయాయి; ఒక పెద్ద భారం దిగినట్టనిపించింది.

"లేదే, ఎందుకు కోపం?" అని అడిగింది.

"నాకు తెలుసు, నీ మనసులో కోపం అని. లేకపోతే, ఇంతసేపూ నువ్వు నాతో మాటాడకుండా ఉండగలవా, చెప్పు!"

"అయ్యో, కోపమంటూ ఏమీ లేదండీ! మరి మీరు ఇంతగా చెప్తుంటే . . . "

"నేనెందుకు ఇలా నొక్కిచెప్తున్నానని నీకు తెలుసుకదా? మన ఆశ నెరవేరాలనే ఈ సారి నిన్ను ఆసుపత్రిలో చేర్చాలని నిర్ణయించాను. నువ్వుగాని ఇప్పుడు మీ ఊరుకి వెళ్తే ప్రసవంకి ఇక్కడ రావడం జరగదు. నాకు తెలియదా నీ మనసులో ఏముందని?"

"అందువలనే మీకు విరుద్ధంగా నేను వెళ్ళనని చెప్పానుగా? కాని నాకొక చిన్న అనుమానం. మన అదృష్టం బాగుంటే పాప తప్పకుండా - అడవిలోనైనా - బతికివుంటుంది.  మన కర్మ అది చావాలని ఉంటే కోటలోనూ అది తప్పదు. ఇందులో మనం చేసేది ఏముందని నాకనిపిస్తోంది . . . "

"అలాగైతే, మీనూ, ఇదిగో, నా మాట విను! నా ఆత్మ తృప్తికోసమైనా నువ్విక్కడ తప్పకుండా ఉండాలి! ఒడుగుకి వెళ్ళిరావడం ఇక అసాధ్యం. ఆ పాప పుట్టిన ఏడవరోజే పోయింది, నేను దాని మొహంకూడా చూడలేదు. బారసాలకి



వెళ్ళాలని నేను సిద్ధమవుతుంటే 'పాప పోయింది!' అని టెలిగ్రాం వచ్చేసింది! ఈ పాపకి అలాగేమైనా జరిగితే, జరగనీ! ఇక్కడ పుట్టిన పాప మొహం తప్పకుంటా చూస్తాను!"

ఆ మాటలు విని మీనా మనసు కరగడంలో ఆశ్చర్యమేముంది?

"మీరెందుకు ఆ పాపగురించి ఇలాగ మాటాడుతున్నారు? 'నేను వెళ్ళను!' అని చెప్పానుగా? మీకింకా నమ్మకం లేదా? అని మీనా అత్యాదరంగా అడిగింది.

"సరే, మీను . . .  నువ్వు నేను చెప్పేది వినాలి. నీ మనసులో ఎటువంటి కొఱత ఉండకూడదు, అదీ చాలా ముఖ్యం . . . ఒడుగు ఐనవెంటనే మీ అమ్మ రావాలని రాసేయ్! నాలుగు రోజులతరువాత నేనూ రాస్తాను . . . నువ్వేం ఉత్తికే బాధపడకు . . . లేకపోతే నేనూ బాధపడతాను!" అన్నాడు గణపతి.

## 2

మీనా తను ఇక పుట్టినిల్లు వెళ్ళే ఆలోచన పూర్తిగా మూనుకుంది; భర్త సలహాతో ఏకీభవించింది.

మరుదినమే తల్లికి ఉత్తరం రాసింది. తనకి శరీరం నీరసంగా ఉందని, దూర ప్రయాణం మంచిదికాదని, తల్లే వచ్చి తన కానుపుకి సాయం చెయ్యాలని దృఢంగా ఆ ఉత్తరంలో తెలియజేసింది.

కాని కలహం పుట్టించే మనసు ఊరుకుంటుందా? అది ఆమె మనసుని పీడిస్తూనేవుంది. 'మనంగాని ఊరుకి వెళ్ళివుంటే ఎంత బాగున్ను! తమ్ముడు ఒడుగుతోబాటు మరెన్ని ఆగమాలు ఆ ఊరులో జరుగబోతాయో? పట్టు తన కానుపుకి రాబోతుంది. నా స్నేహితురాలు విశాలం చెల్లెలు పెళ్ళి నిశ్చయమైందని విన్నాను . . .  విశాలం దానికి తప్పకుండా వస్తుంది . . . దాన్ని చూడవచ్చు, పెళ్ళికూడా చూడవచ్చు  . . . నా పిన్నీ, అత్తా కూడా వస్తారు . . . వాళ్ళందరినీ చూసి ఎన్నిరోజులయ్యాయో?' అని మీనా ఆలోచించింది.

కాని తక్షణమే, 'నాకెందుకీ చపలం? మా ఆయన ఎంత చెప్పినా నామనసులోని ఆరాటం తగ్గటంలేదే?' అని బాధపడింది.

'నాకెందుకీ చపలం?' అనే ప్రశ్నతోబాటు తన మనసులో రోషమూ చోటుచేసుకుందని మీనాకి బోధపడింది. కాని ఆమె చపలం నిజమేకదా? 'ఛీ, ఇక నా ఊరుగురించి ఆలోచన మానుకోవాలి!' అని మీనా నిర్ణయించుకుంది.

రానూ రానూ మీనా తన ప్రయత్నాల్లో సఫలమైంది. ఒడుగు జరుగే రోజు వచ్చింది. ఆ రోజు గణపతి "మీను, ఇవాళ మీ ఇంట్లో మీ తమ్ముడికి ఒడుగు. నీకు వెళ్ళలేదని బాధగా ఉందా?" అని అడిగాడు.

"అసలు ఒడుగని నాకు ప్రత్యేకంగా ఆశ లేదే? 'వెళ్తే అందరిని చూడవచ్చు!' అనే భావన, అంతే! పెళ్లిని చూడాలని ఆతురత. నాకిప్పుడు వెళ్ళలేదని విచారం లేదు!" అంది మీనా.

అది విని గణపతి సంతోషించాడు. "మీనూ, అలాగైతే, మంచిది. నువ్వు హాయిగా ఉండు. మనిద్దరం పాపతో అన్ని చోట్లకీ వెళ్దాం!" అని అంటూ ఆమె భుజం తట్టాడు.

"తప్పకుండా!" అని రవంతైనా శోకం లేని కంఠస్వరంతో మీనా భర్తకి జవాబు చెప్పింది.

రెండు మాసాలు గడిచాయి. మీనా తల్లి వచ్చేసింది. కూతురు కానుపుకి అన్ని విధాలా సాయం చెయ్యడానికి ఆవిడ పూనుకున్నారు.

అందరూ కాచుకున్న ఆ రోజు వచ్చింది. జనానా ఆసుపత్రిలో, ఒక స్పెషల్ వార్డులో మీనా ఒక మగ పిల్లవాడిని ప్రసవించింది.

పాప పుట్టినరోజు గణపతి ఆతురతతో దాన్ని చూడడానికి వచ్చినప్పుడు మీనా "చూడండి! ఆ పాప మొహం చూడలేదని వాపోయారు, దీన్ని బాగా చూడండి! ఇదీ ఆ పాపలాగే - దేహం, జుత్తు, కళ్ళు, ముక్కు - అన్నీ ఆ పోలికలోనే కనిపిస్తున్నాయి!" అని ఉత్సాహంతో వివరించింది.

గణపతి ముసిరిపడి పాపని చూసాడు.

"మీనా, నువ్వెక్కువగా మాటాడవద్దమ్మా! నీకు మంచిదికాదు!" అని కూతురుని తల్లి మందలించింది.

గణపతి పాపగురించి ఆలోచిస్తున్నప్పుడు అక్కడున్న నర్సు అతనితో, ఇంగ్లీషులో, "మీ అబ్బాయి చూడడానికి చాలా ముచ్చటగా ఉన్నాడు!" అని కీచు కంఠధ్వనిలో పొగడింది; అది విని గణపతి ఉప్పొంగిపోయాడు.

ఆ మరునాడు అతను భార్యనీ, కొడుకునీ చూడడానికి వచ్చినప్పుడు మీనా అతనికి ఒక సంగతి చెప్పింది.

"చూడండి, నాకేమో ఇవాళ భయంగా ఉంది! నిన్న పాప ఏడ్చింది, కళ్ళు తెరిచి బాగా చూసింది. కాని, ఇవాళ అలాగేం లేదు, నిద్రపోతూనే ఉంది! నాకు గుర్తుంది, ఆ పాప పుట్టిన తరువాత ఏడవనేలేదు, కళ్ళు తెరవనేలేదు! ఆ తరువాత క్రమంగా ఒళ్ళు నల్లబడిపోయి ఆఖరికి అలాగే పోయింది! ఇదేమో అలాగ కాకుండా ఏడుస్తోంది, చూస్తోంది అని నేను నిన్న సంతోషించాను, కాని ఇవాళ నాకు . . . " అని అనబోతుంటే గణపతి ఆమెను ఆపాడు.

"మీనా, మీనా . . . మరేం అనకు! అలాగేం జరగదు! అసలు ప్రశ్న ఏమిటో తెలుసుకొని డాక్టర్లు తగిన చికిత్స చేస్తారు. నువ్వేం ఉత్తికే వాగవద్దు! నేనూ డాక్టరుతో మాటాడతాను!" అని చెప్పి గణపతి ఆ లేడీ డాక్టరుని కలుసుకున్నాడు. ఈ పాప గురించి మీనా భయపడుతోందని, ఇంతకు ముందు పాపలో కనిపించిన లక్షణాలు ఆవిడకి వివరించాడు; తన యాతనలన్నీ ఒలకపోసాడు.

"మీరు బాధపడకండి, I will do my best" అని ఆ వయసు చెల్లిన ఆంగ్లో ఇండియన్ డాక్టరు అతనికి ధైర్యం చెప్పారు.

ఒక వైపు ధైర్యం, ఇంకొకవైపు అధైర్యం అతన్ని ఆకట్టుకున్నాయి. మనోవ్యధతో గణపతి ఇంటికి తిరిగివచ్చాడు. 'ఇక ఏమవుతుందో?' అనే ప్రశ్న అతన్ని పీడించుతూనే ఉంది.

ఆఫీసులోనూ అతని మనసు సరిగ్గా పని చెయ్యలేదు; అందుకని సెలవూ తీసుకోలేదు. తను ఇంట్లో ఉన్నా, ఆఫీసులో ఉన్నా, మనశ్శాంతి లేదని గ్రహించి గణపతి ఆఫీసుకి వెళ్ళడం మానుకోలేదు. ఉదయం ఆసుపత్రి, మధ్యాహ్నం ఉద్యోగం అని అలవాటు చేసుకున్నాడు.

రెండు రోజుల తరువాత - అతని నమ్మకం బలపఱచే విధంగా - ఒక వార్త అందింది. నర్సులు "పాప శరీరంలో రంగు మారుతూ వస్తోంది; మేం చూసుకుంటాం, మీకేం విచారం వద్దు!" అని అభయం ఇచ్చారు.

అది విని కొంచెం ధైర్యం కలిగినా ఆ రెండు రోజులూ కలవరపడుతూనే గణపతి ఇంటికి తిరిగివచ్చాడు.

పాప పుట్టిన నాలుగవరోజు నర్సులు మళ్ళీ అవే మాటలు - "భయపడవద్దు!" అని అతనికి చెప్పారు, కాని ఆ రోజు గణపతి మనసు వాళ్ళతో రాజీపడలేదు. "నాకేం నమ్మకం లేదు, నేను నా ఆశ వదులుకున్నాను!" అని మీనా వాడుకగా అన్న మాటల్లో నిజముందని అతనికనిపించింది. మనోవ్యధ, అలసటతోనే అతను రోజంతా గడిపాడు. ఆ రోజు సాయంకాలం గణపతి ఆసుపత్రికి బయలుదేరినప్పుడు అతని ఎడం కన్ను అకస్మాత్తుగా రెపరెపలాడింది. కష్టకాలంలో దేవుడు జ్ఞాపకం వచ్చినట్టు మనసు వ్యాకులపడుతున్నప్పుడు ఇటువంటి శకునాల్లో మనుషులకి నమ్మకం రావడం సహజమేకదా? అందువలనే గణపతికూడా 'అయ్యయ్యో, పాపకి ఏమౌతుందో? నేనింకా దాన్ని తాకనేలేదే? పదకొండు రోజులైనా[1] ఇది బతికి ఉంటుందా?' అని వాపోయాడు.

'పదకొండు రోజులవరకూ నేనెందుకు కాచుకొని ఉండాలి? ఇప్పుడే వెళ్ళి పాపని నా చెయిలో తీసుకుంటాను . . . నాకెవరు అడ్డు చెప్తారు? అబ్బా, పాప దేహం ఎంత మృదువుగా ఉంటుంది! అంత చిన్న దేహంలో ఎంత సొగసు ఉంది!'అని ఆలోచిస్తూనే ఆఖరికి గణపతి ఆసుపత్రికి వచ్చిచేరాడు.

క్రమేణ మీనా ఉన్న గదిని చేరుకున్నప్పుడు అతని మనసులోని ఆందోళన అలాగే ఉంది. తన గుండెలో 'ప్రాణం' లేనట్టు, దాన్ని పూర్తిగా శూన్యం కప్పేసినట్టు ఒక భావన లేచింది.

దిగులుతో గదిని చేరుకొని గణపతి "మీనూ, పాప ఎలా ఉంది?" అని అడిగాడు. గదిలోకి ప్రవేశించడానికి ముందే ఆ ప్రశ్న దూసుకొని వచ్చింది.

దానికి జవాబు మీనా దగ్గరనుంచి రాలేదు; ఆమె తల్లినుంచి వచ్చింది:

"అది పోయింది, అల్లుడుగారూ!"

---

[1] పదకొండు రోజులతరువాత బాలసార వైభవం జరుపుతారు

"ఏంటి?"

"పాప పోయింది, అల్లుడుగారూ! . . . మధ్యాహ్నం రెండున్నర గంటలకి!" ఆవిడ కంఠస్వరం గరగరమని మారింది.

"ఏంటి? పాప పోయిందా? ఏదీ? నేను చూడాలి! అదెక్కడ? పొరబాటేం జరగలేదుకదా?"

"ఇదిగో, చూడండి! . . . పోయి మూడు గంటలు అవబోతుంది . . . మీరు రావాలనే . . . "

మీనా వెక్కియేడ్పు వినబడగానే గణపతి ఆమెని తిరిగిచూసాడు. "మీనూ!" అని తడబడుతూ పిలిచాడు.

'ఎందుకు?' అనే ధోరణిలో మీనా ఒక క్షణం భర్తను చూసింది. "అయ్యో, నన్ను పిలవకండి!" అని అంటూ తలని వంచుకొని, తలగడలో అణచుకొని వెక్కి, వెక్కి, ఏడవసాగింది.

గణపతికీ ఏడవాలనిపించింది; నోరు తెరచి బిగ్గఱగా కేక వేయాలనుకున్నాడు. కాని ఆ సమయం అతని కళ్ళు మాత్రం తడిసిపోయాయి.

సజీవంతో, లఘువైన పాపని తన చెయిలో ఎత్తుకోవాలని ఆతురతతో వెళ్ళిన గణపతి - మృదువుగా, దూదిలాంటి పసిపాపని అందుకోవాలని వచ్చిన తండ్రి - ఆఖరికి కట్టెలాగ, ప్రాణం లేని పసిపాపతో ఇంటికి తిరిగి వచ్చాడు.

మరుదినం మీనా ఆసుపత్రినుంచి ఇంటికి తిరిగివచ్చింది. ఇంపైన జ్ఞాపకాలు చోటుచేసుకోవలసిన ఆ ఆసుపత్రి గది శోచనీయమైన గుర్తులకి వశమైపోయి భయంకరంగా కనిపించింది. అందుదవలన మీనా మరుదినమే ఇంటికి తిరిగిరావాలని నిర్ణయించింది. అందుకు ఆసుపత్రిలో అనుమతి దొరికింది.

ఆసుపత్రిని వదలి వచ్చే సమయంలో ఆ ఆంగ్లో ఇండియన్ డాక్టరు గణపతికి చెప్పారు: "మిస్టర్ గణపతి! మీ భార్య మళ్ళీ గర్భం దాల్చినప్పుడు కొన్ని ఇంజెక్షన్లు తీసుకుంటే పాప తప్పకుండా దక్కుతుంది. ఆవిడ రక్తంలో ఒక దోషం ఉంది, అది పుట్టే పాపవలనే స్వస్థమౌతుంది, మరే విధంగా గుణమవదు! ఇంతకుముందు పాపకి ఇలాగే అయిందని మీరు చెప్పారు . . . ఈ సారి మీ

భార్య  ఇంజెక్‌క్షన్లు తీసుకొనివుంటే ఈ పాప బతికివుండవచ్చునేమో, మనం చేసేదేవుంది?  ఇక మనం జాగ్రత్తగా ఉందాం! . . . ”  అని ఆవిడ ఓదార్చారు.

“సరే, డాక్టర్, Thanks!” అన్నాడు, గణపతి. మీనా మాత్రం అలసట, నిరుత్సాహంతో,  “ఏమౌతుంతో ఎవరికి తెలుసు?” అని గొణుక్కుంటూ ఇంటికి వచ్చింది.

ఇంటికి తిరిగిరావడంతో మనశ్శాంతి వచ్చేస్తుందా? భూమిలో నిలవకుండా స్వర్గంకి వెళ్ళిన పాపని దేవతలు కొనియాడారేమో అని మనకి తెలీదు, కాని పాప పోయినతరువాత ఈ దంపతుల మనస్సు లోని బాధ పోలేదు. గతించిన పాప తను పుట్టిన ఆ గదిని దాటనేలేదు; నాలుగు రోజులే ఆ దంపతులు ఆ శిశువుని చూడగలిగారు. కాని  దాన్ని మరచిపోవడం ఎలా సాధ్యం? శిశువు తల్లి కడుపులో పదిమాసాలు పెరిగింది; అంతలో ఆ దంపతుల ఎన్ని కలలు కన్నారో ఎవరికి తెలుసు?

మీనా తల్లి తను వచ్చిన పని విజయం కాలేదని బాధపడుతూ ఊరుకి వెళ్ళడానికి సిద్ధమైయ్యారు. వెళ్తున్నప్పుడు ఆవిడ కూతురుకి చెప్పారు. “అమ్మాయీ, విను, లేడీ డాక్టరు చెప్పిన ఇంజెక్షన్లు చాలా ముఖ్యం, జ్ఞాపకం ఉంచుకో . . . అవి గాని నువ్వు ఇంతకు ముందు తీసుకొనివుంటే పాప బతికివుంటుందేమో? . . గ్రామంలోని డాక్టరు పాపకి వైద్యం చేసారు కాని నీలో ఏమైనా దోషం ఉందా అని అతను అనుమానించలేదు . . . అతనికి తెలిసిందేమో అంతే! మనకేం తెలుసు? ఈ సారి నువ్వు జాగ్రత్తగా ఉండు . . . ” అన్నారు.  ఆవిడ కంఠధ్వనిలో దుఃఖం, ప్రలాపం గమనించిన గణపతి “సరేలేండి, మీరు బాధపడకండి! మనకి అదృష్టం లేనప్పుడు మనం చేసేదేముంది?” అని ఆవిడని ఓదార్చాడు.  ఆ రోజు మీనా అన్న మాటలు అతను మరిచిపోలేదు: “మన అదృష్టం బాగుంటే పాప తప్పకుండా - అడవిలోనైనా - బతికివుంటుంది.   మన కర్మ అది చావాలని ఉంటే కోటలోనూ అది తప్పదు . . . ”

ఆ తరువాత, ఒక రోజు, గణపతి భార్యతో అన్నాడు: “గ్రామం ఐనా అక్కడ పాప ఒక వారం బతికింది;  ఇక్కడ నాలుగురోజుల్లో పోయింది!”

"అంటే ఆ రోజు మీరు గ్రామంని నిందించినది పొరబాటు అంటున్నారా? అలాగేం కాదు! ఆ డాక్టరు పాపను చూసి 'ఇదీ', 'అదీ' అని ఏవో అన్నారుగాని నా ఆరోగ్యంలో ఏమైనా దోషం ఉందేమో అని అనలేదే? అతనుగాని అలా చెప్పివుంటే ఇక్కడ నేను ఏ లేడీ డాక్టరినైనా తప్పక అడిగివుంటాను. వాళ్లు రక్త పరీక్ష చేసివుంటారు, ఒక వేళ పాప బతికివుంటుందేమో? ఇక్కడ పాప నాలుగురోజులే బతికిందంటే అందుకు కారణం నగరవాశం కాదు. ఈ మధ్య నా రక్తంలో దోషం అమితంగా పెరిగిపోయిందేమో, ఎవరికి తెలుసు? ఈ ఆసుపత్రి వలనే పాప నాలుగు రోజులు బతికిందేమో?" అని మీనా ఆవేశంతో మాటాడింది.

గణపతి ఆలోచనలో పడ్డాడు: "ఈ రోజుల్లో ఎన్నో రకరకాల రోగాలు, విచిత్రమైన చికిత్సలు! అన్నీ తెలుసుకోవాలంటే డాక్టరులకి ఎలా సాధ్యం? నీలో ఏ దోషముందో?"

"ఎవరికి తెలుసు? నా రక్తంలో ఏదో దోషముందని ఈ డాక్టరు అన్నారు. అంటే, నిజంగానే something serious, అన్న మాట! లేకపోతే ఎందుకు అది పాపమీద అంత తీవ్రంగా హాని చేస్తుంది? పాప రంగు మారినప్పుడు, అది ఏడవలేక బాధపడినప్పుడు . . . అబ్బబ్బా, అవన్నీ తలచుకుంటేనే నాకు వణుకుతోంది! చూడ్డానికి నేను కొయ్యగూటం లాగ ఉన్నాను, కాని నా శరీరమంతా విషం కాటోలు! నావలనే పాపకి చావు! నేను కూడా . . . " మరేం అనలేక మీనా తన కళ్ళని రెండు చేతులతోనూ మూసుకొని వచ్చే ఏడ్పుని అణచుకోవాలని ప్రయత్నించింది.

"మీనా, ఏడవకు!" అని గణపతి ఆమెని సముదాయించాడు.

"ఇదిగో, విను! . . . ఇక కొన్ని రోజులవరకూ నేనే నీకు పాపలాగ ఉంటాను . . . నీ అదుపు నాకు తప్పకుండా కావాలి, అదే దేవుడి ఉద్దేశం అని నాకనిపిస్తోంది!" అన్నాడు గణపతి.

మీనా చేతులు తీసేసి భర్త మొహం తేటి చూసింది. 'మీరేమంటున్నారు?' అని అడుగుతున్నట్టు ఆ ప్రశ్నతోబాటు ఆమె కళ్ళలో ఒక సంజ్ఞ, పెదవుల్లో ఒక లేత చిరునవ్వు చోటుచేసుకున్నాయి.

"నేను ఏమంటున్నానో నీకు బోధపడలేదా? పాప ఉంటే నీ ధ్యానమంతా దాని మీదనే ఉంటుంది! నువ్వు వాడినే ముద్దులాడుతుంటావ్, అవునా?" అన్నాడు గణపతి.

"బాగుంది! మీకు ఎంత భయం! పాప ఉంటే ఒక స్త్రీ భర్తని నిర్లక్ష్యం చేస్తుందని ఎవరన్నారు? మరెవరైనా అలాగ ఉంటారేమో నాకు తెలియదు, కాని నేనలా ఉండను! మీకా భయం వద్దు! మీరూ నాకు అబ్బాయిలాగే! నేను మీనా, మీనాక్షి[2]! మీరు గణపతి కదూ?" అని మీనా నవ్వింది.

ఇలాగ దంపతులు ఏమేమో ముచ్చటగా చెప్పుకుంటూ సంతోషించుకున్నా వాళ్ళు అనుభవించిన నిరాశ, మనోవ్యధ అంత సులభంగా మాయమౌతాయా?

"మీనా, మనం ఒక నెల సెలవులో మన తమిళదేశంకి వెళ్ళివద్దాం! బంధువులందరినీ కలుసుకుందాం! మనశ్శాంతికి అదే మంచి మార్గం!" అన్నాడు గణపతి.

ఇంతకు ముందు "నిండు చూలాలు - చల్లగా వెళ్ళి రా!" అని గణపతి అన్నది నిజమవకపోయినా, అది పూర్తిగా అసత్యమూ అవలేదు.

వయసులో, అనుభవంలో గణపతి చిన్నవాడు. అతని మాట కొంతమట్టుకే నిజమైంది. కాని పెద్దల మాటలు పూర్తిగా రుజువయ్యాయి. నెలలు నిండి, సుప్రసవం జరిగి, ఇంకొక పాప వచ్చింది; ఈ సారి అది బతికింది!

********

**(మూలం ప్రచురణ ఫిబ్రవరి 29, 1948)**

---

[2] ఇది పార్వతీ దేవికి పేరు

# తీయని ఆజ్ఞ

బీచుకి వచ్చినప్పుడల్లా నాకిదే ఆలోచన. ప్రేమకి ప్రతిచ్ఛాయ అసూయ కదూ? నీడ కొన్నిసార్లు పొడుగావడం, కొన్నిసార్లు అది తగ్గడం చూస్తాం. మరికొన్ని సార్లు అది మనకి అసలే కనిపించదు. నాకీ ఆలోచన రాగానే, దాని గురించి విజీకి చెప్పడానికి నేనెందుకు జంకాను? అందుకు కారణం విజీ నా ప్రేమానురాగాలకి అర్థురాలు అనే అవగాహన కదా? నా విజి అందరితోనూ కలిసి ఉత్సాహవంతంగా మెలగడం నాకు చీదరగా ఉంది. ఇది వివేకంగల విజీకి తెలీదా? 'విజీ, నువ్వు నాకే సొంతం!' అని నేను నా హక్కుని నొక్కిచెప్పానంటే విజీ ఆక్షేపించదే? ఎర్రని పెదిమలు తెరచుకని కనిపించే  ఆ మందహాసంతో నా తీయని ఆజ్ఞకి తప్పకుండా ఒప్పుకుంటుంది.

ఒక రోజు నేను అడిగేసాను, నా బాధ ఆమెకి తెలియజేసాను. "విజీ, మనం నలుగురు మధ్య ఉన్నప్పుడు, నువ్వెందుకు నాతో కొంచెం ప్రత్యేకంగా మెలగకూడదు? మనిద్దరిగురించి అందరికీ తెలుసుకదా?" అని అడిగాను.

ఆమె జవాబు విని నేను నిర్ఘాంతపోయాను. విజి కనురెప్పలు పైకెత్తి, "మీరెందుకు నన్ను నలుగురిమధ్య ఈ ప్రశ్న అడగలేదు?" అని అడిగింది.

అవును, నిజం. నేనీ ప్రశ్నని విజీని ఏకాంతంలోనే అడిగాను; నలుగురి మధ్య హక్కుతో అడగలేదు. అదెలా సాధ్యం? ప్రేమకని కొన్ని నియమాలూ, హద్దులూ ఉన్నాయిగా? కాని నేను విజీదగ్గర ఎదురుచూసేదేదీ అనుచితం కాదని తెలిసే అడిగాను. 'సరే, నా మనసులో ఏముందో దాన్ని ఆమెకి నేను తేటగా తెలియజేయలేదు, అదే నా పొరబాటు!' అని నా మనసులో చెప్పుకున్నాను.

నా విస్మయం కొంచెం సర్దుకొని, "విజీ, నీకు నాతో ఎక్కువ చనువుతో మెలగడం కష్టం అని నాకు తెలుసు. అది మంచిది కాదని నేనూ ఒప్పుకుంటాను. కాని నువ్వుగాని ఇతరులతో నీ చనువు కొంచెం తగ్గించుకుంటే, మరేం ప్రశ్న ఉండదుకదా?" అని సముద్ర అలలని చూస్తూనే అడిగాను.

"ఓ, అదా సంగతి?" అని విజీ బిగ్గరగా నవ్వింది; ఆమె ముఖంలో నేను ఆశించిన తృప్తి కనిపించింది. "సరే, శంకర్, నాకిప్పుడు అంతా బోధపడింది!" అని అంది.

ఆమె నోరు విప్పి ఇక నా కోరిక ప్రకారం చేస్తానని చెప్పకపోయినా, ఆమె నాతో ఏకీభవించిదని నేను నమ్మాను; మా సంభాషణ వేరే దిక్కులో మళ్ళించాను.

కాని, అ మరుదినం, కాలేజీలో నా బాధ ఎక్కువైంది, దానితో నా కలత కూడా పెరిగింది. ఎప్పటిలాగే విజీ విద్యార్థులతో ముచ్చటగా మాటాడింది. నా మాటలు ఆమెకి గుర్తున్నాయనడానికి రవంతైనా నిదర్శనం కనిపించలేదు. ఆ రోజు నేను ఆమెని కొంచెం ఎక్కువ శ్రద్ధతో చూసాను కాబోలు, ఆమెలో ఉత్సాహం కూడా నాకు అమితంగా కనిపించింది. నేను ఆమెని తేరిపార చూస్తూనే వున్నాను. ఆమె చిరునవ్వులు నన్ను ఉక్కిరిబిక్కిరి చేసాయి. నా విరక్తికి నేను నన్నే నిందించుకున్నాను. గభీమని 'వీళ్ళ సహవాసం వదులుకోడం నాకు సాధ్యమా?' అని ఆలోచించాను. 'నెమ్మదిగానే ఈ సంబంధం తగ్గించుకోవాలి!' అని నాలో చెప్పుకున్నాను. ఆ సాయంకాలం అలవాటుగా విజీ నాతో వాహ్యాళికి రాగానే నా మనసు కుదుటబడింది; నా మనసులోని అసూయ మాయమైపోయిందనే సంతోషంతో ఆమెతో బీచుకి బయలుదేరాను.

ఇలాగే ఒక వారం గడిచిపోయింది. ఆ ఏడు రోజులూ నా మనసులో అదే కలవరం, అదే పాట - నన్ను నేనే ఓదార్చుకున్నాను, నా ఆకాంక్షలకి పునర్జన్మ ఉందని నమ్మకంతో అన్ని ఘటనలూ సాగాయి. విజీ అలాగే ఉంది. ఇతర విద్యార్థులతో ఆమె ధోరణి - సహజ భావం - మారనేలేదు; నాతో సాయంకాలం వాహ్యాళికి రావాలనే ఆమె వాంఛ ఏ మాత్రమూ తగ్గనే లేదు.

మళ్ళీ విజీకి నా కలత గురించి చెప్పుకోవలసిన నిర్బంధం వచ్చేసింది.

"విజీ, నువ్వేం చెప్పినా, చేసినా, నా ఆరాటం అలాగే ఉంది" అన్నాను.

విజీ నవ్వింది. నా మనసుని అసూయ ఆవరించుకుందేమో అని నేను ఆలోచించినప్పుడు ఆమె "శంకర్, మీకెందుకు ఇటువంటి ఆలోచనలు? నాకు మీగురించి ఇటువంటి చింత ఎప్పుడూ లేనేలేదే? మీరు ఇతర విద్యార్థులతో -

ఆడపిల్లలతో - చనువుగా మెలగితే నేను తప్పుపెట్టను, అది మీకు తెలుసుకదా?" అని అడిగింది.

"నువ్వింత చనువుగా అబ్బాయిలతో - ముచ్చలాడుతున్నట్టు నేను ఏ ఆడపిల్లలతోనూ మాటాడను. అది నీకు తెలుసా?" అని నేను రోషంతో అడిగాను.

"అలాగైతే మీరూ మాట్లాటండి, నేను అడ్డు చెప్పను!" అని విజీ సవాలు వదిలింది.

"అంటే నీకు నేనంటే ఎక్కువగా ప్రేమ లేదన్న మాట, అవునా?" అని నేను అడిగేసాను.

"శంకర్, అదే మీరు చేస్తున్న పెద్ద పొరబాటు!" అని అంది విజయా, వెంటనే.

అంటే, విజయ మనసులో ఏముందని? 'ఇటువంటి విషయాలబట్టి మనం ప్రేమని వెలగట్టకూడదు!' అని అంటోందా? లేక 'మీపైన నాకున్న ప్రేమ ఏమాత్రం తగ్గనే లేదు!' అని నా భ్రమని నాకు గుర్తు చేస్తోందా? ఏది ఏమైనా, నా మనసులో అల్లాడుతున్న అసూయే నా సంచలనంకి కారణమని అంటోందా? అవును, అనుమానం ఒక పెనుభూతం! విజీకి ఆ దుర్గుణం లేదు. నేను నా ఉద్రేకం సవరించుకున్నాను. "విజీ, ఇవన్నీ నా పిచ్చిమాటలు. నువ్వేం పట్టించుకోవద్దు!" అని ఒప్పుకున్నాను. విజీ ప్రేమతో నన్ను చూసి ఒక తీయని ఆజ్ఞ విధించింది: "శంకర్, నేను ఇతరులతో free గా మెలగడం చూసి మీరు బాధపడకూడదు, సరేనా?" నేను సరే అన్నాను.

ఆ దినం నా మనసులో చోటుచేసుకున్న స్పష్టత కొన్నిరోజులే నిలకడగా నిలబడింది; త్వరలో అదీ అడుసులో చిక్కుకుంది.

ఒక సాయంత్రం మేం బీచుకి వాహ్యాళికి వెళ్ళినప్పుడు ఒక యువకుడు - ఒక విద్యార్థి - విజీని చూడడానికి వచ్చాడు. వాళ్ల సంభాషణ సమాప్తి అవగానే విజీ అతన్ని పంపించేయలేదు. "మీరుగాని రేపు ఈ పక్క వచ్చారంటే, మనం మళ్ళీ కలుసుకుందాం!" అని ఆమె అన్నమాటలు వినగానే నేను స్తంబించిపోయాను. అతనూ సరే అన్నాడు. నా సంకుచిత స్వభావంని అణచుకొని, నా హృదయంలో విశాలభావాలు ఉదయించాలనే ఆకాంక్షతో నేను మరేం అనక ఊరుకున్నాను.

యువకుడుని మా సంభాషణలో ఆహ్వానించడం వలన విజీ అతనితో చాలా సేపు మాట్లాడింది.

నేను అప్పుడప్పుడు నా దృష్టిని వాళ్ళిద్దరిమీదా మళ్ళించి, సముద్ర కెరటాలని చూస్తూ కూర్చున్నాను.

"సరే, వస్తాను," అని యువకుడు సెలవు పుచ్చుకొనే ధ్వని వినికూడా నేను తల తిప్పి వాళ్ళని చూడలేదు. విజి అతన్ని చూస్తూ "రేపు మళ్ళీ రండి" అని అనగానే విస్తుపోయాను.

"Oh, yes, తప్పకుండా . . . " అని అంటూ చిరునవ్వుతో నిష్క్రమించిన యవకుడుని చూసాను. "టైమైంది, మనమూ వెళ్దామా?" అని అడుగుతూ విజయ లేచింది.

"ఎందుకు అతన్ని రేపు రమ్మని పిలిటావ్? ఇవాళ నేను పడిన అవస్థ చాలదా?" అని అడిగేసాను.

"అలాగా? నాకెలా తెలుసు? మీరలాంటి భావనలు వదిలేసారనుకున్నాను!" అంది విజయ.

"విజీ, నీ పరీక్ష నాకు కఠినంగా ఉంది, నాలోని పట్టుదల చెల్లాచెదరైపోతోంది."

"శంకర్, మీ మనసెలాగ ఉందని తెలుసుకోవాలనే నేనలాగ చేసాను" అంది విజయ.

"రేపు రమ్మని అతన్ని పిలిచేసావ్! మరి తప్పించుకోడం ఎలాగ? మనం మరెక్కడైనా వెళ్దాం, సరేనా?" అని నేను అడగ్గానే విజయ సరే అని ఒప్పుకుంది. మరిప్పుడు నేను విజీ ఉద్దేశం, భావనలు అనుమానించడంలో ఏమైనా న్యాయం ఉందా? 'ఇతరులతో - యువకులు, విద్యార్థులు - కలిసి, మెలగడం పొరబాటు, అందువలన నా సన్మార్గంకి కళంకం కలుగుతుంది' అని భయపడి వొణికే యువతి కాదు విజీ. "ఇదిగో, చూడండి, మీరందరికంటే నా గౌరవం రక్షించుకోవడం నా బాధ్యత అని నాకు తెలుసు!" అని ధైర్యంగా తలెత్తి వక్కాణించే ఆధునిక యువతి విజీ. నేను ఆమెని అపార్థం చేసుకున్నట్టు జాడగా చేప్తే బాగుంటుందా? అది ఎంత అసహ్యకరమైన పని!

వార్షిక సెలవులు రాబోతున్నాయి. మేం - ప్రేమికులం - రాబోయే మా ఎడబాటు గురించి చాలా బెంగతో ఆలోచించడం ప్రారంభించాం. ఇక వచ్చే పది రోజుల్లో విజీ తన ఊరుకి ప్రయాణం చెయ్యాలి.

ఆమె ప్రయాణం రెండురోజులు ఆలస్యం చెయ్యాలని నాకనిపించింది. అటువంటి సమయంలో, మేం బీచులో కూర్చున్నప్పుడు నటరాజన్ వచ్చి మమ్మల్ని కలుసుకున్నాడు. విజీతో "నేనూ ఆ రోజే బయలుదేరుకున్నాను" అని అన్నాడు. "ఓ, అలాగా? నేనూ ఎదురుచూసింది అదే!" అని అంది విజీ. ఆ తరువాత ఇద్దరూ ఏవేవో కబుర్లు మాటాడుకున్నారు. నటరాజన్ వెళ్ళిపోయాడు. నాకు విజితో ఏదీ మాటాడడానికి మనసు రాలేదు. ఏమీ అనక ఉత్తికే కూర్చున్నాను. గభీమని విజీ నవ్వగానే తిరిగి చూసాను. "శంకర్, ఏమిటి సంగతి?" అని విజీ అడిగింది.

"ఏమీ లేదు . . . నేనేం అనలేదే?"

"నోరు తెరిచి మాటాడకపోయినా, మీ మొహం నాకు చెప్తోందిగా?" అంది విజీ.

"ఏమంటోంది నా మొహం?"

"నేను నటరాజన్ తో మాటాడడం మీకు నచ్చలేదు."

అవును. నిజం. వాడు మమ్మల్ని చూడడానికి వచ్చినప్పుడు నేను విసుగ్గున్నాను. వాడు విజీతో మాటాడిన కబురు వినగానే నేను ఆయాసపడ్డాను; విజీకి నా ఇక్కట్టు తెలిసిపోయింది.

"అవును, విజి. వాడెందుకు మన మధ్య వచ్చాడని నాకు బాధగా ఉంది" అన్నాను.

"శంకర్, మీరిలా ఉంటే ఇక భవిష్యత్తులో మనం కాపురం చేసేది ఎలాగ?" అని విజీ నవ్వుతూ అడగ్గానే నేను ఉప్పొంగిపోయాను.

"విజీ, మనం కాపురం చేసే రోజులు రాబోతున్నాయి, అది నాకు తెలుసు. కాని ఇప్పుడు సెలవుల గురించి ఆలోచించినప్పుడు యింపైన ఆ పాత జ్ఞాపకాలు నా గుర్తుకి రావడం లేదు" అని వాపోయాను.

"మనం కాపురం చెయ్యడమనేది తప్పనిసరికదా? అది కలిసి చేస్తామో, లేక వేరేవేరుగా చేస్తామా? . . . ఐనాకూడా . . ."

ఆమె సరదాకి అన్న మాటలు విని నేను నిర్ఘాంతపోయాను. అది చూసి విజీ "శంకర్, Sorry, నేను ఉత్తికే అన్నాను - మీకిది తెలియదా?" అని నవ్వేసి, నన్ను బలంగా ఓదార్చడం మొదలుబెట్టింది. చిలిపితనంతో ఆమె చేసిన చేష్టని గ్రహించినా, రాబోయే మా ఎడబాటు వలన నేను నా మనసు విప్పి మాటాడాను: "విజీ, నువ్వూ, నటరాజన్, ఒకే రోజు, ఒకే బండిలో ప్రయాణం చెయ్యవద్దు! నువ్వు రెండురోజులు ఆలస్యంగా వెళ్ళు" అన్నాను.

"ఒకే రోజు, ఒకే రైలుబండిలో మేమిద్దరం ప్రయాణం చేస్తే మీకు బాధగా ఉందా? బాగుంది! మా ఇద్దరకీ ఒకే ఊరు, మీరు మరచిపోయారా?" అని విజీ నన్ను ఎగతాళి చేసింది.

విజీని వాళ్ళ ఊరుకి సాగనంపడానికి నేను రైలు స్టేషన్కి వెళ్ళినప్పుడు నేను భయపడినట్టే అన్నీ జరిగాయి. నటరాజన్ వచ్చాడు. ఆమె సాయంకోసం విజీతో ఆమె కంపార్టుమెంట్ లోనే తనూ ప్రయాణం చెయ్యాలని హఠం చేసాడు. విజీని భద్రంగా వాళ్ళ ఇంటి వాకిలివరకూ చేర్చే బాధ్యత తనకుందని నాకు గుర్తుచేసాడు. బండి రాగానే, చరుకుగా, తొందరగా, విజీకి తనే జాగా సమకూర్చి, మా ఇద్దరికీ cool drinks అర్పించి అతిథి సత్కారం చేసాడు. విజీ వాడికి thanks చెప్పినప్పుడు నేను చిన్నబోయాను. బండి కదలినప్పుడు మరేం అనక నేను అలాగే నిల్చున్నాను. వాళ్ళిద్దరూ, కిటికీ వెనుకనుంచి, ఒకే ఆకారంలాగ నాకు 'టాటా' చెప్పిన దృశ్యంని తలపోసుకుంటూ బాధతో నేను ఇంటికి తిరిగివచ్చాను.

'విజీ లేకుండా ఇక సెలవులు ఎలా గడపడం?' అని సెలవుల ప్రారంభంలోనే నేను గింజుకున్నాను. సెలవులు గడిపి మళ్ళీ కాలేజీకి వెళ్ళగానే ఆమెని ఎలాగ కలుసుకోవడం?' అని కలవరపడ్డాను.

విజీని చూసాను. 'నేను విన్నాను' అని అంది. పాపం, ఆమె మొహం వాడిపోయినట్టు కనిపించింది.

"అదేంటో, నేను పెళ్ళిచేసుకున్నాను, విజీ!" అని తడబాటుతూనే అన్నాను.

"అది మీ పొరబాటా?" అని నన్ను విజీ అడిగింది. అంటే 'మగజాతికి ఇదేం పొరబాటు కాదు' అని ఆమె అంటోందా? నాకు ఆమె ఎదుట నిలబడడానికే

తత్తరపాటుగా ఉంది. నేను చేసిన పెద్ద తప్పువలన విజీ జీవితంకి హాని కలుగుతుందేమో అని నేను భయపడ్డాను.

"విజీ, రా . . . మనిద్దరం ఎక్కడైనా వెళ్ళి బతుకుదాం!" అని నేను ఆవేశంతో అన్నాను.

విజీ నవ్వింది. వట్టిపోయిన నవ్వు. "మరి మీ భార్య?" అని అడిగింది.

"అవును, నా భార్య . . . పాపం . . . " అని నేను గొణుక్కున్నాను. "నాకే బోధపడలేదంటే నమ్ము . . . నేను పెళ్ళిచేసుకున్నాను!" అని వాపోయాను.

సావధానంగా విజీ మాటాడింది. నా భార్య సరస్వతి గురించి అన్ని వివరాలూ అడిగింది. నేను చెప్పాను. అది ఎక్కువగా చదువుకోలేదని, ఏం గొప్ప అందగత్తె కాదని, నేను ఒకే ఒక సారి ఇష్టం లేకుండా దాన్ని పెళ్ళిచూపులకని చూసానని చెప్పాను. మా నాన్నగారి ప్రేరణవలనే పెళ్ళిచూపులకి వెళ్ళానని చెప్పాను.

"చాలు, శంకర్ . . . ఇవే నాకు కావలసినవి, . . . " అంది విజయ.

"విజీ, నేనింకా నీతో మాటాడాలి . . . చాలా విషయాలున్నాయి!" అన్నాను నేను.

"రేపు మాటాడదాం" అంది విజీ; నేనూ సరే అన్నాను.

ఆ మరుదినం విజీ కాలేజిలో కనిపించనేలేదు. అడిగితే ఆమె తన ఊరుకి తిరిగి వెళ్ళిపోయిందని తెలిసింది.

అది వినగానే నేను గాభరా పడ్డాను. కాని ఓదార్చుకున్నాను.

నాలుగు రోజుల తరువాత నాకు ఎదురుచూడని రెండు ఉత్తరాలు వచ్చాయి.

"ప్రేమ అనే భావన మాత్రం హృదయంలో ఉంటే చాలదని నేనిప్పుడే తెలుసుకున్నాను. ప్రేమతోపాటు సహకారబుద్ధి కూడా కలిసివుండాలి. 'మీ మనసు ఆహ్లాదించనీ!' అనే చింత లేకుండా మిమ్మల్ని నా దారికి మళ్ళించాలని నేను ప్రయత్నించాను. యువతిగా నేను మగవారితో మెలగిన నా సహజభావం కొంచెం తగ్గించుకొనివుంటే నా స్త్రీత్వంకి ఏ లోటూ వచ్చివుండదు. కాని మీ భావనలు గౌరవించాలనే అవగాహన నాకు లేకపోవడమే నేను చేసిన పొరబాటు. అందుకే నాకీ శిక్ష విధించడమైంది. స్త్రీత్వం నిండిన సరస్వతి మిమ్మల్ని ఒకే చూపులో ఆకర్షించేసింది. మీకు తగిన ఆదర్శ ఇల్లాలు సరస్వతియే!"

ఇదే విజీ రాసిన ఉత్తరం. నా మనసులో విజీమీద జాలి, కనికరం చోటుచేసుకున్నాయి. 'మానసిక వ్యధతో నేను అల్లాడుతున్నప్పుడు సరస్వతి నా మనసుని దోచుకోడంలో ఏం ఆశ్చర్యం ఉంది?' అని నాకు విజీని అడగాలవిపించింది.

చెయిలోని ఇంకొక ఉత్తరం తీసి చదివాను; అది సరస్వతి రాసింది.

ఈ చిన్న ఉత్తరంలోని ముఖ్యమైన విశేషత నేను మళ్ళీ మళ్లీ గుర్తు చేసుకున్నాను. ఇంతకుముందు సరస్వతికి మిరియాలు, అల్లం, వంటి వస్తువుల వాసన అంటే వెగటని విన్నాను. నా చెల్లెలు సర్వతికి చెప్పిందట - ఇవన్నీ నాకు చాలా ప్రియమని. ఇప్పుడు సరస్వతికూడా ఇష్టపూర్వకగా అల్లం, మిరియాలు కలిపి రకరకాల  పిండివంటలు చేస్తోందట! నేనది చదివి నాలో నవ్వుకున్నాను. ఆమె పేరుని "సరస్వతి! . . . సరసు! . . . " అని నాలో మళ్ళీ మళ్ళీ వల్లించుకున్నాను. నా అంతరంగం ప్రేమతో, ఆతురతతో,  సరస్వతి స్వరూపాన్ని ఈడ్చుకొనివచ్చి నా కళ్ళముందు నిలబెట్టింది.

ఈ రెండు ఉత్తరాలకి నేను జవాబు రాయాలి. ఏమని రాయాలని ఆలోచిస్తూ బీచుకి వెళ్ళాను.

సముద్రతీరం గురించి ఒక సామెత గుర్తుచేసుకున్నాను: మగ కెరటాలు వచ్చి ఏదైనా వస్తువు  లాగ్గొనిపోతే, దయాళువైన ఆడ కెరటాలు దాన్ని మళ్ళీ ఒడ్డులో చేర్చుతాయట!

ప్రేమికులుగా నేనూ, విజీ సముద్రతీరంలో సంచరించినప్పుడు, విజీ బిరుసగా, ఎవరికీ లొంగని యువతిగానూ, నేను సాధువుగానూ కనిపించాం. స్త్రీలలో సహజంగా కనిపించే నమ్రత విజీలో లేనేలేదన్నది నిజం.

ఇంటి ద్వారం ముందు పడి ఉన్న బోదెలోని ధూళి, మలినం వెళ్ళగొట్టడానికి ఏం చెయ్యాలి? ఆ బోదెని నేలమీద గట్టిగా బాదాలి, అవునా? నా గర్విత భావనలు పడగొట్టడానికి విజీ అల్లిన పధకం అదే! ఆమె మెల్ల మెల్లగా నా పురుషత్వం మెరుగుపరచింది. సెలవుల ఆరంభంలో, ఆమె నాతో లేనప్పుడు, నాకది పెద్ద భారంగా తోచింది. కాని త్వరలో నా స్వేచ్ఛని నేను గ్రహించాను. అందువలనే కాటోలు మా  నాన్నగారి బోధన నేను అంగీకరించాను!

దుర్బలమైన నా మనసుని సరస్వతి వశపరచుకోలేదు. త్రాణ కలిగిన నా మనసులోనే ఇప్పుడు సరస్వతి కాపురముంది.

విజీ ఉత్తరంకి వ్యాఖ్యానం సరస్వతి ఉత్తరం; సరస్వతి ఉత్తరంకి సమాధానం విజీ ఉత్తరం. ఈ రెండు ఉత్తరాలకి పొత్తు ఉన్నా కూడా నేను ఒకదానికే మారుమాట రాసాను. సరసుకు! ఆమె నాకు ఇచ్చినదే తీయని ఆజ్ఞ!

********

**(మూలం ప్రచురణ: కావేరీ, మే, 1951)**


குறும்பு
TELEGRAMS

# కొంటెతనం

శుభలేఖ రాగానే భార్యలో కనిపించిన ఆతురత చూసి దొరస్వామి తనలో తనే నవ్వుకున్నారు.

'దీపావళికి ఒక వారం ముందుగానే మీరు వచ్చేయాలి,' అనే వాక్యం చదివి నాగలక్ష్మి ఉప్పొంగిపోవడం అతను గమనించారు.

"బలే, బాగుంది! నువ్వన్నీ మరిచిపోయావ్! ఇంతవరకూ మర్యాదకని కూడా అల్లుడిని  ఏ వైభవంకీ రమ్మని వాళ్లు పిలవలేదు! మరి ఇప్పుడు వచ్చిన పిలుపుకి అక్షర పరిపాలన చేసే ఉద్దేశం నీకు వచ్చేసిందన్నమాట!" అని అతను ఎగతాళి చేసారు.

"అవునండీ, నేనది మరిచిపోయాను! ఐతే పండుగకి పిలవలేదనే సంగతి మరిచిపోలేదు, కాని ఆ రోజు నాకు వచ్చిన కోపం పోయింది!"

"ఓ, అలాగా?"

అతని జవాబు విని నాగలక్ష్మికి నిజంగానే పెద్ద ఆశ్చర్యం కలిగింది. ఆ తరువాత ఆవిడ అడిగిన ప్రశ్నలకీ  వచ్చిన జవాబులు వింతగానే కనిపించాయి.

'అక్షర పరిపాలన చెయ్యకూడదు!' అని అంటే 'ఒక వారం ముందు వెళ్ళకూడదు!' అని అతను అంటున్నారా? లేకపోతే 'అందరు వియ్యంకుల గుంపులాగ - నలుగురు పెద్దలు, ఇద్దరు పిల్లలు - వెళ్ళకూడదు, అల్లుడు మాత్రం వెళ్ళాలి!' అని అంటున్నారా? అలాగేం కాదట -  అతని ఉద్దేశంలో ఎవరూ వెళ్ళకూడదట!

"మూర్తికి రాసేసాను. 'వెళ్ళవద్దు!' అని చెప్పాను."

"ఎప్పుడు రాసారు?" అనే ప్రశ్నకి, "నాలుగురోజుల ముందు," అని అతను జవాబు ఇచ్చారు.

"నాలుగురోజుల ముందా?" అని భార్య ఆశ్చర్యపడినప్పుడు అతను "అవును, నాకు జవాబుకూడా వచ్చేసిందే?" అని అన్నారు.

"జవాబుకూడా వచ్చేసిందా? నాకేం తెలియదే?" అని ఆవిడ ఉలికిపడినప్పుడు దొరస్వామి నవ్వారు.

“నీకు తెలియకుండా ఉత్తరం ఎలా వస్తుంది? నువ్వేకదా ఈ వారమంతా పోస్ట్ మెన్ రాగానే ఉత్తరాలు అందుకుంటున్నావ్? ‘దీపావళికి రమ్మని శుభలేఖ వస్తుంది, వెళ్ళాలి!’ అని నీకు ఆతురత, అవునా?”

నాగలక్ష్మి ఏదీ బోధపడక కలవరపడుతూంటే “నాకు వాడు జవాబు మానసికంగా వచ్చేసింది!” అని చెప్పి అతను మళ్ళీ నవ్వారు.

“అదేం మానసిక జవాబు?”

“అసలు నాకేం రాయాలో తెలియక మూర్తి బాధపడుతున్నాడు. పాపం! ‘సరే, నేను వెళ్ళను!’ అని రాయడానికి వాడికి ఇష్టం లేదు!” అని అన్నారు అతను నవ్వుతూ.

నాగలక్ష్మికి భర్త ధోరణి, మాటలు, వింతగా కనిపించాయి. అతను ఇంతవరకూ, దేనిగురించైనాసరే, బాగా ఆలోచించే మనిషి. మరి ఇవాళ ఏమేమో అంటున్నారే?

అతనికి చమత్కార బుద్ధి ఉంది, నవ్వులాట అంటే చాలా ఇష్టం కూడా.

అది గుర్తు చేసుకొని “‘ఇక నీకు శుభలేఖ రాదు! నువ్వా వెళ్ళవద్దు!’ అని నాలుగురోజులముందు వాడికి రాసారు కాబోలు! ఇవాళ వెళ్ళమని రాస్తారా?” అని అడిగింది.

ఆ ఊహనీ అతను కాదన్నారు. నిజంగానే తనకి వియ్యంకులమీద అతృప్తి అని అన్నారు; ఇంకొక సంగతికూడా తెలియజేసారు.

“నాగు, ఇందులో ఒక తమాషా ఉంది! ఇప్పుడు మూర్తి ఎలా ఉన్నాడు, వాడి మనసు ఎలా మారిందని మనకి బోధపడుతుంది, వియ్యంకులని మనం కొంచెం బెదిరించవచ్చు . . . మూర్తి ఎంతవరకు పితృవాక్య పరిపాలన చేస్తున్నాడని మనం ఊహించగలం . . . ” అని చెప్పి అతను నవ్వారు.

“అవును, నిజం!” అని నాగలక్ష్మి నవ్వింది. కాని ఆవిడ మనసులో రకరకాల ప్రశ్నలు లేచాయి. ‘సరేలే, అతనికి అన్నీ తెలుసుగా?’ అని మరేం అనక ఊరుకుంది.

‘వియ్యంకుల ధోరణి మనకి వద్దు!’ అని దొరస్వామి అనేవారు, అలాగే అతను మెలిగారుకూడా: తన అబ్బాయి చేష్టలని ఆక్షేపించేవారు, హెచ్చరిక చేసేవారు. ఆఖరికి అతనితో తను ఏకీభవించినట్టు అతని భార్య అలవాటు చేసుకోడమూ జరిగింది.



"మనకని ఒక హోదా ఉండవద్దా?" అని నాగలక్ష్మి ఆడ మనసులో రోషం సహజంగా లేస్తుంది; కాని ఆమె బాధని భర్త లెక్కచెయ్యలేదు.

అతను అంతరాత్మని అనుసరించే అన్ని పనులూ చేసారు. సంఘటనలన్నీ అతనికి కలిసే వచ్చాయి. కాని కొన్ని సమయాల్లో - ఇక్కట్లు వచ్చినప్పుడు - అతను వియ్యంకుల సహాయం కోరారు.

పెళ్ళికి కొన్ని రోజులముందు - జనవరి, ఫిబ్రవరి మాసాలలో - మూర్తి ఏదో పిచ్చి సంఘంలో చేరి ఒక సత్యాగ్రహ పోరాటంకి సిద్ధమైయ్యాడు. తల్లి వద్దని బతిమాలింది; అతనూ బతిమాలారు, బెదిరించారు. ఆ సమయంలో - అతనికి తలవంపు కలిగే విధంగా - మూర్తి ఒక నిబంధన విధించాడు:

"సరే, మీరు చెప్పినట్టు చెయ్యాలంటే నాకొక మంచి సైకిలు, వాచీ కావాలి!"

"అలాగా? ఆఖరికి నీ సిద్ధాంతం అమ్మడానికి నువ్వు తయారయ్యావన్న మాట! నీకు నీ సంఘం మీదున్న పొత్తు అంతేనా?" అని అతను మండిపడ్డారు. కాని నాగలక్ష్మి ఓర్పుతో భర్త మనసు మార్చింది. "వీడిలా మాటాడుతున్నాడంటే వీడికున్న సిద్ధాంతంకి కారణం వీడికి మంచి సహవాశం లేకపోవడమే. ఆ సిద్ధాంతం వాడు మానుకోవాలి. 'నేను నా సిద్ధాంతం వదలను!' అని వాడు హఠం చేస్తే వాడిది ఉదాత్తమైన మనసు అని మనం గుర్తుచేసుకోవాలి. వాడిప్పుడు 'నేను నా మార్గం మార్చుకుంటాను!' అని అంటే మీరు వాడిని రక్షించాలి!" అని ఆమె వాదించింది; మరేం అనక అతను సరేనన్నారు.

అప్పుడే అతనొక తుంటరి పని చేసారు. తన సొంత డబ్బుతో సైకిలు, వాచీ కొనడానికి ఇష్టం లేకపోవడంతో అతనికి ఇంకొక ఆలోచన తట్టింది. తనకి పరిచయమున్న ఒక స్నేహితుడుతో మూర్తికి పెళ్ళి సంబంధం నిర్ణయించారు. "మీ అమ్మాయి మా ఇంటికి కోడలుగా రావాలంటే మా అబ్బాయి అడిగినవి రెండూ మీరు కొనిపెట్టాలి!" అని ఖండితనంగా అతనికి తెలియజేసారు.

అతని చమత్కారం ఇరవైరెండేళ్ళ యువకుడు మూర్తికి తెలీదు. మూర్తి నిగనిగలాడుతూ తన కళ్ళముందు కనిపించే పదిహేనేళ్ళ పెళ్ళికూతురు హేమాని చూసి మురిసిపోయాడు. "ఇక నీకు వేరే చాన్సు దొరకదురా!" అని నాన్నగారి హెచ్చరిక విని మూర్తి పెళ్ళికి తన ఇష్టం తెలియజేసాడు. అబ్బాయి మనసుని ఊహాలోకంలోకి లాగ్గున్న తరువాత "ఒరేయ్, ఇక నీకు సైకిలు, వాచీ కొనే బాధ్యత


TELEGRAMS

ఎలా తీర్చుకోవడమో నాకు తెలియదు!" అని నిష్కపటంగా చెప్పేసారు; వాడూ ఆక్షేపించలేదు.

ఆ తరువాత అతను చురుగ్గా చేసిన పని - తన భార్యని కూడా పెళ్లి ఆలోచనలలో చేర్చుకున్నారు. పెళ్ళికూతురుకి చీర ఆవిడే నిర్ణయించాలన్నారు. "'మన అబ్బాయి పెళ్ళికొడుకు!' అనే ధోరణి మనం చూపించకూడదు!" అని అతని వాదం; అది సఫలమవుతుందని అతనికి ఆనందం. "అందులో నీకూ వాటా ఉంది!" అని నాగలక్ష్మిని బుజ్జగించారు.

అలాంటి మనిషిలోనే ఇప్పుడు ఈ పీకులాట కనిపిస్తోంది! 'స్వచ్ఛందంగా మనమే పెళ్ళికి వాళ్ళ కూతురుని అడిగామని వియ్యంకులు మనల్ని చులకనగా చూస్తున్నారు!' అని అతనికి మనసులో ఆరాటం.

నాగలక్ష్మికి ఈ విషయంలో తృప్తిగానే ఉంది; అతని కొత్త పద్ధతి ఆవిడకి నచ్చింది.

కాని వాళ్ల అబ్బాయి మూర్తి ఎందుకు దీపావళి ముచ్చటలు, హోదాలు వదులుకోవాలి? అదే ఆవిడకి బాధగా ఉంది. అది భర్తకీ తెలుసుకదా?

పెళ్ళవగానే అతనేకదా "హేమాని పిలిచి మాటాడవేం?" అని మూర్తిని ప్రోత్సాహించారు? వాడికి బడియం అని తెలియగానే "సరేలే, నువ్వు మాటాడవద్దు, కనీసం, ఒక ఉత్తరం రాయవచ్చుగా?" అని హేమా చెవులకి అందినట్టు చెప్పి నవ్వారు. "మన ఇంట్లో పడుచు దంపతులని చూస్తే నాకు మజాగా ఉంది!" అని మురిసిపోయారు. మూర్తి ఉద్యోగంలో చేరడానికి బయలుదేరినప్పుడు "అక్కడ నీ భార్యకి ఉత్తరం రాస్తూ ఉండు, మాకూ ఇక్కడ రాయి" అని అతను అన్నారుగా? "చురుకుగా ఒక ఇల్లు చూడు, త్వరలో కాపురం ఆరంభించు!" అని పదే పదే ఇప్పుడుకూడా వాడికి అతను రాస్తున్నారు . . .

గభీమని నాగలక్ష్మి అంతరాత్మలో ఒక మార్పు; తన కొడుకూ, కోడలు గురించి, తనకున్న అత్తగారు అనే హోదాగురించి ఆవిడ ఉప్పొంగిపోయింది. 'ఇప్పుడు మూర్తి అత్తగారింటికి వెళ్ళకపోతేనేం? ఇల్లు దొరికితే వాడి పెళ్ళాం వచ్చేస్తుందిగా?' అని కొడుకుమీద ఆవిడకి సానుభూతి కలిగింది.

దీపావళికి ఇంకా మూడురోజులే ఉన్నాయి. నాగలక్ష్మి మనసులో ఎన్నో ఆలోచనలు; అక్కడ మూర్తి మనసు మెత్తబడిందేమో అని దాక్షిణ్యం.

ఆవిడ భర్తకి చెప్పింది: “మూర్తి దీపావళికి తప్పక వెళ్ళాలి; లేకపోతే వాడికి చెయ్యవలసిన లాంఛనాలగురించి వియ్యంకులు పట్టించుకోరు!”

“అవన్నీ వాడికి సూటిగా పంపించేయాలని నేను వియ్యంకులకి రాసేసాను!” అన్నారు దొరస్వామి.

“అంటే ఆఖరికి వాడు వెళ్ళడానికి మీరు మీ అనుమతి ఇవ్వలేదన్నమాట! మీరుగాని ఆ శుభలేఖ వచ్చినవెంటనే వాడిని వెళ్ళమని రాసివుంటే మూర్తి ఈ నాలుగురోజులూ మిమ్మల్ని పొగడుతూ ఉంటాడు!” అని అతనికి వినబడనట్టు నాగలక్ష్మి గుసగుసలాడింది.

అతనూ ఆవిడ మాటలు వినీ వినిపించకున్నట్టు నవ్వేసి ఊరుకున్నారు.

** ** **

అవును, నిజం! నాన్నగారి ఉత్తరంగాని వచ్చివుంటే మూర్తి అతన్ని ఇప్పుడు పొగడుతూంటాడు. కాని అది రాలేదే? ఆ రాని ఉత్తరంకోసం వాడు తపించిపోయాడు.

వాడికి ఆ శుభలేఖ అందినరోజే నాన్నగారికీ ఆహ్వాన లేఖ వెళ్ళివుంటుంది; అది మూర్తికి తెలుసు, అది హేమా అతనికి తెలియజేసింది. అది చూసి నాన్నగారు “నువ్వు ఒక వారం ముందే వెళ్ళనక్కరలేదు. పండుగకి ఒక రోజుముందు వెళ్తే చాలు!” అని సలహా, అనుమతి ఇస్తారని మూర్తి ఎదురుచూసాడు.

ఆ ఉత్తరంకోసం ఇక కాచుకోవలసిందేనా? అంటే రోజంతా తను నిరాశలో గడపవలసిందేనా? ఈ ఉత్తరం గురించి తను బాధపడుతున్నట్టు అతని స్నేహితులకి ఎందుకు తెలియాలి? అందువలనే మూర్తి ప్రొద్దునే ఇంటినుంచి బయలుదేరి వెళ్ళిపోయాడు; ఒక గంట తరువాత తన జాగాకి వచ్చి చూసాడు; ఉత్తరం రాలేదు.

అక్కడ కొంచెం దూరంలో కిటికీ పక్కనే వున్న అద్దంని చూస్తూ అతని స్నేహితుడు మణి తల దువ్వుకుంటున్నాడు.

“మణి, నీకివాళ చెక్ వచ్చిందా? ఇక షాప్పింగ్ కి వెళ్తావా?” అని ఆడిగాడు.

మణికి మూర్తి ప్రశ్నలోని గూఢార్థం తెలియదా?

“రాలేదే? . . . ఐనా కూడా నేను షాప్పింగ్ చెయ్యాలనుకుంటున్నాను . . . ”

"అంటే చెక్ ఇంకా రాలేదన్న మాట!" అని మూర్తి మళ్ళీ ఆతురతతో అడిగాడు.

"లేదు . . . కాని మనకి రావలసిన జీతం వచ్చేసిందిగా? నాకేమో నా మామగారి చెక్ పుచ్చుకోవాలని ఆశ . . . నాకు పెళ్ళయి ఇది మూడవ దీపావళి![1] నీకిది మొదటి దీపావళి పండుగ, అవునా?"

"చూడు . . . ఇంకా కొంచెం సేపట్లో చెక్ రావొచ్చు . . . " అన్నాడు మూర్తి.

"ఇక మరెప్పుడు రావడం? పోస్టుమెన్ వచ్చి చాలా సేపయిందే? నాకు రెండు ఉత్తరాలు వచ్చాయి . . . "

మూర్తి మొహం వెలుతురులో మతాబులాగ మాసిపోయింది. "అలాగా? పోస్టుమెవ్ వచ్చేసాడా?" అని తడబాటు పడ్డాడు. ఇంతకుముందు స్నేహితుని మాటల్లో పొంచివున్న గూఢార్థం తెలియనట్టు మణి నటించాడు. ఇప్పుడేమో, నిష్కపటంగా, టపాకీ పేలుతున్నట్టు మాటాడాడు.

"అదేంటో, నాకంతా వింతగా ఉంది. నా స్నేహితుడొకడు దీపావళికి తన అత్తగారింటికి వెళ్ళడం గురించి ఒక కితాబు రాసాడు . . . ఇక్కడ నా కళ్ళ ముందు నీమొహం బాగా వాడిపోయిందే . . "

మూర్తి జోక్యం చేసుకున్నాడు: "మణి, అలాగేంకాదు . . . నాకేం బాధా లేదు. మామూలుగా ఇలంటి విషయాలలో మా నాన్నగారు కలుపుకోరు, మరి అతనే ఇలా అన్నారంటే అందులో న్యాయం ఉండాలి, అవునా?

హృదయంలో విశాలభావనలున్న తన తండ్రి, ఇటువంటి ఘట్టంలో, గభీమని ఎందుకు వెనకాడుతున్నారు? అదే మూర్తి మనసుకి బాధగా ఉంది. మణి అది గ్రహించాడు.

మణి నవ్వుతూ, ఎగతాళిగా మాటాడాడు: "మీ న్నానగారికి నీ అత్తమామల లాంఛనాలు చాలదేమో? నీకూ భయం, మోమాటం అని అతనికనిపించేదేమో, ఎవరికి తెలుసు?"

మూర్తికి నాన్నగారిమీద పట్టరాని కోపం వచ్చింది; మణి దృష్టిలోనూ అతను చిన్నబోయారు. ఎందుకిలా ఐంది?

మణికి మూర్తిని చూసి జాలి కలిగింది.

---

[1] తమిళులకి దీపావళి అల్లుళ్ళ పండుగ

"మూర్తి, నాన్నగారికి ఒక కార్డు రాయి."

"ఏమని రాయమంటావ్?"

"'రేపో, ఎల్లుండో, నేను అత్తగారింటికి వెళ్తున్నాను' అని రాయి."

"అయ్యో, వద్దు! . . . అతని జవాబు రావొద్దా?"

"అదేం రావొద్దు . . . నీకూ, నీ Mrs. కి మధ్య అతనెందికు?"

"కారణం లేకుండా నాన్నగారు అలాగ రాయరు."

"నాకు తెలుసు. కానీ, నీకు వెళ్ళాలని ఉంది. అవునా?"

"హూహూం . . . అలాగేం లేదు."

"అవన్నీ ఉత్తిమాటలు, నాకు తెలుసు . . . నువ్వు వెళ్ళడానికి రెడీ అవ్వు!"

"నాన్నగారు . . ." అని మూర్తి మళ్ళీ అనగానే మణికి పట్టరాని కోపం వచ్చేసింది.

"సరేలే, నీ ఇష్టం . . . నువ్వు ఎది రాసినా నాకేం పోయింది? నేను Post Office వెళ్ళాలి," అని మణి బయలుదేరాడు.

'అయ్యో, మణికి కోపం వచ్చేసింది! తను మరేం అనక ఊరుకుంటే కోపం ఇంకా తీవ్రమౌతుందేమో?'

"Post Office కా? బజారుకని అన్నావుగా?"

మణి ఆశ్చర్యంతో తిరిగిచూసాడు.

"ఓ, అవును! బజారుకని చెప్పానా! కాని ముందు Post Office కి వెళ్ళాలి!" అని నవ్వుతూ అన్నాడు. తరువాత స్వరం కొంచెం తగ్గించి " మూర్తి, నువ్వొక పని చెయ్! అత్తగారింటికి వెళ్ళకపోతే మీ ఇంటికి వెళ్ళు, నీ అమ్మా, నాన్నగారుతో దీపావళి పండుగకి ఉండవచ్చు . . . నేనూ అత్తగారింటికే వెళ్తాను . . . ఇది నాకు మూడో దీపావళ పండగ . . . నా భార్యా, పిల్లలతో అన్ని ముచ్చటలూ . . . "

"ఓ, అలాగా, నువ్వైనా ఇక్కడ ఉంటావనుకున్నాను!" అని మూర్తి లాగాడు.

మరేం ఎక్కువగా మాట్లాడడానికి వాడికి ఇష్టం లేదు. తన మనోవ్యధ మణికి ఎందుకు తెలియాలి? వాడు అత్తగారింటికి వెళ్ళకూడదని అనడానికి తనకేం హక్కు ఉంది?

మణి నవ్వేసాడు. "సరేలే, నీకు తెలిసిపోయిందన్నమాట . . . నేను Post Office కే వెళ్తున్నాను . . . "

“ఓ అలాగా?”

మణి మళ్ళీ నవ్వాడు. “మూర్తి, నువ్వూ మీ నాన్నగారికి ఒక టెలిగ్రాం పంపించేయ్!”

“ఏమని?”

“‘నేను అక్కడకి వస్తున్నాను!’ అని.”

“సరే, కాని టెలిగ్రాం ఎందుకు? ఇవాళ ఉత్తరం రాసానంటే రేపే వాళ్ళకి అందుతుంది . . . నేనూ రేపు బయలుదేరుతాను . . . ”

“వద్దు! టెలిగ్రాం ఇచ్చేయ్ . . . ఇవాళే బయలుదేరు . . . మీ ఇంటికి ఎప్పుడు కావాలన్నా నువ్వు వెళ్ళవచ్చు . . . ”

“సరే . . . టెలిగ్రాం పంపుతాను!” అని మూర్తి ఒప్పుకున్నాడు.

“మూర్తి, నేను Post Office వెళ్తున్నానుగా? నీ పేరులో మీ నాన్నగారికి టెలిగ్రాం పంపించేస్తాను. టెలిగ్రాంలో నీ సంతకం మీ నాన్నగారికి కనిపించదు. అది నీకు తెలుసుకదా?”

“అది నాకు తెసుసు. నాకు బదులు నువ్వు టెలిగ్రాం పంపుతే నాకేం ఆక్షేపణ లేదులే! ఇదిగో టెలిగ్రాంకి డబ్బు . . . ‘నాకు చాలా రోజులు సెలవులున్నాయి, అక్కడకి వస్తున్నాను’ అని రాయి . . . నీకు మా నాన్నగారి అడ్రసు తెలుసుకదూ?”

“బాగా తెలుసు, అతని అడ్రసు తెలుసు, మీ ఆవిడ అడ్రసు . . . తప్పు, తప్పు, నీ మామగారి అడ్రసూ తెలుసు . . . ఇన్ని సంవత్సరాలు నీతో నాకు పరిచయం ఉంది, ఇదికూడా తెలియకపోతే మరేం లాభం! టెలిగ్రాంకి ఏం ఖర్చు! నా దగ్గర డబ్బు ఉందిలే . . . ”

మణి వెళ్ళిపోయాడు. అర్ధగంటముందు మూర్తిని పీడించిన శ్రమ ఇప్పుడు లేదు; వాడి మనసులో ఒక ప్రార్ధన, నమ్మకం, ఒక స్పష్టత, చోటుచేసుకున్నాయి.

నాన్నగారు టెలిగ్రాం చదవనీ! ‘అక్కడకి వస్తున్నాను, నాకు చాలా సెలవురోజులున్నాయి!’ అనే వాక్యం చదివిన తరువాత తనకి ఒంటరిగా పండుగ కొనియాడడానికి ఇష్టం లేదని అతనికి బోధపడుతుంది!

‘సెలవులుంటే నువ్వు అక్కడికే వెళ్ళు!’ అని నాన్నగారు అనుమతి ఇవ్వాలి - అదే మూర్తి ప్రార్ధన.

అనుమతి టెలిగ్రాంలో వస్తే తను ఇవాళే బయలుదేరవచ్చు. రేపుగాని ఉత్తరం వస్తే, రేపు వెళ్ళవచ్చు. వాడి ప్రేమ హృదయంలో ఇవే కల్పనలు.

'అనుమతి తప్పకుండా వచ్చేస్తుంది. తన టెలిగ్రాం చదివి నాన్నగారికి జాలి కలుగుతుంది. అతని విశాల భావనలు నాకు దోహదం చేస్తాయి,' అని మూర్తికి గాఢ నమ్మకం.

తను చేసినది ఒక కొంటె పని అని గుర్తు చేసుకొని మూర్తి ఒక చిరునవ్వు నవ్వాడు.

** ** **

"టెలిగ్రాంలు పంపించేసాను!" అని అంటూ మణి తిరిగివచ్చాడు.

"టెలిగ్రాంలా? ఎవరికి? ఎన్ని?"

"రెండు. ఒకటి మీ నాన్నగారికి, ఇంకోకటి మామగారికి!" అని అంటూ మణి నవ్వాడు.

"ఓ! . . . నీ ప్రయాణం రేపా?"

"అవును, నువ్వు ఈ రాత్రి, అవునా?"

"అవును."

"సెలవులకి రాసి ఇచ్చేయ్!"

"ఇవాళే రాసి ఇచ్చేయమంటావా?"

"తప్పకుండా!. . . ఇచ్చేయ్!"

కొంతసేపు ఎవేవో మాటాడుకొని ఇద్దరూ తమ తమ ఆఫీసులకి వెళ్ళారు.

కాని అవాళ మధ్యాహ్నం, మూర్తి తల్లిదండ్రులు ఈ ఇద్దరు మిత్రులని కలుపుకొని తమకుతామే మాటాడుకున్నారు.

'టెలిగ్రాం' అన మాట వినగానే అదిరిపడిన ఆ దంపతులు, దాన్ని చదివిన తురువా ఇంకా తీవ్రంగా ఆయాసపడ్డారు.

"సెలవులు చాలా ఉన్నాయి. నేనక్కడికి వెళ్తున్నాను" అని మూర్తి సందేశం.

దొరస్వామి నిజంగానే నిర్ఘాంతబోయారు.

"సరే, మన అబ్బాయి మనసు తెలిసిపోయింది!" అని అతను ఎత్తిపొడిచారు.

“మీ మనసు మారిందికదా, వాడు మనసూ మారకూడదా? మారితే అదేం పెద్ద పొరబాటా?ఈ ఇంటిలో నేనే అరుదైన మనిషి!” అని కోపం, విసుగుతో, నాగలక్ష్మి చెప్పింది.

“ఆ మణి ఉన్నాడే - చాలా రోజులుగా వాడు మన మూర్తికి స్నేహితుడు; వాడే ఈ ఆటలకి కారణమేమో?” అని దొరస్వామి చిరచిరలాడారు.

“నాకూ అలాగే అనిపిస్తోంది. ఆ రోజుల్లో ‘సైకిలూ,వాచీ కావాలని అడుగు!’ అని వాడే మూర్తిని ప్రేరేపించాడనుకుంటాను” అని అతని భార్య కూడా మండిపడింది.

కొంతసేపు ఇలా కోపించుకున్న తరువాత దంపతులు అలసిపోయారు.

“సరే, మీరు వాడికి ఏమిటి రాయబోతున్నారు?” అని నాగలక్ష్మి అడిగింది.

“క్లుప్తంగా ‘నీకెది ఇష్టమో అలాగే చెయ్!’ అని reply telegram ఇవ్వాలనుకుంటున్నాను.”

“Telegram కి మారుమాట ఇంకొక telegram అన్నమాట!”

“అవును, నా వార్తా, మారుమాటా - రెండూ ఈ telegram చెప్తుంది.”

“టెలిగ్రాం ఎందుకండీ? అదీ మనం ఎదురుచూడని ఖర్చు . . . ”

“అలాగేం కాదు, నేను ఎదురుచూసిన ఖర్చే! నేనే సాయంకాలం ఒక టెలిగ్రాం ఇవ్వాలని అనుకుంటున్నాను.”

“ఎందుకు? ఎవరికి?”

“అవునులే, అవన్నీ నీకు చెప్పితీరాలా ఏమిటి? చెప్తే ఏం లాభం?”

మీకెందుకు కోపం? అబ్బాయిమీద కోపం అంటే నాపైన తిరగబడుతున్నారే?”

“అవునులే . . . ”

దొరస్వామి కోపంతోనే అవాళ సాయంకాలం వెళ్ళి, తన కోపమంతా ఒక వాక్యంలో టెలిగ్రాంలో తెలియజేసి ఇంటికి తిరిగి వచ్చారు.

ఆ టెలిగ్రాం తన గమ్యం సగం దూరం చేరేముందే ఇద్దరు మిత్రులు తమ తమ ఆఫీసులనుంచి ఇంటికి తిరిగి వచ్చేసారు.

“మూర్తి, నువ్వు ఇవాళ రాత్రి వెళ్తున్నావా?” అని మణి అడిగాడు.

“అదే ఆలోచిస్తున్నాను, ఇవాళా లేక రేపా అని. సెలవులు దొరికాయి . . . ” అని మూర్తి లాగాడు.

నాన్నగారి అనుమతి ఇంకా రాలేదు, ‘రేపు రావొచ్చు!’ అని మూర్తి నమ్మకం.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. నేను రేపు వెళ్ళను, ఎల్లుండి వెళ్తాను. నువ్వా రేపు సాయంకాలం వెళ్ళు!" అన్నాడు మణి.

"సరే!" అని మూర్తి వెంటనే ఒప్పుకున్నాడు; 'మణి మనసులో ఏముంది?' అని ఆలోచించినా, దానిగురించి ఏమీ అడగలేదు.

మూర్తి తన సలహాలతో ఏకీభవించాడని మణికి చాలా సంతోషం. "నేను చెప్తే నువ్వు వింటావులే!" అని మూర్తి వీపుని తట్టాడు; మూర్తి చిరునవ్వు నవ్వాడు.

ఇద్దరు మిత్రులూ బాగా ఆతురతతో ఉన్నారు. రాత్రి ఏడుగంటలకి టెలిగ్రాం వచ్చింది. మూర్తి పరుగెత్తుకొని వెళ్ళి దాన్ని అందుకున్నాడు. మణి ఊపిరి పట్టుకొని నిల్చున్నాడు; టెలిగ్రాంలో ఏముందని తనే ముందు చూడాలని వాడికి ఆకాంక్ష. తనుగాని అడిగివుంటే మూర్తి తప్పక ఇచ్చివుంటాడు. కాని మణికి ధైర్యం లేదు.

టెలిగ్రాం చదవకానే మూర్తి నుదుటలో మడతలు కనిపించాయి. 'దేవుడా, అశుభ వార్త కాదుకదా?" అని మణికి భయం కలిగింది. పరుగెత్తుకొని వెళ్ళి మణి టెలిగ్రా అందుకున్నాడు. అది చదివి సంతోషించాడు.

"నీకెది ఇష్టమో, అలాగే చెయ్!" - ఇదే అందులోని సందేశం.

"మూర్తి, నువ్వెందుకురా అలాగున్నావ్? ఇక బయలుదేరు - మామగారు ఊరుకి! నేను ఎదురుచూసినది ఇదే!" అని మణి ఉత్సాహంతో అన్నాడు.

"నేనూ అదే ఎదురు చూసాను?" అన్నాడు మూర్తి.

"అలాగా? నువ్వుకూడానా?"

"అవును. 'సెలవులుంటే అక్కడకి వెళ్ళు!' అని అతను చెప్తారనుకున్నాను. కాని అతను కోపంతో రాసారనిపిస్తోంది."

"ఓ, అలాగా?" అని మణి నవ్వాడు.

"ఆఖరికి, అతను నీ ఇష్టంకే వదిలేసారు. నీకు అత్తవారింటికి వెళ్ళాలని ఉందనే నమ్మకంతో 'ఇక్కడికి రా!' అని చెప్పకుండా దానికి బదులు ఇలా రాసారు."

"అవును, నిజం . . . కాని అతను కోపంతో రాసినట్టుందే? . . . సూటిగా చెప్పరేం?"

"కోపం, గీపం ఏదీ లేదు! . . . నా మాట విను, టెలిగ్రాం చదివితే అలాగే అనిపిస్తుంది . . . నువ్వు ప్రయాణంకి రెడీ అవ్వు . . . "

మూర్తికి ఆ మాటలు విని ఊరట కలిగింది. గోడమీదున్న గడియారం చూసాడు.

"ఇవాళ రాత్రి బయలుదేరు!" అని మణి ఆజ్ఞ వినిపించింది.

"రేపే వెళ్తాను . . . ఇవాళ టైం లేదు."

"బాగుందోయ్, టైం లేకపోవడమేమిటి? ఇంకా రెండు గంటలు టైముంది! అవాళ shaving వద్దు, రేపు చేసుకోవచ్చు! ఇవాళ రాత్రి నీ గడ్డం పెరిగిపోతుంది, అవునా? . . . అవన్నీ ఇప్పుడు వద్దు! అందుకేగా నేనూ రేపు పొద్దున్నే వెళ్తున్నాను?"

"ఓ, అలాగా? నేనూ అలాగే చేస్తాను . . . "

మూర్తి తన మొహంలో కనిపించే సంతోషం మణి చూడవద్దని తల వంచుకున్నాడు. కాని అతను తలవంచిన ధోరణి చూస్తే మూర్తికూడా మణిలాగే ఏమీ తెలియని అమాయకుడుగా కనిపించాడు.

మూర్తి ప్రయాణంకని మూటాముల్లెలతో రైలు ఎక్కినప్పుడు మణికి తన కృతజ్ఞత తెలియజేసి, నిష్కపటంగా మాటాడాడు.

"మణి, ఈ నా ప్రయాణంకి నువ్వే కారణం. నువ్వు టెలిగ్రాం పంపించిన తరువాతే, ఈ మంచి ఘటనలన్నీ ఆరంభమయ్యాయి. ఇక నేను అనుభవించబోయే ముచ్చటలన్నీ నీవలనే!" అని పొంగివస్తున్న తన ఆవేశంని అణచుకొని మూర్తి మాటాడాడు.

అదే సమయం తన తల్లిదండ్రులు కలవరపడిపోయారని మూర్తికి తెలియదు.

వాళ్ళ కలతకి కారణం అబ్బాయిమీదున్న కోపం కాదు.

'హేమాకి జ్వరంగా ఉంది. మూర్తిని పంపిస్తారా?" అని వియ్యంకుల దగ్గరనుంచి వాళ్ళకి ఆ రాత్రి తొమ్మిది గంటలకి ఒక టెలిగ్రాం వచ్చింది.

"మూర్తికి ఈ టెలిగ్రాం మధ్యాహ్నమే అందివుంటుంది. అందుకే వాడు తను అక్కడికి వెళ్తున్నట్టు మనకి వార్త పంపించాడు. మంచి వేళ, 'నువ్వు వెళ్ళవద్దు!' అని నేను అనలేదు!" అన్నారు దొరస్వామి.

"వాడు ఇవాళే బయలుదేరి వెళ్ళివుంటాడు. మనమూ వెళ్దామా?" అని అడిగింది నాగలక్ష్మి.

"వద్దు, రేపు చూద్దాం!" అన్నారు అతను. 'నేను సాయంకాలం పంపించాలనుకున్న టెలిగ్రాం . . . అదే సమయంలో ఈ టెలిగ్రాం పంపించడం జరిగింది . . . ' అని అతను ఆలోచించారు - కాని నాగలక్ష్మిలాగ కాదు.

** ** **

'ఇదిగో, దాని ఊరు వచ్చేసింది!' అని తొందర తొందరగా మూర్తి రైలునుంచి దిగాడు. రైలు స్టేషన్ లో ఎవరూ కనిపించలేదు. మణికి టెలిగ్రాం ఇవ్వమని చెప్పాడుగా, అది అందలేదేమో?

ఎలాగో మూర్తి ఇల్లు చేరుకున్నాడు. ఆ తరువాత మెల్లగా "మీకు నా టెలిగ్రాం అందలేదా?" అని మామగారిని అడిగాడు.

"హూం, వచ్చింది . . . ఇదేనా?"

ఐతే, మరెందుకు ఎవరూ స్టేషన్కి రాలేదు? అమాయకుడు మూర్తికి అల్లుడనే ధోరణిలో పట్టరాని కోపం వచ్చేసింది. కాని టెలిగ్రాం చూసి నిర్ఘాంతబోయాడు. అందులో 'Hema sick, send message to Doraisamy - From a friend' అని ఉంది.

"ఇదేంటి? ఇదా మీకు వచ్చింది?"

"అవును. ఇది చూసి నిన్న మధ్యాహ్నం ఒక గంటవరకూ మాకేం అర్థం కాలేదు."

"నిన్న మధ్యాహ్నమా?"

"అవును."

సంగతేమిటో మూర్తికి ఒకలాగ బోధపడింది; టెలిగ్రాంని ఇంకొకసారి బాగా చూసాడు. అందులో కనిపించినది మణి సంతకం అని ఎలా నిర్ణయించడం?

"అల్లుడుగారూ, మీరే ఇది పంపించారా? లేకపోతే నిజంగానే మీ స్నేహితుడెవడైనా . . . ?" అని మామగారు లాగారు.

'దేవుడా, ఎంత అవమానం! అతనికీ ఆ అనుమానం వచ్చేసింది!'అని మూర్తికి బెంగ కలిగింది.

"ఇది నా స్నేహితుడు మణి చేసిన కుట్ర. వాడే నిన్న టెలిగ్రాం ఇవ్వడానికి Post Office వెళ్ళాడు . . . "

"అదేంటో . . . నాకిది చూసి ఏమీ బోధపడలేదు! . . . కాని అది మీరే పంపించారనే ఆలోచనతో "Hema Lovesick!" అని మీ నాన్నగారికి టెలిగ్రాం పంపాను; అది అతని చెయికి నిన్న రాత్రి చేరివుంటుంది," అని చెప్పి మామగారు నవ్వారు.

“ఓ!”అని మూర్తి కొంచెం బిడియంతో నవ్వుకున్నాడు; కాని మనసులో బెంగ.

“నాకు కొంచెం walking వెళ్ళాలని ఉంది,” అని చెప్పి మూర్తి Post Office చేరుకున్నాడు.

“ఇక్కడకి క్షేమంగా వచ్చిచేరాను. అందరూ కులాసాగా ఉన్నారు,” అని నాన్నగారికి టెలిగ్రాం పంపాడు.

కోడలుకి అస్వస్థత అని బాధపడి, అగత్యం లేకుండా వాళ్ళెందుకు రావాలి?

తరువాత భార్య హేమాతో మాటాడినప్పుడు మూర్తి తన ప్రేమానురాగాలు ఆమెకు ధారపోసాడు. కాని ఇదికూడా చెప్పాడు.

“ఆషాడ మాసంలో నాకు మా సంఘం నేతలతో చురుగుగా పనివుంటుందనీ, పండుగకి నేను మీ ఇంటికి రావడం గురించి నువ్వే ఆక్షేపించావని మీ నాన్నగారు నాకు చెప్పారు. అందువలనే ఈ చిక్కులన్నీ, తెలుసా? అందుకే నాన్నగారికి కోపం వచ్చేసింది!” అన్నాడు మూర్తి.

“అవును, అది నా పొరబాటే! కాని నిజం చెప్పాలంటే ఆ సంఘం నేతల సాహసంవలనే ఈ చిక్కులు ఆరంభమయ్యాయి! మరి, ఇప్పుడేమో మీకు ఆ సంఘం నేతలతో, సహకారులతో పొత్తు లేదే? ఆ రోజుల్లో నాకివన్నీ తెలియవుగా? అది నేను తెలియక చేసిన పొరబాటు!” అని హేమ నవ్వింది.

ఆమె సమాధానం మూర్తికి బాగా నచ్చింది.

“ఈ కారణంగాని నాన్నగారికి తెలిసిందనుకో - అతని కోపం పోతుంది, ఎందుకంటే . . . .” అని అంటూ మూర్తి జంకాడు.

“నాకు తెలుసు” అంది హేమ. ఆ రోజుల్లో మూర్తి కొంటెతనం - ముఖ్యంగా తండ్రిని అతను ఎదిరించిన తరువాత - వీళ్ళ పెళ్ళి జరిగింది. ఇప్పుడోమో మూర్తికున్న పిరికితనం చూసి స్నేహితుడు మణికి జాలి కలిగింది. అదే వీళ్ళు కలుసుకోడానికి కారణమైంది.

మూర్తిని తలచుకొని అతవి తల్లిదండ్రులూ సంతోషించారు.

మూర్తి టెలిగ్రాం చదివి దొరస్వామి భార్యని పిలిచి చెప్పారు. “నీకేం భయం వద్దు! అందరూ కులాసాగే ఉన్నారు . . . నా మనసుకి మాత్రం వియ్యంకులవారి టెలిగ్రాంలో ఏదో టక్కు ఉందని అనిపించింది!” అన్నారు.

"ఓ, అలాగా?" అని నాగలక్ష్మి విస్తుబోయింది. "నాకీ టక్కులూ, జిత్తులూ, ఏవీ చెలియవుగా?" అని ఆవిడ ఒక నిట్టూర్పు వదిలింది.

అవును. దొరస్వామి తను చమత్కారంగా అన్ని పనులూ చేసానని సంతోషించారు; టెలిగ్రాం పంపారు, అతని భార్యకి దీపావళికి వెళ్ళాలని ఉంది, కాని 'కొడుకు మాత్రం వెళ్ళనీ!' అని అతని పథకం. మూర్తిని కొంచెం విసిగించిన తరువాతే వాడికి వెళ్ళమని ఆఖరికి టెలిగ్రాంలో అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. కాని అల్లరి మణి అతని పథకం పడగొట్టాడు!

********

**(మూలం ప్రచురణ: స్వదేశమిత్రన్, అక్టోబర్, 18, 1949)**

# ఆదర్శం నెరవేరింది!

ఉల్లాసం, ఆనందం, యౌవనం మిళితమైన ఆ వాతావారణంలో  అందచందాలు అధికారం చెలాయించాయి. అది చూసి రతీ మన్మధులు ఒకరితో ఒకరు పోటీపడుతున్నట్టు వెనకాడారు; తరువాత కొంచెం తొంగి చూసి, శ్రద్ధాంజలి చేసారు; అక్కడనుంచి జారుకోడానికి  ఇష్టం లేక తమ ప్రభావితం అక్కడే స్థిరంగా నాటేసారు.

అది ఒక కళాశాల విభాగం; అక్కడ ఒక తేనేటి విందు జరుగుతోంది.

అఖిలా వంటి ఉత్సాహ ప్రియులు, రాధై వంటి అందగత్తెలు, రామనాధన్ లాంటి యౌవన దశలో ఉన్న విద్యార్ధులు  అక్కడ గుమిగూడివున్నారు. విద్యార్ధులలో అధిక పక్షంవారు ఉత్సాహంతో, చురుకుగా చిరుతీళ్ళు సేవించుతూంటే, ఇతరులు తమాషాగా ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు; తేనేటి విందు నిమ్మళంగా సాగుతోంది.

చిరునవ్వు నవ్వుతూ ఒక పళ్ళెంలోనుంచి  అతిథులకి కాఫీ అందిస్తున్న  అఖిలాని రాధై వింతగా చూసింది. తుమ్మెదలాగ, చురుకుగా కనిపించే అఖిలా రాధైకి అన్యోన్య స్నేహితురాలు, కాని ఇద్దరిలోనూ వేరేవేరే మనోభావాలు.  అఖిలా రాధైని గొప్పగా మించిన అందగత్తె కాదు. ఇద్దరిలో రాధైయే రూపవతి. కాని విద్యార్ధులలో చాలా మందికి అఖిలా అంటే చాలా ప్రేమ, మర్యాద. అందుకు కారణం అఖిలా సహజంగా - బిడియం లేకుండా - అందరితోనూ సరదాగా, ముచ్చటగా, మెలుగుతుంది, మాటాడుతుంది. సులభంగా అందరినీ ఆకర్షించే వాలకం ఆమెకి ఉంది. కాలేజీ కార్యక్రమాల్లో  పాల్గొనడానికి తనే ముందడుగు వేసి సిద్ధంగా నిలబడుతుంది. కొందరు ఆమె చేష్టలు చూసి నవ్వుతారు, ఎగతాళి చేస్తారు కూడా.

కాని అఖిలా అవన్నీ పట్టించుకోదు. 'సరే, ఇతరులకి నాగురించి అసూయ అంటే అది నాకు గొప్పే!' అని గర్వపడుతున్నట్టు కనిపిస్తుంది ఆమె ధోరణి.

కాని రాధై జంకుకునే మనిషి. కొంచెం సేపు ముందు అఖిల "రాధై, నువ్వు వస్తావా, మనమిద్దరం కలిసి serve చేద్దాం?" అని రాధైని పిలిచినప్పుడు రాధై సమ్మతించలేదు. "నాకు భయంగా ఉంది. ఎక్కడైనా పళ్ళెం, గిన్నెలు పడిపోతే

ఎలాగ?" అనే నెపంతో రానని చెప్పేసింది. కాని ఏ పనీ చెయ్యకుండా టిఫన్ చెయ్యడానికీ రాధైకి సిగ్గుగా ఉంది. ఆమె పడుతున్న ఇబ్బంది చూసి తనలో నవ్వుకుంటున్న రామనాధన్ మొహం చూసి రాధై వేదన ఇంకా ఎక్కువైంది. అఖిలా లాగే రామనాధన్ కూడా ఆ విందులో పనితొందరగా కనిపించాడు.

అతనికేం అనిపించిందోగాని రామనాధన్ "అఖిలా, నీ స్నేహితురాలు నువ్వు లేకుండా టిఫను చెయ్యదు కాబోలు. నువ్వు ఆమెతో వెళ్లు!" అని ఆమెని ప్రేరేపించి రాధై దిశలో తన కళ్ళని మళ్ళించాడు.

"సరే, తప్పకుండా . . . నీకు రాధై టిఫను చెయ్యకపోవడం బాధగా ఉందా, లేక నా గురించి బాధగా ఉందా?" అని తనలో నవ్వుకుంటూ అఖిలా రాధై పక్కన వచ్చి కూర్చుంది. ఇంతలో మరికొందరు విద్యార్థులు టిఫను ముగించుకొని ఇతరులకి వడ్డించడానికి సిద్ధమయ్యారు. రామనాధన్, వెనకబడిన మరికొందరు టిఫన్ కి కూర్చున్నారు. రామనాధన్ అఖిలా, రాధై ఉన్న జాగాకి  వెళ్ళాలనుకున్నాడు, కాని వెళ్లలేదు. ఎందుకు? 'రాధైకి మొహమాటంగా ఉంటుందేమో?' అనే ఉద్దేశమే అందుకు కారణం. అఖిలాకి నిరాశ కలిగింది. రామనాధన్ టిఫన్ కోసం తన పక్కన వచ్చి కూర్చుంటాడని ఆమె ఆశించింది; అందుకే ఆమెకి టిఫన్ రుచిగాలేదు.

విందు తరువాత, ఎప్పటిలాగే రాధై, అఖిలా, జతగానే నిష్క్రమించారు; ఇద్దరూ కాలేజీనుంచి ఒక ఫర్లాంగు దూరం నడుచుకొని వచ్చేసారు. రామనాధన్ సైకిలు తొక్కుకుంటూ వచ్చాడు. దగ్గఱే ఉన్న ఒక పార్కుకి రమ్మని వాళ్ళని పిలిచాడు. "రేడియోలో మంచి ప్రోగ్రాం ఉంది. విందాం, రండి!" అన్నాడు.

రాధై జంకింది; అఖిలా సరే అంది.

"అలసట తీరడానికి ఇదొక మంచి పథకం!" అన్నాడు రామనాధన్.

"తేనేటి విందు తరువాత గానం చెవులకి విందుగా ఉంటుంది!" అంది అఖిలా.

రామనాధన్ అఖిలాన్ని చూసి అడిగాడు: "సరే, ఇవాళ విందు గురించి నాకు చెప్పండి,  మీ కడుపు నిండిందా?"

అది విని అఖిలాకి కొంచెం తృప్తి కలిగింది. తను సరిగ్గా టిఫను చెయ్యలేదని రామనాథన్ గ్రహించాడన్న మాట!

'అసలు జరిగినది ఒక సామాన్య తేనేటి విందుకదా!' అని అఖిలా అనలేదు, రాధైకీ అలా అనిపించలేదు! Tea Party అనే ఆంగ్ల పదబంధంకి అనువాదం అంత త్వరగా ఎవరూ గుర్తుపట్టలేదు!

అఖిలా నిర్బంధం వలన రాధై పార్కుకి వెళ్ళింది. రేడియో ప్రోగ్రాం సమాప్తి అవడానికి ఇరవై నిమిషాలే ఉన్నాయి. అందరూ పది నిమిషాలు గానం విన్నారు. గాయకి నాదం గురించి చర్చించుకున్న తరువాత ప్రోగ్రాం ముగిసింది.

రాధై ఒత్తిడి వలన అఖిలా లేచింది. రామనాథన్ ఇంకా కొంచెం సేపు పార్కులో గడపాలనే ఆలోచనతో వాళ్ళతో వెళ్ళలేదు.

కొంచెం దూరం స్నేహితులిద్దరూ నడిచారు. వెనుక వేగంగా వస్తున్న సైకిలు వాళ్ళని చేరుకున్నప్పుడు,  అది కొంచెం ఆగి, ముందుకు సాగింది.

'రామనాథన్ కదూ? అతనికేం తొందర?' అని  స్నేహితులు ఆశ్చర్యపడుతూంటే రామనాథన్ ఒక చీటీ వాళ్ళముందు పారేసి వేగంగా వెళ్ళిపోయాడు.

రాధై అఖిలాన్ని చూసింది; అఖిలా రాధైని చూసింది.

అదేంటి? ఆ చీటీ ఎవరికి?

పరిసరాలు చూసిన తరువాత అఖిలా వొంగింది.

"అదేం వద్దు! . . . రా, మనం వెళ్దాం!" అని రాధై అంది.

"అలాగుంటే అపాయం!" అని అంటూ అఖిలా చీటీని చెయిలో తీసుకుంది.

ఆ చీటీ రామనాథన్ ఎవరికి రాసాడు? అందులో ఎవరి పేరూ లేదు. కనిపించేది రామనాథన్ చేతిరాతే, కాని అతని సంతకం లేదు.

అదొక ప్రేమలేఖ.

"రోజూ మనం ఇంటిలో టిఫన్ తింటూ రేడియో వింటాం; 'ఇవాళ టిఫన్ తరువాత రేడియో విందాం' అనే పార్కుకి వెళ్దామన్నాను' అని రామనాథన్ అన్న మాటలు రాధై గుర్తుచేసుకుంది.

"సరే, ఇవాళ విందు గురించి నాకు చెప్పండి,  మీ కడుపు నిండిందా?" అని రామనాధన్ కొంటెగా అడిగిన ప్రశ్న అఖిలా జ్ఞాపకంలో వచ్చింది.

అవును, ఆ ఉత్తరంలోని సందేశం సర్వసామాన్యంగా కనిపించింది.

'నేను నిన్ను మనసార ప్రేమిస్తున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నిన్నే పెళ్ళి చేసుకోవాలని నా అభిలాష. నీ మనసులో ఏముందో నాకు తెలియాలి. రేపు సాయంకాలం ఐదు గంటలకి నేను  - మీ ఇంటి దగ్గరకి - వస్తాను. నీ జవాబుని ఒక చీటీలో రాసి నాకు విసురు!"

ఇదే రామనాధన్ సందేశం.

"సరే, చూద్దాం, అతను రేపు ఎవరింటికి వస్తున్నాడని చూస్తే తెలిసిపోతుంది" అంది అఖిలా.

'నాకేమో భయంగా ఉంది!' అని రాధై అనాలనుకుంది. కాని ఆ చీటీ అఖిలాకోసమే అనే ఆలోచనతో మరేం అనక ఊరుకుంది. ఇంతకుముందు ఇటువంటి చీటీలు అఖిలాకి తరచుగా రావడం రాధైకి తెలుసు. కాని అఖిలా వాటిని లెక్కచెయ్యకుండా నెమ్మదిగా తోసిపారేయడం చూసి రాధై అఖిలా మానసిక బలంని గొప్పగా పొగిడేది.

రాధై గబగబమని తన ఇంట్లోకి ప్రవేశించినప్పుడు అఖిలా "రాధై, రేపు మనకి కాలేజీ సెలవు. ఏం జరుగుతుంతో శ్రద్ధగాగా  చూడు!" అని గుర్తుచేసింది.

ఆ మరుదినం, పొద్దున్నే, రాధై తన ఇంటిలో ఒక మూల నెట్టుకున్న కిటికీ పక్కన కూర్చుంది. రామనాధన్ ఆమెని చూడలేడు, కాని తను అతని చూడగలిగినట్టు సౌఖ్యంగా అక్కడ కూర్చుంది. రామనాధన్ రాడనే ఆమె పూర్ణ నమ్మకం. ఒక యువతి సహజంగా మగవారితో మెలగగానే వాళ్ళు దాన్ని ప్రేమ అని అపార్థం చేసుకుంటారనే భావన అఖిలా స్నేహం వలన రాధై మనసులో నాటుకుపోయింది. 'అఖిలాని వెతుక్కుంటూనే రామనాధన్ వెళ్తాడు' అని  రాధై నమ్మింది.

'ఐదు గంటలకి ఇంకా ఐదు నిమిషాలే బాకీ!' అని గుర్తుచేసుకొని రాధై కిటికీద్వారా తన చూపుని  వీధిలోకి మళ్ళించింది. రోడు నిర్మాణం కోసం పరచిన ఇసుక కుప్పని తన కొమ్ములతో నొక్కుతున్న ఒక ఆవు కనిపించింది. 'సరేలే, ఈ ఆవు కూడా  ఏదైనా

కొంటెపని చెయ్యాలనే మూడ్ లో ఉందేమో?' అని తనలో తనే నవ్వుకుంటూ తలూపుతూ నడుస్తున్న ఆవుని రాధై చూస్తూవుంది.

'ఆహా . . . అదెవరు? రామనాధన్ ఒక చెయిలో మడుచుకున్న గొడుగుతో మెల్లగా నడిచి వస్తున్నాడే!'

అలాగైతే, ఆ చీటీ? రాధైకి హృదయ స్పందన ఒక క్షణం స్తంబించి, మళ్ళీ త్వరగా ఎక్కువైనట్టనిపించింది; బొమ్మలాగ, కదలకుండా, చూస్తూ నిల్చుంది. రామనాధన్ ఆమె ఇంటి దగ్గరకి తటపటాయించుతూ వచ్చాడు. ఇంటిని తేరిపార చూసాడు. దారిలో పోతున్న ఒక పిల్లవాడిని ఆపి ఏదో అడిగాడు. అతని చూపు మాత్రం స్థిరంగా లేదు. ఆ తరువాత మందంగా నడస్తూ ఇల్లు దాటి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిన తరువాత రాధై కలవరం జాలిగా మారింది:

'రామనాధన్ - మంచివాడు, అందగాడు లాగే కనిపిస్తున్నాడు . . . మరి, నాకూ ఇష్టం అని నేనెందుకు అనకూడదు?'

'పెద్దలతో ఈ పెళ్ళిగురించి మాటాడాలని రామనాధన్ ఉద్దేశమా?'

'అతన్ని పెళ్ళి చేసుకోడానికి నాకిష్టంలేదంటున్నాను - అదేనా నా మనసులోనూ ఉంది? నిజంగానా?'

ఈ ఆలోచనలు రాధైని చిత్రవధ చేసాయి; తన్ను తనే నొచ్చుకుంది. "నాకంటే అఖిలావే నయం . . . నాకెందుకీ చెడ్డ ఆలోచనలు!" అని గింజుకుంది.

అఖిలాతో తను ఏమని చెప్పడం? "అవును, వాడు Romeo లాగ మా ఇంటికి వచ్చాడులే!" అని అంటే బాగుంటుందా?

రాధైకి ఆ ప్రేమలేఖ తనకి రాసినది అనే భావన మింగుడు కాలేదు. అది తన పేరుకి, ప్రతిష్టకీ అపవాదం అనిపించింది. అఖిలాలాగ ఆ చీటీని నిర్లక్ష్యంతో తోసిపారేయడం తనకి అసాధ్యమనిపించింది.

ఆ మరుదినం అఖిలావే రామనాధన్ గురించి రాధైని అడిగింది. "లేదు, రాలేదు!" అని బిడియం లేకుండా అబద్ధమాడిన రాధై అఖిలాన్ని అదే ప్రశ్న అడిగింది. "అవును, వచ్చాడు!" అని క్లుప్తంగా జవాబు చెప్పిన అఖిలా దానిగురించి పూర్తిగా మరిచిపోయినట్టు కనిపించింది. రాధై మనసు మాత్రం తారుమారైంది. నాలుగు

గంటలు, 45 నిమిషాలకి తన ఇల్లు దాటి వెళ్ళిన రామనాధన్ ఐదు గంటలకి అఖిలా ఇంటికి వెళ్ళాడనే ఆలోచన ఆమెకి కటువుగా అనిపించింది.

ఆ తరువాతి రెండురోజులూ రామనాధన్ కాలేజీలో కనిపించలేదని స్నేహితులిద్దరూ గమనించారు; కాని దానిగురించి మాటాడుకోలేదు.

మూడవరోజు రాధై ఇంటి అడ్రసుకి రామనాధన్ దగ్గరనుంచి ఒక registered ఉత్తరం వచ్చింది. తల్లిదండ్రుల ఉనికిలోనే రాధై దాన్ని చదవడం జరిగింది.

'మీరిద్దరూ నిత్యమూ కలిసివుంటున్నారు - అదే నాకు ఇబ్బందిగా ఉంది. ఇటీవల మీ ఇద్దరిముందు ఒక చీటీ విసిరాను. అదేమైంది? దాని ఫలితం ఏమిటి, మీ జవాబు ఏమిటి  అని తెలియకపోవడం నాకు బాధగా ఉంది."

రాధై తల్లిదండ్రులు ఆ ఉత్తరం చదివారు. కూతురు కాలేజీలో చేరినప్పుడే ఇటువంటి ఘటనలు తప్పనిసరి అని ఆమె తండ్రి సీతాపతి భార్యకి చెప్పినది గుర్తుచేసుకున్నారు; ఇప్పుడు కూతురుని వివరాలు చెప్పమని అడిగారు.

రెండురోజులు ముందు వచ్చిన ఆ ఉత్తరం గురించి, అఖిలా ఇంటిద్వారా రామనాధన్ నడిచి వెళ్ళినట్టు అఖిలా తనకి చెప్పిందని రాధై చెప్పింది. కాని 'మనింటి ద్వారా కూడా రామనాధన్ వెళ్ళాడు,' అని రాధై చెప్పలేదు.

"వాడెందుకు అఖిలాని సూటిగా అడగలేదు? నీకెందుకీ registered  ఉత్తరం రాయాలి? అని సీతాపతి తన ఎదురు పరీక్ష ఆరంభించారు.

"నాన్నగారూ, అఖిలా ప్రత్యుత్తరం రాయదు; దానికి ఇలాంటి ఉత్తరాలు తరచుగా వస్తూవుంటాయి. అందుకే వివరాలు కోరుతూ ఈ ఉత్తరం నాకు వచ్చిందేమో? నేనే అఖిలాన్ని అడిగి తెలుసుకోవాలని అతని ఉద్దేశం కాబోలు," " అని రాధై తడబడుతూ ముగించింది.

"నువ్వు వివరాలు తెలియజేస్తావ్,  ప్రత్యుత్తరం రాస్తావ్ అని అతనికి తెలుసా?" అని నవ్వకుడా సీతాపతి కొమార్తెని ఎత్తి పొడిచారు.

"నేనూ రాయను."

"ఉపకారం చెయ్యాలనే అగత్యం వచ్చిందనుకో, నువ్వు ఉత్తరం రాస్తే అదేం పొరబాటు కాదు. నీకు అతని ఎడ్రసు తెలుసా?"

“నాన్నగారూ, మరేం అడక్కండి!” అని నకిలీ కోపంతో రాధై తల తిప్పుకుంది.

ఇంతలో రాధై తల్లి కూడా “బాగుంది, ఇవేం పిచ్చి మాటలు!” అని గొణుక్కుంది. కాని సీతాపతి చెయిలోని ఉత్తరంని మళ్ళీ మళ్ళీ చూస్తూనేవున్నారు.

“నీకుగాని రాయాలని ఇష్టముంటే - ఒక పుస్తకంలో ఆ ఉత్తరంని దాచి పంపవచ్చు; లేకపోతే వాడిని కలుసుకొని ఉత్తరం చెయిలో ఇవ్వవచ్చు, లేకపోతే నీ జవాబుని వాడిమీద విసరవచ్చు. అఖిలాని కలుసుకొని అది ఏమంటుందో అలాగే చెయ్యవచ్చు. నీకూ, ఒక పెళ్ళికి సాయం చేసిన పుణ్యం దొరుకుతుంది!” అన్నారు అతను.

భర్త నవ్వు చూసి భార్య మండిపడింది. “అవునులెండి, కూతురుకి పెళ్ళి నిశ్చయించి కన్యాధానం చేసిన పుణ్యం మీకు వస్తుంది!” అని సణుక్కుంది.

“సరే, వాడు నీ సాయం కావాలంటున్నాడు . . . నేనే వాడికి సాయం చేస్తాను, ఆ పుణ్యం నాకే రానీ! . . . అబ్బాయిని నేను కలుసుకుంటాను, అఖిలాకి తగిన వరుడంటే ఆమె నాన్నగారికి నేనే చెప్తాను. అఖిలా నా కూతురైతేనేం, నా colleague కూతురైతేనేం?” అని ఉత్సాహంతో మాటాడిన సీతాపతి, గభీమని “రాధై, అబ్బాయి ఎడ్రసు నీకు తెలుసా? అతను ఎవరి అబ్బాయి? అతని ఇల్లు ఎక్కడ?” అని అడిగారు.

రాధై తండ్రిని రెప్పవాల్చకుండా చూసింది. హీన స్వరంలో “మీకు contractor జంబుకేశ్వరన్ తెలుసుగా? . . . మన కాలనీలో ఉన్నారే . . ?” అంది.

“అతని అబ్బాయా ఈ రామనాధన్?” దానికి మించి సీతాపతి మరేం అడగలేదు. కాని అతని మోహంలో ఎందుకు అంత విభ్రాంతి?

తన స్నేహితుడు కూతురు అఖిలా - రామనాధన్ పెళ్ళికి సాధ్యమైనంతవరకూ తను సాయం చేయాలని సీతాపతి పూనుకున్నారు. కాని అఖిలాకి అది ఇష్టమేనా అని ఆమె తండ్రి మూలంగా తనకి తెలియాలి. “రామనాధన్ కొంటెతనంగా ఆ ప్రేమలేఖ రాయలేదని, నిజంగానే అఖిలాని ప్రేమిస్తున్నాడని తెలిసినతరువాతే నేను నా పని ఆరంభిస్తాను!” అని అతను నిశ్చయించారు.

సీతాపతి ఉత్తరం తనకి అందగానే, రామనాధన్ అతన్ని వెతుక్కుంటూ అతనింటికి వచ్చేసాడు. గడప దాటి అతన్ని కలుసుకొని మాటాడిన వేళ శుభవేళ అనాలి!

ఆ వచ్చే నెలలో ఆయనతో వాడికి సంబంధం అరంభమైంది, రాధై భర్తగా!

సీతాపతి ముద్దుకూతురుమీద రామనాధన్ నిందమోపుతూనే ఉన్నాడు:

"మందబుద్ధి అంటే అదే! నువ్వెప్పుడూ ఒంటరిగా కనపించవు! అఖిలాకి రాయాలంటే అది మీ ఇంటికి పొద్దున్నే రావడానికి ముందో, లేకపోతే సాయంకాలం ఆమె తనింటికి వెళ్ళడానికి ముందో రాయడం నాకు చేతకాదు! నువ్వేకదా దానితో అన్నిచోట్లా వెళ్తావ్? అందుకే మీ ఇద్దరూ కలిసివున్నప్పుడే ఆ చీటీ రాసాను" అని అన్నాడు.

"అఖిలా చెప్పిందే మీరు దాని ఇంటి పక్కగా వచ్చినట్టు?" అని రాధై అతన్ని తప్పుపట్టింది; ఒకసారి కాదు, చాలా సార్లు.

"బాగా చెప్పావ్! అది పచ్చి అబద్ధం! నువ్వు అనలేదూ నేను మీ ఇంటి పక్కన రాలేదని? అది అబద్ధం కాదా? నువ్వుగాని నిజం చెప్పివుంటే అఖిలా నోరు మూసుకొని ఉంటుంది. నువ్వే దాని మాటలు నమ్ముతావ్ . . . మరేం అనకు! మనకి తెలియకుండానే మీ నాన్నగారి మనిద్దరి జాతకాలు సరిపోల్చి, ఈ పెళ్ళి తప్పకుండా జరుగుతుందని అన్నారట!" అని మాటి మాటికీ వల్లించుతూ రామనాధన్ రాధై నోరు మూయడం అలవాటు చేసుకున్నాడు.

అఖిలా చెప్పిన 'అబద్ధం' రాధై నోరునుంచే వెలుబడిందని రాధై గ్రహించలేదు. కాని భర్త తనపై చూపించే దృఢమైన ప్రేమానురాగాలతో ఆమెకి తృప్తి కలిగింది. ధైర్యంగా ప్రేమలేఖ రాసిన యువకుడు తనకి భర్తగా వచ్చిచేరాడు. అతనిలో కళంకం ఉందేమో, కాని తనలో కళంకం లేదని, తన ఆదర్శం నెరవేరిందని రాధై సంతోషించింది.

*********

**(మూలం ప్రచురణ: వెళ్ళిమలర్, జనవరి 1, 1952)**



# போகும் பொழுதும்

விந்தியா

# తుదిశ్వాస ఆలోచనలు

## 1

ఆ రోజు ఉదయంనుంచే వాసుదేవన్ మనస్సు అల్లాడుతోంది. చెప్పనలవికాని వేదన ఆవరించుకున్నట్టు కనిపించాడు. ఉన్నచోట నిలకడగా కూర్చున్నా అతని మనస్సులో చంచలనం పోలేదు. ఆ ఆందోళనకి ప్రతీకారం చేస్తున్నట్టు వాసు ఇంటిలో ఉత్తికే ఇటూ అటూ తిరిగాడు; అప్పుడూ అదే బాధ. ఉడికే నీరు కుంచించుకుపోయినట్టు అతని మొహం ముడుచుకుపోయింది. దేహమూ, మనస్సు - రెండూ బాగా సలించిపోయాయి.

లోపల అతని తల్లి మంచెం ఎక్కిన అవస్థలో నిద్రపోతోంది. ఆవిడ ప్రాణంలాగే వాసు మనసుకూడా అతన్ని వదలకుండా కరుచుకొనివుంది; గదిలోకి మళ్ళీ మళ్ళీ చూస్తూ వాసు వాపోయాడు. తల్లి పక్కనే కూర్చోడానికి అతను జంకాడు; కన్నతల్లిని ఈ వాలకంలో చూస్తూ ఉండడానికి అతని కళ్ళకి త్రాణ లేదు. ప్రాణంకి పెనుగులాడే తల్లిని తలపోస్తూ వాసు నొగులుకున్నాడు.

నిజం చెప్పాలంటే తల్లి కావేరీ అమ్మాళ్ ప్రాణంకోసం వాసువే పోరాడుతున్నాడు అనాలి. ఆవిడకి తన ప్రాణంగురించి ఏ ఆశా లేదు; నిమ్మళంగా డెబ్బైరెండు సంవత్సరాలు గడిపేసారు, ఇక ముసలితనంలో సుఖంగా కన్నుమూయాలని ఆవిడ ఆకాంక్ష. 'ఇంకా బతికివుంటే నేనిక ఎన్ని అవస్థలు పడాలో, నావలన ఇతరులకి ఎన్ని కష్టాలో?' అని ఆవిడ ఆలోచిస్తున్నారు. తను ఇలాగే పోతే తనకి సుఖం, ఇతరులకి ఏ బాధా ఉండదని  కావేరీ అమ్మాళ్ గాఢ నమ్మకం.

కాని వాసుకి ఆ వైరాగ్యం లేదు. అతనికి తన తల్లే పరిచితమైన దేవత. నాన్నగారు వాసు బాల్యంలోనే పోయారు, అప్పటినుంచి తల్లే అతన్ని పెంచి పెద్దవాడుగా చేసింది. వాసుకి మంచి ఆదాయం ఉంది; బంధువులున్నారు; అక్కా, చెల్లెళ్ళు ఉన్నారు; తెలివైన, అనుగుణమైన భార్య ఉంది. కాని తల్లే అతనికి సకలంగా అగుపించింది.

తల్లి అని అన్నప్పుడు, చిరచిలలాడే బిడ్డలైనా సరే, ఆ తల్లికి వాటిపైన అభిమానం ఉంటుంది. మరి కావేరీ అమ్మాళ్ గురించి వేరే చెప్పాలా? అంతేకాదు.

ఆవిడకి తన కోడలంటే కూడా చాలా ఇష్టం. తన కొడుకు శ్రేయస్సు కోసం ఆవిడ ప్రాధేయపడుతున్నారు. అందువలనే ఊరులో అందరూ ఆమెను శ్లాఘించారు.

'ఇటువంటి ఉత్తమురాలుని నేనెలా పోగొట్టుకుంటాను?' అని వాసు తహతహలాడిపోతున్నాడు. అది ఉదయం వేళ కాబట్టి అందరూ తమ తమ కార్యాల్లో ఇముడ్చుకొని, చురుకుగా పని చేస్తున్నారు, ఇల్లంతా సందడిగానే ఉంది. కాని వాసుకి ఒక భయంకరమైన నిశ్శబ్దం ఆ ఇంటిని పూర్తిగా కప్పేసినట్టు అనిపించింది. అందులో మరణదేవత ఎక్కడో ఒక మూల పొంచి ఉండి, కపటంగా ఇల్లంతా పాకుతున్నట్టు అతనికి బెంగ పట్టుకుంది.

కొంత సమయం ముందు వచ్చి వెళ్ళిన డాక్టరు జాడగా చెప్పినది వాసుమాత్రమే విన్నాడు; అంతకుముందు అతనికున్న ఆ విశ్వాసం త్వరలో కూలిపోయింది.

'ఏమైంది, అమ్మకి?' అని తడబడుతూ, నిరాశతో, వాసు గదిలోకి తొంగిచూసాడు.

"వాసు" అని నీరసమైన స్వరంతో తల్లి పిలుపు వినబడగానే పరుగెత్తుకొని లోపలికి వెళ్ళాడు.

"నాయనా, వాసు! నాకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని ఉంది. ఏర్పాటు చేస్తావా?" అని తల్లి అడిగింది.

'నీకెందుకమ్మా ప్రాయశ్చిత్తం? నువ్వు పుణ్యవంతురాలని అందరికీ తెలుసుగా?' అని వాసు అంతరాత్మ వక్కాణించింది. కాని నోటినుంచి ఏ మాటా పెగల్లేదు. ప్రాణం పోగుట్టుకునే రోగిలాగ అతని మొహం బలిసిపోయింది.

"నాయనా, వాసూ, నువ్వేం ఉత్తికే బాధ పడవద్దు! నాకేమో నేను పోతాననే అనిపిస్తోంది, అందుకే ప్రాయశ్చిత్తం కావాలంటున్నాను. మనం చేసిన అన్ని పాపాలకీ క్షమాపణ కోరుతూ కన్ను మూయగలిగితే అది ఎంత భాగ్యం! నీకు తెలుసుగా, పురోహితులని పక్కన పెట్టుకొని ప్రాయశ్చిత్తం చేసుకుంటారు. విను, నాకేం కొఱతా లేదు . . . ఇప్పుడు నాకు భగవంతుడు దయవలన ఈ అవకాశం దొరికింది . . . "

కావేరి అమ్మాళ్ మరేం అనలేక ఆయాసపడింది. “అయ్యో, అమ్మా, ఇదా నీ ఊహ?” అని వాసు హడలెత్తుకున్నాడు. మారుమాట చెప్పకపోయినా జాడగా అతను తల్లికి సందేశం అందజేసాడు. వణుకుతున్న గుండెని సవరించుకొని, తల్లి ఆఖరి కోరిక నెరవేర్చాలని, బయటకి వచ్చాడు.

ఆ తల్లి తన కొడుకు అనుభవించే మరణవేదన అతని మొహం చూసి గ్రహించింది.

ప్రాయశ్చిత్తంకి ఏర్పాట్లు ఆరంభమయ్యాయి.

అందరూ ఆయాసపడుతున్నారు; కాని ఒక పవిత్రమైన అవగాహన అందరినీ ఆక్రమించుకొనివుంది.

చావుని ధైర్యంగా ఎదురు చూడడానికి ఆత్మసమర్పణం అవశ్యకం. అది లేకపోతే మరెలా సాధ్యం?

ప్రాయశ్చిత్తం యధాక్రమంగా జరిగింది. కాని . . .

## 2

ఆ తరువాత అందరూ ఎదురుచూసినది జరగలేదు. ప్రకాశితమైన చంద్రుడు వాడుకగా ఆ రాత్రి ఆ ఇంటిలో అందరికీ కనిపించాడు, నిష్క్రమించాడు, కాని ఆ తరువాత ఇంట్లోకి అంధకారం దొంగచాటుగా పాకలేదు. తనకి స్వాగతం చెప్పాలని కాచుకున్న కావేరీ అమ్మాళ్ని చూసి యముడు చేతులు జోడించి వెనకాడాడా? ఆమెపై తన కాలపాశం రువ్వడానికి జంకాడా? అందరి ప్రేమానురాగాలు ఆర్జించుకున్న కావేరీ అమ్మాళ్ మనోబలం చూసిన యముడికి  భయం కలిగిందా?

ఆ మరుదినం నమ్రతగా  డాక్టరు వచ్చి రోగిని చూసారు, “వాసు, మరేం భయం లేదు” అని ధైర్యం చెప్పి వెళ్ళారు. కాని ఇతరులకెవరి మనసులోనూ  ఆ నిశ్చయం చోటుచేసుకోలేదు. అసలు నిజమేమిటో మంచమెక్కిన రోగి మనసుకే - డాక్టరుకంటే బాగా - తెలుసని వాళ్ళ నమ్మకం. పూర్తిగా ఆరిపోయే ముందు దీపం మినుకిమినుకుమని వెలగడం సహజమేకదా? అలాగే కావేరీ అమ్మాళ్ ఆరోగ్యంలోనూ ఏవో కొన్ని అభివృద్ధి సూచనలు కనిపిస్తున్నాయని వాళ్ళందరూ

చెప్పుకున్నారు. డాక్టరుగారి సందేశం, ఇతరుల నిర్ధారణ విని వాసుకి ఒకలాగ విభ్రాంతి కలిగింది; చావుగురించి ఇన్ని చర్చలుంటాయని అతనికి తెలియదు.

ఒక రోజు . . . , రెండు రోజులు . . . , మూడు రోజులు . . . డాక్టరు వచ్చి చూస్తూనేవున్నారు.

"మరేం భయం లేదు, స్వస్థత అంటే ఇదే" అని డాక్టరు ఖాయపరచారు; కావేరీ అమ్మాళ్ కూడా దృఢగాత్రంగా కనిపించారు.

'అంతా ఆ దేవుడి దయ!' అని వాసు మనసార వేడుకున్నాడు.

"ఇక అపాయం తొలగినట్టే," అనే మాటలు రూఢీగా చెవులకి అందిన తరువాత, అతని మనసులోని భారం తగ్గింది; ఆతురతో, వాసు బయటకి వచ్చి వసారాలో నిల్చున్నాడు.

ఎవరెవరో, ఇంటిలోనూ, ఇరుగుపొరుగుల్లోనూ గుసగుసలాడుకుంటున్నారు. ఏదీ లెక్కచెయ్యక వాసు ఒంటరిగా కూర్చున్నాడు; తన మనసులాగే ఇతరుల మనసు ఉల్లాసంగా ఉందని అతనికనిపించింది.

వాసుని పొరుగింటి 'అంకుల్' తొంగి చూసారు.

"అంకుల్, అమ్మ పూర్తిగా కోలుకుందని డాక్టరు చెప్పారు. దీనికే దైవిక కృత్యం అంటారు - చావు దగ్గరపడుతున్నప్పుడు తప్పించుకోడం ఎంత ఆశ్చర్యం!" అన్నాడు వాసు.

ఒక క్షణం వాసుకి 'అంకుల్' ధోరణి ఎలాగో కనిపించింది; వాసు సంభాషణ ఆరంభించి తనే ఆపేసాడని కాబోలు, అతనికీ మాటాడాలనిపించిందేమో?

"అవును. దానికి దైవిక కృత్యం అని పేరు. కాని దానికి బదులు కర్మ అని అంటే సముచితంగా ఉంటుంది" అన్నారతను.

'నా తల్లి గురించి నేను మాటాడినప్పుడు అంకుల్ మొహంలో ఏ ఆతురతా కనిపించలేదే?' అని ఇంతకు ముందే వాసుకి అనుమానం కలిగింది. "అంకుల్, మీరెందుకలా అంటున్నారు?" అని నివ్వెరపోయి అడిగాడు.

'అంకుల్' స్వరం తగ్గించి మాటాడారు.

"వాసు, నీకీ సంగతి తెలీదు. ప్రాయశ్చిత్తం చేసుకున్నవాళ్లు ఆ తరువాత బ్రతికివుంటే మంచిదికాదని అంటారు. వాళ్ళుగాని బతికి మళ్ళీ జీవించారంటే

వాళ్ళకి బదులు ఆ ఇంటిలో మరెవరైనా పోతారని అంటారు. అందుకే నేను అన్నాను - ఎవరి కర్మ ఎలావుందో ఎవరికి తెలుసు?"

"ఓ, అలాగా?" అని వాసు ఒక క్షణం స్తంబించిపోయాడు; వెంటనే 'ఇవన్నీ పిచ్చి నమ్మకాలు!' అని తనలో చెప్పుకున్నాడు. కాని నీడలో పెరుగుతున్న మొక్కలాగ అతనికి తన సమాధానం దుర్బలంగా అనిపించింది.

"వాసూ, డాక్టరుగారు నా ఆరోగ్యంలో స్వస్థత కనిపిస్తోందని అన్నారా?" అని బెంగతో కావేరీ అమ్మాళ్ అడిగారు; ఆ తరువాత పొరుగింటి అంకుల్ చెప్పినదే ఆవిడ కూడా భయపడుతూ వాసుకు చెప్పారు. చావుకుముందు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని తొందర పడిన ఆవిడకి ఈ విషయం తెలియకుండా ఉంటుందా?

"అమ్మా, దానిగురించి నువ్వేం బాధ పడవద్దు! నువ్వు పూర్తిగా తేరుకున్నావని నేను ఎంత సంతోషంగా ఉన్నానో నీకు తెలుసా?" అని వాసు కొంచెం కఠినంగానే తల్లిని ఓదార్చాడు.

"అదేంటో నాయనా, దేవుడు పరీక్ష చేస్తున్నాడు . . . " అంది తల్లి.

"ఏది ఏమైనా, దేవుడు నన్ను పరీక్ష చెయ్యలేదు, అది నాకు చాలు" అని అంటూ వాసు లేచాడు. తను చావక బ్రతికివుండడం చూసి వాసుకి సంతోషం అని కావేరీ అమ్మాళ్ గ్రహించింది, కాని విసుగ్గుంది.

## 3

అప్పుడే వాసుని పరీక్షకి ఏరుకున్నట్టు నాలుగురోజుల తరువాత ఒక ఘటన; కావేరీ అమ్మాళ్ కోలుకున్న అదే సమయంలో వాసు భార్య మీనాక్షికి జ్వరం పట్టుకుంది.

"అవును, అదే కారణం!" అని అందరూ ఏక స్థాయిలో పాట పాడడం మొదలుబెట్టారు. మీనా మనసులో ఏముందోగాని, వాసుకి కూడా 'అవును మరి, అలాగే అవుతుంది!' అనే ఆలోచన వచ్చేసింది. తక్కినవాళ్ళందరూ రహస్యంగా మాట్లాడుకోవడం చూసి భర్త చిరచిరలాడడం మీనా గమనించింది.

"అలాగేం జరగదు, మీరు బాధపడకండి! ఇటీవల నేను ఇంటిలో కొంచెం ఎక్కువగా పనిచేసాను, అందుకే ఈ అలుపు " అని మీనా భర్తకి ధైర్యం చెప్పింది.

'అలాగే కాబోలు! భగవంతుడా, దీన్నికూడా రక్షించు!' అని వాసు వేడుకున్నాడు.

కాని కావేరీ అమ్మాళ్ వట్టి అరపులు ఆరంభించేసింది.

"నేను ప్రాయశ్చిత్తం చేసుకున్నాను, అదే పెద్ద పొరబాటు! నాకు మనసులో పోతాననిపించింది, అందుకే పరిహారం కావాలని తొందరపడ్డాను. ఇలాగ జరుగుతుందని నాకు తెలీదు!" అని ఆవిడ ప్రలాపించారు.

'నాకెందుకీ విపరీత బుద్ధి!' అని ఆవిడ మళ్ళీ మళ్లీ వాపోయారు.

'ముసలిదాన్ని నేను పోతేనే న్యాయం, నాకూ అది మంచిది. పడుచు పిల్ల మీనాకి నష్టం రాకూడదు!' అని ఆవిడ తహతహలాడారు.

"అదిగాని పోతే, ఇక నా బతుకంతా శోకమయం! నేను ముందే పోయివుంటే ఎంత బాగున్ను! ఇప్పుడేమో 'పడుచు పిల్లని మింగేసి ఈవిడ కన్ను మూసింది' అని అందరూ చెప్పుకుంటారు!" అని ఆవిడ ఏడ్చారు.

"అమ్మా, నువ్వేమంటున్నావ్? అన్నీ దేవుడు నిర్ణయించినట్టే జరుగుతాయి. 'నీ పొరబాటు', 'నా పొరబాటు' - ఇవన్నీ పనికిరాని మాటలు!" అని వాసు తల్లిని ఊరడించాడు.

'కాని ఇప్పుడు నేను అనుభవించే మనోవ్యధ తరువాత మరేం రాబోతుందో?' అనే భయం కూడా  వాసుని ఆవరించుకుంది.

భార్య ఆరోగ్యం కృశించిపోవడం చూసి, ఒక పక్క,  'అదీ పోతుందేమో?' అని అనుమానం . . .

'అలాగైతే ఇక నా తల్లికి బతికి ఉన్నంతవరకూ మనశ్శాంతి ఉండదు!' అనే ఆలోచన రాగానే అతని మనసు గించుకుంది.

ఆ రాత్రి మీనా అవస్థ అస్థిరంగా కనిపించింది. వాసు ఆమె పక్కనే కూర్చున్నాడు. మధ్య తల్లి పిలిచినట్టనిపించింది; పరుగెత్తుకొని వెళ్ళాడు.

"నాయనా, వాసూ! నేనింకా బతికివున్నానా? నేనిక భరించలేను! నీకూ, దానికీ, నేను పెద్ద అన్యాయం చేసాను . . . నీకు బాల్యంలోనే నాన్నగారు పోయారు . . . నా వలన నీ పాప రమణి తల్లిని కూడా పోగొట్టుకుంటుందేమో, ఎవరికి తెలుసు? దేవుడా, దయచేసి నన్ను తీసుకొని పో!" అని తల్లి ప్రలాపించుతోంది.

“అమ్మా, నీకెందుకీ ఆరాటం?” అని అడుగుతూ తెలివితప్పిన తల్లిని వాసు మెల్లగా కదల్చాడు.

“రామా, రామచంద్రా, . . . రఘునందనా . . . ” అని గొణుకుతూ ఒక నిమిషం కావేరీ అమ్మాళ్ కళ్ళు తెరచి, నిగనిగమని కొడుకుని చూసింది.

“వాసు, నేనే వెళ్తున్నాను, నువ్వూ, అదీ, బిడ్డా, దీర్ఘాయుషుతో వర్ధిల్లాలి . . . ”

ఆ ఆఖరి మాటల తరువాత మెల్లగా రామనామం వల్లించుకుంటూ కావేరీ అమ్మాళ్ ఈ స్థూలదేహం వదిలేసి పరలోక ప్రయాణం సాగించారు.

కళ్ళెదుట కొడుకు, కోడలు; అంతరాత్మలో దేవుడు జ్యోతిగా కనిపిస్తున్నాడు. ఈ ముగ్గురూ ఆమెకి వీడ్కోలు చెప్పడంతో ఆ తల్లి ఒక కాంతిలాగ విడిపోయారు; ఇక ఈ లోకంతో ఆవిడకి పొత్తు లేదు.

‘నీ మనస్సులో నాకు మనశ్శాంతి లభించాలని ఆకాంక్ష ఉంటే నాగురించి దుఃఖించవద్దు! ధైర్యంగా ఉండు!’ అని చెప్పకుండానే తన చేష్టలవలనే బోధన చేసి, ప్రాయశ్చిత్తంతో ఒక సాహసకృత్యం ఆ తల్లి చేసింది. కన్ను మూసినతరువాతకూడా తన తల్లి తన మనశ్శాంతికి పునాది వేసిన దేవత అని వాసుకి విశ్వాసం. కాని మీనాక్షి అవగాహనలో ఆవిడకి దేవతకి మించిన శ్రేష్టత ఉంది.

********

**(మూలం ప్రచురణ: పారిజాతం, ఏప్రల్, 1948)**



# అలనాటి ఆలోచనలు

చెయిలోని టెన్నిస్ బ్యాటుని అనాయాసంగా ఊపుతూ, ఆ చలనంకి తగినట్టు కూనిరాగం పాడుతూ కృష్ణన్ తన గదిలో అద్దం ముందు నిల్చున్నాడు. అకస్మాత్తుగా సమీపంలో సంభాషణ వినగానే శ్రద్ధతో విన్నాడు; అతని తల్లితో ఎవరో మాటాడుతున్నారు.

“ఉమా బాగా పెరిగిపోయిందే? . . . ఇక పెళ్లి చెయ్యవలసిందే?”

“ఆ బాధ్యతని కృష్ణన్ నెరవేర్చాలి . . . తగిన వరుడు చూసి . . . ”

కృష్ణన్ ఆ మాటలు విని ఆనందించాడు.

ఉమా పెళ్ళికి తనకి బాధ్యత ఉంది! అవును, తప్పకుండా! బాజా బజంత్రీలు, పాటలు, నృత్యాలు, విందులు . . .

పెద్దల సంభాషణ వింటూనే, బిడియంతో, చెల్లెలు ఉమా పరగెత్తుకొని రావడం కృష్ణన్ గమనించాడు. ఆమె అందమైన మొహంలో కాంతి చోటుచేసుకుంది. ఆమెకి తగిన వరుడు - అందగాడు, సన్మార్గుడు - ఎక్కడున్నాడు? అంటే, తనిక చురుకుగా యువకులని వెతకాలన్నమాట!

ఉమా వసారాకి చేరుకొని తన కళ్ళకి అదృశ్యమవగానే కృష్ణన్ మళ్ళీ తీక్ష్ణతతో ఆ సంభాషణ వినసాగాడు:

“అబ్బాయికి పద్దెనిమిది నిండాయా?”

“అవును. కాని వాడికింకా కుర్రతనం పోలేదు. ‘ఉమాకి పదిహేనేకదా నిండాయి, ఎందుకు తొందర?’ అని అడుగుతాడనే నేనింతవరకూ వాడితో ఉమా పెళ్ళిగురించి మాటాడలేదు. పదిహేనంటే ఏం తక్కువా?”

అంతకుమించి మరేం వినడానికి ఇష్టం లేక కృష్ణన్ ఇంటినుంచి బయలుదేరాడు; వాడి మొహం చిన్నబోయింది.

యౌవనంనుంచే ‘ఈ ప్రపంచ భారం మోయవలసిన అవస్థ వచ్చినా సరే, భయం లేదు, నేను మోయగలను!’ అనే విశ్వాసం వాడికి ఉంది; ఇప్పుడు తనకి బాధ్యత లేదని తల్లి ఫిర్యాదు విని కృష్ణన్ మండిపడ్డాడు.

వాడికి పదినాలుగేళ్ళు నిండినప్పుడే నాన్నగారు పోయారు. 'ఇక నేనెలా బతుకుతాను?" అని తల్లి వాపోయింది. కృష్ణన్ కూడా అలాగే ఏడ్చాడు. కాని ఆ తల్లి బాధ కాలక్రమంలో కొడుకుని నిందించే విధంగా మారిపోయింది. 'నేను వీడితో ఈ కుటుంబ భారం మోయడం ఎలాగ?' అని ఆ తల్లికి నిస్పృహపాటు కలిగింది.

వాడికి అదేం పెద్ద కుటుంబం కాదు. తల్లి, చెల్లెలు - ఇద్దరే. ఆర్థిక స్థితి శ్రేయస్సుగానే ఉంది. అందువలన కృష్ణన్ తండ్రి లేని కొఱత, తల్లి వైధవ్యము గురించి ఎక్కువగా బాధపడలేదు; స్కూలు, కాలేజీలో, నిమ్మళంగా చదువు ముగించాడు

కాని తల్లి చెల్లమ్మాళ్ కి కొడుకు చదువుగురించి సంతుష్టి లేదు. "ఏం పెద్ద చదువు చదువుతున్నాడో ఎవరికి తెలుసు? నేను ఏమైనా చెప్తే వాడికి అసలే గుర్తుండదు, ఏదీ శ్రద్ధతో వినిపించుకోడు! ఇంటిగురించి వాడికి రవంతైనా పూచీ లేదు!" అని ఆవిడ నొచ్చుకుంది. 'నేనెలా ఉంటే తల్లికి ఇష్టం? అసలు తల్లి దృష్టిలో నాకున్న భాధ్యత ఏమిటి? ఇక నేనేం చెయ్యాలి?' - ఇటువంటి ప్రశ్నలతో పెనుగులాడుతూ, జవాబు తెలియక, కృష్ణన్ కలవరపడ్డాడు. కొన్నిసార్లు, ఏమీ బోధపడక, ఉత్తికే మండిపడి, తల్లిని ఎత్తిపొడిచి మాటాడాడు; అందుకు ఫలితంగా తిట్లుకూడా అనుభవించాడు. ఆఖరికి - కాలేజీలో విద్యార్థిగా చేరినతరువాతే - తనకి జవాబు దొరికిందని సంతోషించాడు. 'ఉద్యోగం పురుష లక్షణం, తల్లినీ, చెల్లెల్నీ నేను కాపాడాలి. అది నా ధర్మం!" అని కృష్ణన్ గ్రహించాడు. పెద్ద చదువు బాగా చదివి, పేరు, ప్రతిష్ట అందుకుంటేనే భవిష్యత్తులో తనకి, పరాధీనులకీ శ్రేయస్సు అని తెలుసుకొని కాలేజీలో కఠినంగా కృషిచేసాడు. అప్పుడుకూడా చెల్లమ్మాళ్ తప్పులెన్నడం ఆపలేదు. "నీకెప్పుడూ కాలేజీ గొడవే, ఇంటిగురించి ఏ చింతా లేదే!" అని తల్లి అదే పాట పాడింది.

'నాకు ఏ బాధ్యతా వద్దు, నిందారోపణా వద్దు!' అని కృష్ణన్ గొణుక్కున్నాడు. "అమ్మా, ఇప్పుడు ఈ ఇంట్లో నీకేం కొఱత, చెప్పు! నేనేం పరాకుగా ఉన్నానా?" అని తల్లిని గూఢంగా అడగాలని ప్రయత్నించాడు. కాని యౌవన హృదయంలోని వేదనని దాచుకోడం అంత సులభం కాదే?



"మరేం లేదు. నీ చెల్లెలు పెళ్ళి నీ బాధ్యత, అదే నేనంటున్నది," అంది చెల్లమ్మాళ్.

** ** **

"అమ్మా!" అని కృష్ణన్ తల్లిని పిలిచాడు.

"ఏమిటి నాయనా?"

"వచ్చే నెల ఉమాకి పుట్టినరోజు వస్తోంది, అవునా?"

"అవును . . . దానికి పదిహేను నిండుతాయి."

"ఉమాకి పుట్టినరోజు బహుమతి ఏమిటో తెలుసా? ఒక మంచి మొగుడు!" అని చెల్లెలిని చూసి కృష్ణన్ కనుసైగ చేసాడు.

"అంత సులభంగా వరుడు దొరుకుతాడా ఏమిటి? మనం ఇప్పటినుంచే అల్లుడుని వెతకాలి . . . ఇంకా ఎన్ని రోజులు కాచుకొని ఉండాలో?"

"అమ్మా, నీకు మరేం విచారం వద్దు! ఉమా పెళ్ళికి నేనేం చేస్తానో చూడు . . . " అని కృష్ణన్ అనగానే ఆ తల్లి మనసులో భారం తగ్గింది; 'నీకూ ఇప్పుడు నీ బాధ్యత తెలిసిందన్న మాట!' అని అభినందించే ధోరణిలో ఆవిడ కొడుకుని చూసింది.

ఆ తరువాత కృష్ణన్ తరచుగా తన స్నేహితులని - యోగ్యత గల యువకులని - తన ఇంటికి ఆహ్వానించాడు. 'ఉమాకి తగిన వరుడెవడు? తల్లికి ఎటువంటి అల్లుడు కావాలి?' ఇవన్నీ తెలుసుకోవాలని వాడికి ఆకాంక్ష. కాని నిరాటంకంగా జరుగుతున్న యువకుల రాకపోకలకి చెల్లమ్మాళ్ ఆక్షేపించింది. 'కృష్ణా, ఇదేంట్రా? ఇంట్లో పడుచు పిల్ల ఉంది - నలుగురు గుసగుసలాడితే మనం చేసేదేముంది?' అని కొడుకుని సూటిగా అడిగేసింది. కాని ఆ ప్రశ్న విని కృష్ణన్ కోపించుకోలేదు. ఊరులో నలుగురు ఏమంటారో అని తల్లి భయపడడంలో ఆశ్చర్యమేముంది?

"అవును, నీవన్నది నిజం . . . నాకు ఆ ఆలోచన రానే రాలేదు!" అని కృష్ణన్ ఒప్పుకున్నాడు.

"సరేలే, నీకూ అన్నీ తెలుసని నాకు బోధపడింది . . . ఇక ఉమా పెళ్ళి నీ పూచీ!" అని చెల్లమ్మాళ్ అనగానే కృష్ణన్ చెప్పలేని ఆనందం అనుభవించాడు. జ్వర పడి కోలుకున్నవాడు సాత్విక, పథ్యభోజనం చేసినట్టు వాడికనిపించింది.

**        **        **

ఉమా పెళ్ళి గురించి కృష్ణన్ శ్రద్ధతో అన్నీ చేస్తున్నాడని తల్లి సంతోషించింది. తల్లి ప్రేరేపణతో కృష్ణన్ ఇంకా చురుకుగా పనిచేసాడు, యత్నం సఫలమైంది.

మనసుకు తగిన ఒక వరుడు దొరికాడు, సమ్మతించాడు, మాఘం మాసంలోనే పెళ్ళి ముహూర్తం కుదర్చేయాలని చెల్లమ్మాళ్ పట్టుబట్టింది, ఎవరూ ఆక్షేపించలేదు. కృష్ణన్ కూడా వెనకాడలేదు. తను B.A. పరీక్షకి సిద్ధమవ్వాలని గుర్తుచేసుకున్నాడు, కాని వాడికి అదేం పెద్ద ప్రశ్నగా కనిపించలేదు. కాని ఏమఱుపాటుగా అతని ప్రణాళికలో ఒక మార్పు వచ్చేసింది. ఉమాని వరించడానికి సమ్మతించిన యువకుడు రెండు నెలలో ఒక కొత్త ఉద్యోగంలో చేరబోతున్నాడట; 'ఉద్యోగంలో చేరిన తరువాతే పెళ్ళి చేసుకోవాలని నా ఉద్దేశం!' అని అతను ఒక ఉత్తరంలో తెలియజేసాడు.

ఆ ఉత్తరం చదివి కృష్ణన్ సంతోషించాడు.

"అమ్మా, చూసావా? అప్పుడు నా పరీక్షకూడా అయిపోతుంది! . . . ఇదీ మన మంచికే!" అని తల్లికి చెప్పాడు.

చెల్లమ్మాళ్ సంతోషించలేదు. "చూసావా, ఇందుకే నీకు బాధ్యత లేదని అంటున్నాను. 'శుభస్య శీఘ్రం' - పెళ్ళి త్వరలో చెయ్యాలి!' అని నాకుంది. నువ్వేమో ఆలస్యం అవుతే మంచిదంటున్నావే?" అని ఎత్తిపొడిచింది.

కృష్ణన్ ఉలికిపడ్డాడు. ఇటీవల తను వినని నిందారోపణ మళ్ళీ తనమీద పడుతోందని గుర్తుచేసుకున్నాడు.

"అమ్మా, అబ్బాయిగాని 'సరే' అని అన్నాడనుకో, నేను నా పరీక్షగురించి మాటాడివుంటానా?" అని హీనస్వరంలో అడిగాడు.

"అదేంటో నాయనా, వరుడు కుదిరిన తరువాత ఆలస్యం అంటే నా మనసుకి బాధగానే ఉంది. పెళ్లి చేసుకోడానికీ, ఉద్యోగంకీ, మధ్య ఏ ఆటంకం ఉందని నువ్వు అతన్ని ఒక మాట అడగలేకపోయావా? పరీక్ష అనగానే నువ్వూ అశ్రద్ధగా ఉన్నావని నాకనిపిస్తోంది," అని తల్లి మాటలు విని కృష్ణన్ మండిపడ్డాడు.

"సరే, అలాగే అనుకో!" అని మాటవరుసకి కృష్ణన్ చీదరించుకున్నాడు. ఉమాని వరించబోయే యువకుడు పధకం తనకి అనుకూలంగా ఉంది; మరి తనెందుకు పరీక్షకి కఠినంగా పనిచెయ్యకూడదు?

ప్రయాసతో కృష్మన్ పరీక్షకి చదివాడు, పరీక్ష రాసాడు. బాధ్యతతో మళ్ళీ ఉత్తరం రాసాడు. ఇక పెళ్ళికి అన్ని ఏర్పాట్లు ఆరంభించాలి కదా?

'మా అబ్బాయి ఇప్పుడు ఉద్యోగం చేస్తున్నాడు!' అనే నెపంతో వరుడు తండ్రి పొగరు పట్టిన ధోరణిలో ప్రత్యుత్తరం రాసారు: కట్నం ఎక్కువైంది. పెళ్ళి కానుకల జాబితా కూడా పొడుగైంది.

'మాట తప్పినవారితో మనకీ పెళ్ళి సంబంధం వద్దు!' అని కృష్ణన్ అరిచాడు.

"మగపెళ్ళివారంటే అలాగే ఉంటారు, మనమే లొంగిపోవాలి" అని చెల్లమ్మాళ్ అతనికి బుద్ధి చెప్పింది.

'మర్యాదస్తులు, యోగ్యులు, అంటే లొంగవలసిందే! అల్పులకి అణగిపోవాలా ఏమిటి?'

కృష్ణవ్ తల్లితో వాదించక, చెల్లెలిని అడిగాడు.

"ఉమా, ఇచ్చిన మాట కాపాడుకోలేని కుటుంబంలో చేరాలంటే నీకు ఇష్టమేనా? నీ జవాబేమిటో నాకిప్పుడే తెలియాలి! నువ్వు ఆ అబ్బాయితో కులాసాగా కాపురం చెయ్యగలవా? ఈ రెండు మాసాలూ నీకు వాడిమీదే ధ్యానం అనే కారణంవలనే నాకు అడగాలని ఉంది. ఏమంటావ్?"

"అమ్మకే ఈ సంబంధంలో అపేక్ష ఉంది," అని ఉమా నిష్కపటంగా చెప్పేసింది.

తన పక్షంకి జయం అని కృష్ణన్ ఆహ్లాదించాడు; తల్లి ఆక్షేపణలు లెక్కచెయ్యలేదు.

"మనకి కావలసినప్పుడు డబ్బు, రొక్కం రావొచ్చు, కాని వరుడు దొరకడం దుర్లభం!" అని చెల్లమ్మాళ్ అనగానే, "డబ్బు, రొక్కం వస్తాయి, వరుడు కూడా వస్తాడు" అని కృష్ణన్ తల్లికి హామీ ఇచ్చాడు.

అతని కృషి సఫలమైనప్పుడు ఉమాకి పద్దెనిమిది నిండాయి.

“ఏ పూచీ లేకుండా వచ్చిన వరుడుని పోగొట్టుకున్నావ్!” అని తల్లి మాటిమాటికి కొడుకుని ఎత్తిపొడుస్తూనే ఉంది. కాని కొడుకు తన హఠం మానుకోలేదు, ఆఖరికి అతని లక్ష్యం నెరవేరింది; మంచి అందగాడు, గుణవంతుడు ఉమాకి భర్తగా దొరికాడు.

** ** **

హాయిగా కాపురం చేస్తున్న చెల్లెలు దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. “అమ్మా, చూసావా, నేను ఉమాకి ఎంతమంచి సంబంధం కుదిర్చానో? అది సుఖంగా ఉంది. మనకి మరేం కావాలి?” అని కృష్ణన్ తల్లిని అడిగాడు.

చెల్లమ్మాళ్ ఎదురు ప్రశ్న వేసింది: “ఇప్పుడే నీవిలాగ మాటాడుతున్నావ్! పెళ్ళి చేసి దాన్ని అత్తగారింటికి పంపించేసిన వెంటనే నీ బాధ్యత ఐపోయిందని అంటున్నావా? అది హాయిగా ఉన్నాకూడా నీ మనసులో దానిగురించి నిత్యమూ అపేక్ష ఉండాలంటున్నాను. మనింట్లో నువ్వు ఒకే అబ్బాయివి, నీ చెల్లెల్ని నువ్వు మరచిపోతే ఎలాగ? నీకు భార్య రావడానికి ముందే ఇలా మాటాడుతున్నావ్, మరిక నువ్వెలా మారుతావో ఎవరికి తెలుసు?” అని ఆవిడ విచారంతో అడిగింది.

కృష్ణన్ రాబోయే తన భార్యగురించి ఆలోచించనేలేదు. కాని అతని తల్లికి ఒక భయం: ‘నాకు తెలుసు, నీకేమో నీ బాధ్యతగురించి పట్టుదల ఉంది, కాని అది ఎన్ని రోజులకి?’ అని ఆవిడ పదే పదే కొడుకుని అడుగుతూ ఉండేది. ఆ మాటల్లోని గూఢార్థం ఇప్పుడే కృష్ణన్ గ్రహించాడు.

భార్య వచ్చినా తన మనసు చెడిపోదనే నమ్మకం అతనికి ఉంది. కాని కృష్ణన్ పెళ్ళికి వెనకాడాడు. తన తల్లి సహజ గుణం - చల్లని నీళ్ళలోనూ ఉడికే సున్నపు గుల్లల్లాగ - ఉందని అనుమానం కలిగింది.

కాని విధి నిర్ణయం అందుకు వ్యతిరేకంగా పని చేసింది.

తల్లి ప్రేరణతోబాటు అతని వయోజన సహజగుణాలు దోహదం చేయడంతో కృష్ణన్ని కళ్యాణి ఆకర్షించింది: నిండుగా ఎదిగిన ఒడలు; పగడాల లాగ యెర్రని పెదిమలు; సొగసైన దంతాల వరుస; కళ్ళలో కనికరం - ఇవే ఆ అమ్మాయి సంపదలు, అవే ఆమె పేదరికాన్ని పూర్తిగా అణచివేసాయి. ఆమె అందం చూసే కృష్ణన్ ఆమెని భార్యగా ఎంచుకున్నాడు.

కాని అందుకు రూఢిగా చెల్లమ్మాళ్ సమ్మతించలేదు. “నువ్వేమో ఈ కుటుంబంకి ఒకే అబ్బాయికదా, నీకు ఎన్నో మంచి సంబంధాలు వస్తాయని నా మనసుకి తెలుసు!” అని ఆవిడ అంది.

“అవును, నేను ఒకే కొడుకుని. మన యోగ్యత కొంచెం తగ్గితే అందువలన మనకేం నష్టం కాదు. మన హోదాకి తగినట్టు కళ్యాణిని మార్చేదాం!” అని కృష్ణన్ అన్నాడు. మగపెళ్ళివారన్నమాత్రాన పొగరు కూడదని తన చెల్లెలు పెళ్ళి సంబంధంలో అతనికి అనుభవం ఉందికదా?

చెల్లమ్మాళ్ అనుమతి ఇచ్చేసింది. ఆవిడ పాతకాలపు మనిషికదా? కట్నం, పెళ్ళికానుకల విషయాల్లో ఆవిడకి ఎంత ఆసక్తి ఉందో? కాని కొడుకు ధాక్షిణ్యంకోసం ఆవిడ అవన్నీ తీసిపారేసిందని కృష్ణన్ సంతోషించాడు. పేదయైన కోడలు అత్తగారికి అణగి ఉంటుంది, దాని తక్కిన గుణాలు తనకి ఇంపుగా ఉంటాయని కృష్ణన్ నమ్మాడు.

అతను ఊహించినట్టే కోడలు కళ్యాణి గుణవంతురాలుగా మెలిగింది. చెల్లమ్మాళ్ తప్పులెన్నడం క్రమంగా మానుకుంది. కోడలు అణకువతో, కొడుకు ఔదార్యంతో కాపురం చేస్తున్నారు, తల్లికి మరేం కావాలి?

‘కొడుకులు పెళ్ళైనవరకూ తల్లికి ముద్దుగా కనిపిస్తారు, ఆ తరువాత ఆ తృప్తి దెబ్బ తింటుంది. కాని నా సంగతి వేరు. నా భార్య దోహదం వలన నా తల్లికి నేనంటే చాలా సంతోషం!’ అని కృష్ణన్ ఉప్పొంగిపోయాడు. చెల్లమ్మాళ్ కూతురుని ఇంటికి రమ్మని చెప్పి ఆమె కానుపు కోసం అన్ని సేవలూ చేసింది. ‘పడుచు దంపతులు ఏకాంతంలో ఉండనీ!” అనే ఉద్దేశంతో ఆవిడ కొన్నిరోజులు కూతురుతోనూ బస చేసింది. ఉమాకి గొప్పగా  అత్తమామల సాయం లేకపోవడం వలన తల్లే ఆ పనులూ  చేసింది. కాని తల్లి మనసులో ఏముందని  కృష్ణన్ ఎరుగడు!

‘ఒకే కొడుకు, ఒకే కూతురు’ అనే బాధ్యతతో వితంతువుగా జీవించిన చెల్లమ్మాళ్ అంతరాత్మలో నిత్యమూ ఒక ఆలోచన నిలకడగా నిలిచిపోయింది; ‘కని, పెంచినవాడంతా కొడుకు కాదు! ఎరువు పెట్టినపొలమంతా పంట కాదు!’ అని తరచుగా ఆవిడ నెమరువేసేది.

ఎప్పుడో ఒక సారి కృష్ణన్ తల్లిని ఎగతాళిగా అడిగాడు. "అమ్మా, ఇదేం సామెత? నువ్వు కని, పెంచినవాడంతా కొడుకు కాదని నాకు తెలీదా? ఉమా నీ కూతురు కదా?" అని నవ్వుతూ, విసుగ్గుంటూ అన్నాడు. వాడు అడిగినట్టే చెల్లమ్మాళ్ తన భవిష్యత్తు గురించి ఆలోచించింది.

ఉమాకి సాయం చెయ్యాలని ఆవిడ చాలా సార్లు కూతురు ఇంటికి వెళ్ళింది. ఆఖరికి కూతురుతోనే శాస్వతంగా ఉండాలని నిర్ణయించింది. కొడుక్కి రాసేసింది.

"ముందులాగే ఇక్కడా అక్కడా వస్తూపోతూ ఉంటే నీకేం బాధ?" అని కృష్ణన్ తల్లిని అడిగినప్పుడు ఆవిడ ఏమీ అనక ఊరుకుంది. కృష్ణన్ దంపతులు ఆవిడ మౌనం గురించి తర్కించుకున్నారు.

"మీరు రాసి తెలుసుకోవాలా ఏమిటి? మనకి తెలుసు!" అంది కళ్యాణి.

"నీకేం తెలుసు?"

"మనం - కొడుకు, కోడలు - వదిలేస్తాం అని ఆవిడకి భయం. కూతురు మనసు మారకుండా ఉంటుందని ఆవిడ నమ్మకం."

"ఓ, అలాగా? ఈ సొగసైన వ్యాఖ్యానం నీకెవరు చెప్పారే?"

"చెప్తే మీకు కోపం వస్తుంది. నేనూ చూస్తున్నానుగా? మా అమ్మకూడా చెప్పింది."

తన అత్తగారు ఏమిటి చెప్పారని ఆశ్చర్యపడి, కృష్ణన్ కొంచెం కఠినంగానే భార్యని అడిగి తెలుసుకున్నాడు. కళ్యాణి ఏమిటి చెప్పింది?

'తల్లంటే కూతురుకి కానుకలివ్వడం, సేవలన్నీ చెయ్యడం ఎవరూ ఆక్షేపించరు; కాని ఆ నెపంతో కొడుకుని బికారి చెయ్యకూడదు!' అదే కళ్యాణి తల్లి చెప్పిందట.

"లేనివీ, పోనివీ - అన్ని కబుర్లూ నువ్వు మీ ఇంట్లో చెప్పావా?" అని కృష్ణన్ కఠినంగా అడిగాడు.

తడిసిపోయిన కళ్ళతో కళ్యాణి తలెత్తి మాటాడింది: "నేను చెప్పినది నిజం. భూమాదేవికూడా ఒక చోట అధికంగా పంట ఇవ్వడం మనం చూస్తాం. మరొకచోట ఏదీ మొలకెత్తదు, అవునా? ఒకసారి మన పొరుగింటి ముత్తైదువ మీ అమ్మని అడిగారు: 'మీరు మీ అమ్మాయికి చాలా నగలు చేసిపెట్టారు. మీ కోడలికీ ఒకటి

ఇవ్వకూడదా?' అని. మీ అమ్మ ఏమన్నారో తెలుసా? 'కూతురుకి ఎంత చేసినా సరిపోతుంది. రేపు అదేకదా తల్లిని చూసుకుంటుంది?' అని అన్నారు. అది నిజం! మీరిప్పుడు గభీమని నామీద పైబడినట్టు మీ అమ్మతో మండిపడతారు. ఏ తల్లీ కొడుకు తల్లి గద్దింపు భరించదు. తల్లీ - కూతురు మధ్య వెయ్యి ఉన్నా ప్రేమ మారనే మారదు. ఇది లోకమెరిగిన సత్యం."

అది విని కృష్ణన్ నివ్వెఱపోయాడు.

దానితోబాటు అతని మనసులో ఒక హెచ్చరిక కూడా చోటుచేసుకుంది. 'చంటిపాపని గిల్లేసి, ఉయ్యాల ఊపుతూ కళ్యాణి జోలపాట పాడుతోందా?' అని ఆలోచించాడు. 'నా తల్లిని చులకన చేసి కప్పిపుచ్చడానికి ఇదొక కుట్ర!' అని చిరచిరలాడాడు. మగజాతి చెడిపోవడానికి ఇదే మూలకారణం అని నిశ్చయం చేసుకొని తన మగతనం కాపాడుకోడానికి ఉమా ఉరుకి వెళ్ళాడు.

** ** **

"రా అన్నయ్యా," అని ఉమా స్వాగతం చెప్పింది.

"అమ్మకి ఎది ఇష్టమో అలాగే వదిలేయ్, అన్నయ్యా! నువ్వు కొడుకుగా చెప్పావ్, కాని వదిన అమ్మకి కోడలేకదా? కోడలుకి బదులు కూతురుతో కలిసి ఉండాలని అమ్మకి ఇష్టం కాబోలు, అలాగే కానీ!" అంది ఉమా.

"అంటే . . . నీ మొగుడు అల్లుడేకదా? కొడుక్కి బదులు అల్లుడుతో కలిసివుండడం గొప్ప అని అంటున్నావా?" అని కృష్ణన్ కోపంతో అడిగాడు.

ఉమా కన్ను గీటుతూ నవ్వింది. "ఇప్పుడంతా ఇంటిలో అధికారం చెలాయించేది స్త్రీలేకదా?" అని అంటూ తన భర్తను చూసింది. కృష్ణన్ కూడా దంపతులతో కలిసి నవ్వాడు.

'ఉమాకి నేనే ఒక మంచి భర్త సమకూర్చాను; నా తల్లికి మంచి ఆశ్రయం అమర్చాను,' - అని తన నడత, సభ్యత గురించి గర్వపడుతూనే కృష్ణన్ ఊరికి తిరిగివచ్చాడు. 'ఇవన్నీ నా బాధ్యతలనే గుర్తుతో చేసాను, నాకది చాలు!' అనే ఆత్మతృప్తి కలిగింది. ఉమా, తనూ చెల్లమ్మాళ్ పిల్లలు. తల్లి మనసులో కి వృద్ధాప్యం ఎవరితో గడపాలని ఉందో, అలాగే కానీ! తనకీ, తల్లికీ ఉన్న బంధం ఎప్పుడూ స్థిరంగానే ఉంటుంది.

** ** **

కృష్ణన్ నిరుత్సాహపడలేదు. కాని తరచుగా, అంతరాత్మలో, లోతుగా, రెండు పిలుపులు మ్రోగుతూనేవున్నాయి. 'కొడుకు, కోడలు వదిలేస్తారని ఆవిడకి భయం; ఏ తల్లీ కొడుకు తల్లి గద్దింపు భరించదు!' అని కళ్యాణి అన్న మాటలు. ఇంకొకటి ఉమా పలికిన మాటలు: 'ఇప్పుడంతా ఇంటిలో అధికారం చెలాయించేది స్త్రీలేకదా?'

కృష్ణన్ కళ్యాణి ప్రవర్తన మళ్ళీ మళ్ళీ గమనించాడు. చాలా సార్లు భార్యని పరీక్ష చేసే ధోరణిలో చూసాడు. ఆమె అధికారం చెలాయించుతోంది; కాని అత్తగారు ఇంట్లో ఉన్నప్పుడు ఆమె ఎంత అణకువతో ఉంది! ఐతే తల్లి మనసులోని ఇక్కట్టుకి కారణం ఏమిటి?

ఇప్పుడే ఆ కటువైన నిజం అతనికి బోధపడింది. తల్లికి కృష్ణన్ మీద నమ్మకం లేదు. అదే కారణం. యౌవనం అతనికి నేర్పిన పాఠం అది.

బూడిదలో పోసిన పన్నీరులాగ తన ప్రయత్నాలు విఫలమైపోయాయా? ఆ ఆలోచన రాగానే కృష్ణన్ కళ్ళు చెమ్మగిల్లుతాయి. అది భరించడానికి కూడా అతనికి త్రాణ లేదు.

ఒక భయంకరమైన కల కన్న తరువాత కృష్ణన్ కళ్యాణికి దానిగురించి చెప్పాలని ఆతురతతో చూసాడు. ఆమె బాగా నిద్రపోతోంది. ఆ మొదటి రోజంతా చురుకుగా పనిచేసి ఒళ్ళంతా నొప్పిగా ఉందని ఆమె చెప్పడం కృష్ణన్ గుర్తుచేసుకున్నాడు. లేపాలా, వద్దా అని ఆలోచిస్తూనే ఆమెను వాడిగా చూసాడు.

"నాకు నొప్పి ఎక్కువగానే ఉంది. నేను ఏమైనా చెప్తే మీరు మగవాళ్ళు బిడియం లేకుండా 'సరేలే, నేనింకొక పెళ్ళి చేసుకుంటాను!' అని అంటారు!" అని వెక్కిరింతగా మాటాడిన కళ్యాణి, ఇప్పుడు నిమ్మళంగా నిద్రపోతోంది. 'నా కలకి ఆధారం కళ్యాణి చమత్కారంగా అన్న మాటలే కాబోలు!' అని కృష్ణన్ ఆలోచించాడు.

ఎక్కడో, ఒక బండరాయి మీద, కృష్ణన్ తల్లి కన్నీరు కార్చుతూ కూర్చొనివుంది. నేపద్యంలో ఉమా ఊరులాగ ఒక దృశ్యం కనిపిస్తోంది. 'నువ్వు అమ్మని పోల్చుకోలేవా?' అని వాడిని ఉమా అడుగుతోంది. అది విని ఉమా భర్త

నవ్వుకుంటున్నారు! అవును, మరి. తల్లి-కొడుకు మధ్య ఉన్న పొత్తు - ఆ గుట్టు - అతనికి తెలిసిపోయింది! ఉమా - అతని భార్యేకదా - తల్లికి కొడుకులాగ ఉంది!

'ఉమా ఎంతగా మారిపోయింది!' అని కృష్ణన్ నివ్వెఱపోయాడు. "అమ్మ ఇదే వీధిలోనే ఉంది; నువ్వు వెళ్ళి కనుక్కో, నేను రాను!' అని అంటూందే?

'ఎంత క్రూరం! ఇల్లుకూడా నాకు చూపించకూడదన్నమాట!' కృష్ణన్ త్వరగా కోపంతో ముందుకు నడిచాడు.

ఇప్పుడు ఆ బండరాయి కనిపించలేదు. ఒక పొద పక్కన అమ్మ నిద్రపోతోంది.

"అమ్మా, చూసావా? ఉమా నీ కూతురు కదూ? నగలూ, కానుకలు తీసుకొని నిన్ను వెళ్ళగొట్టిందే?"

తల్లి వెక్కి, వెక్కి ఏడుస్తోంది: "ఉమ్మా నన్ను వెళ్ళగొట్టలేదురా . . . "

"మరెవరు? అల్లుడుగారా?"

"అతనూ కాదు."

"అంటే, మరెవరు? నేనా?"

"నువ్వేకదా నాగురించి ఇంకా ఆలోచిస్తూనే ఉన్నావ్?"

"అంటే, మరెవరు? కళ్యాణియా?"

"అయ్యో, ఆదీ కాదు! . . . చూడు, అక్కడ ఒకావిడ తావుమీద కూర్చొని నన్ను రెప్పవాల్చకుండా చూస్తోంది! అయ్యో . . . కృష్ణా . . . కృష్ణా . . . " చెల్లమ్మాళ్ ఇలా అరుస్తూంటే కృష్ణన్ కల ముగిసిపోయింది.

తావులో కూర్చున్నది ఎవరు? కళ్యాణి చెప్పలేదూ తనింకొక పెళ్ళి చేసుకుంటాను అని?

కలగురించి ఆలోచిస్తూనే కృష్ణన్ మరొక చిక్కులో పడిపోయాడు. కలగురించి కళ్యాణికి చెప్తే 'సరేలెండి, మరొక పెళ్ళాం గురించి కలలు ఆరంభమయ్యాయన్నమాట!" అని నవ్వుతుంది, ఎగతాళి చేస్తుంది. ఆ తరువాత దానిగురించే భర్తకి తరచుగా గుర్తుచేస్తూవుంటుంది.

‘ఉమా నవ్వుతూ అన్న మాటలు, కళ్యాణి వ్యాఖ్యానం - ఇవన్నీ పాత కలలు, నేనేం పట్టించుకోకూడదు, మరచిపోవాలి!’ అని కృష్ణన్ నిశ్చయించాడు. కళ్యాణిని లేపకుండానే నిద్రపోయాడు. కాని నిద్ర అంత సులభంగా రాలేదు.

** ** **

కృష్ణన్ మనసు కుదుటపడే దుఃఖమయమైన రోజు వచ్చేసింది. కల నిజమైపోయింది. పొంగివచ్చే కన్నీరుని ఆపక, కృష్ణన్ తల్లికి చెప్పాడు:

“అమ్మా, ఇక నువ్వు నాతో వచ్చేయ్!”

“అయ్యో, కృష్ణా, మరేం అనకు!” అని తల్లి బతిమాలింది. ప్రవాహంలాగ వెలుబడే ఆవిడ వెక్కులు తగ్గనీ అని కొంతసేపు కాచుకొని, ఆ తరువాత కృష్ణన్, మెల్లగా “అమ్మా!” అని పిలిచాడు.

తలెత్తి కొడుకుని చూసిన చెల్లమ్మాళ్ కళ్ళు తడిసిపోయాయి. కాని ఆ వాడిన మొహంలోని దృఢ సంకల్పం రవంతైనా తగ్గలేదు. ఆవిడ అంతరాత్మలో పాతుకుపోయిన హఠం ఇంకా అలాగే ఉంది. ఇప్పుడుకూడా శిధిలమైన ఒక పురాతన కోవిలలాగ ఒక అపూర్వమైన శోభ ఆమెలో కనిపించింది.

“కృష్ణా, నీకు తెలీదా? ఇక్కడే ఉండాలన్నా నాకు బిడియం గానే ఉంటుంది.”

మారుమాట చెప్పాలని కృష్ణన్ తొందరపడ్డాడు; అంతలో అల్లుడు జోక్యం చేసుకున్నారు.

“మామీ, మీరేమంటున్నారు? మీరెక్కడికి వెళ్తానంటున్నారు? ఇక్కడ ఉండడం మీ బాధ్యత,” అని అతను నొక్కిచెప్పారు.

“నా బాధ్యతని నేనెలాగ నెరవేర్చానని అందరూ చూసారుగా?” అని చెల్లమ్మాళ్ నొచ్చుకుంది. వెలితిగా నవ్వేసి, మళ్ళీ వెక్కి వెక్కి ఏడ్చింది.

తను చేసిన పాత తప్పులకి పరహారం లేదని ఆ తల్లి తపించిపోతోంది.

కొంచెం సమయం తరువాత ఆవిడ ఏడ్పు మానుకుంది. మొహంలో శోభ కనిపించింది; కాని మొండితనం పోలేదు.

“అది కన్న పిల్లల్ని నేను చూసుకుంటాను. కాని, కృష్ణా, నీకు ఒక చిన్న మనవి. ఒక గోశాల లేక కారు షెడ్డు - ఏదైనా సరే, నాకని ఒక జాగా తప్పక కావాలి. అద్దెకి దొరుకుదుందేమో చూడు!”

‘ఉమా నవ్వుతోందా? ఎక్కడ?’

కృష్ణన్ ఆలోచించాడు.

‘అన్నయ్యా, అమ్మకి భయం, నీకు బోధపడిందా? మనసంటే ఎంత చురుకుగా పని చేస్తుందో చూసావా? ఈ కుటుంబంలో అధికారం చెలాయించడానికి ఇంకొక ఆడది రావొచ్చు! మగవాళ్ళకేం బాధ? పెళ్ళాం పోతే కొత్త అల్లుడు సిద్ధంగా ఉన్నాడుగా!”

ఉమా నవ్వుతున్నట్టు కృష్ణన్కి భ్రమ కలిగింది. తల్లిని నిర్ఘాంతపోయి చూసాడు.

అమ్మ ఏం అంటోంది?

“అల్లుడుగారు కొత్త అల్లుడుగా మారేవరకూ ఇక్కడ ఉండడం నాకు చేతకాదు! కృష్ణా, విను, ఈ ఊరులోనే నాకొక జాగా చూడు. ఉమా ఉన్న ఈ ఉరు వదలి మరెక్కడికీ వెళ్ళడానికి నాకిష్టం లేదు!”

‘అమ్మకి ఎంత కల్పనాశక్తి!’ అని కృష్ణన్ నివ్వెఱపోయాడు. ఎంత వివేకం, ఎంత ముందుజాగ్రత్త! కాని ఆవిడ సుఖమంటూ అనుభవించలేదు. పాపం, ఉమాని నమ్ముకుంది!

గతించిన చెల్లెల్ని గుర్తుచేసుకొని కృష్ణన్ మళ్ళీ రెండు కన్నీరు బొట్లు విడిచాడు.

** ** **

గతించిన చెల్లెలు గురించి తనకెటువంటి అపార్థమూ లేదు. అలాగే తన్ను త్యజించిన తల్లి గురించి అతనికి క్షోభ లేదు. తల్లికి ఎది ఇష్టమో, అదే కానీ, ఆక్షేపించవద్దు. ఆవిడ మొండితనం సాగనీ!

“కృష్ణన్, నాకు మీరేం అడ్వాంన్సు ఇవ్వవద్దు! మీ అమ్మగారు నా ఇంటిలో ఉండడానికి నేను ఎంత పుణ్యం చేసానో? ఆవిడ నన్ను తన కొడుకులాగ చూసుకున్నారు!” అని పొగడుతున్నతను మాటలు విని కృష్ణన్ ఒక చిరునవ్వు నవ్వాడు.

********

**(మూలం ప్రచురణ కావేరీ, నవంబరు, 1952)**

# వెంటాడే ఆలోచనలు

ఎఱ్ఱమన్ను పూసిన ముగ్గులున్న ఇంటిముందు ఆ టాక్సీ వచ్చి ఆగింది. వెంటనే వీధిలో, పరిసరాల్లో, ఇరుగుపొరుగుల ఇళ్ళలో, ఒకటే సందడి. సంతృప్తితో రంగనాథన్ కారునుంచి దిగి, తన భార్య దిగడానికి సాయం చేసాడు. ఆమె బిడియం, చిరునవ్వుతో దిగినవెంటనే, ఒక వయసు చెల్లిన ముత్తైదువ దంపతులకి ఆరతి ఇచ్చి స్వాగతం చెప్పింది. దంపతులు కుడికాలు ముందుకు పెట్టి గృహ ప్రవేశం చేసారు. ఆ దృశ్యం చూసి సీతమ్మ మొహం ఆనందంతో వికసించింది. “రామ్మా!” అని కోడలుని ఆహ్వానించి, దంపతుల మర్యాద అంగీకరించినప్పుడు ఆవిడ నోటినుంచి ఏ మాటా రాలేదు. కొంచెం సర్దుకొని పక్కనున్నవాళ్ళని చూసి “వచ్చేసింది, మా తంగం!”[1] అని గర్వంతో అంది. “దానిపేరు తంగం కాదమ్మా! దాని పేరు ముత్తులక్ష్మి!” అని భార్యని చూస్తూనే కొడుకు రంగనాథన్ నవ్వాడు.

సీతమ్మ కూడా నవ్వేసింది. “అది నాకు ఎప్పుడూ తంగమే! మా రోజుల్లో ముత్యాలకీ, వజ్రంకీ, విలువ లేదు. బంగారమే ప్రసిద్ధి! అది నీకు ముత్యంగా ఉండనీ, నాకుమాత్రం నా కోడలు లక్ష్మి, బంగారం,!” అని అన్న తల్లి మొహం చూసి రంగనాథన్ తన చూపు మళ్ళించుకున్నాడు; తన ఆశ నిరవేరిందని తల్లి తనకి వక్కాణించి చేప్తోందని సంతోషించాడు.

ముత్తులక్ష్మికి పెళ్ళిలో కానుకగా ఆమె తల్లిదండ్రులు వధువుకి సువర్ణ ఆభరణాలే - వడ్డాణం, గాజులు, గొలుసులు, అని దండిగా - చేసిపెట్టారు. నిగనిగమని కళ్ళకి కనిపించినట్టు చెవులకి వజ్రపు కమ్మలు, ముక్కుపుడక లేకపోతే ఎలాగ? “మిగతా నగలు ఉన్నా లేకున్నా ఒకటే, ఈ లాంఛనాలు ఏం గొప్ప?” అని చాలామంది సీతమ్మతో ఫిర్యాదు చేసారు.

“లాంఛనాలు గురించి నేను ఏదీ చెప్పనమ్మా! వాళ్ళు అన్నీ సరిగ్గానే చేసారు. ఇవన్నీ పరంపరగా మనకి తెలిసిన మంచి నగలేకదా? ఉత్తికే ఏమీ అనకూడదు,

---

[1] ‘తంగం’ అంటే తమిళంలో బంగారం. యువతిని ముద్దుగా పిలిచే పేరు

కావాలంటే నేనే కోడలికి ముక్కుపుడకా, చెవికి వజ్రపు కమ్మలూ చేసి పెడతాను!" అని సీతమ్మ అంది.

"బాగుంది నీ వాలకం! గౌరవం కావాలని అడగడానికి కూడా నీకెందుకు భయం?" అని కొందరు ఆవిడని ఎగతాళి చేసారు. కాని సీతమ్మ లక్ష్యం చెయ్యలేదు; ఇప్పుడు కోడలు ఇంట్లోకి ప్రవేశించినప్పుడు తన సంతృప్తిని బాహాటంగా తెలియజేసినందుకు ఆమె సంతోషించింది.

ఊరుకీ, సీతమ్మకీ ఎప్పుడూ పొత్తు లేదు. అదొక చిన్న గ్రామం. ఎంత అల్పమైన విషయమైనా సరే దానిగురించి ఊరులో అనేక వివరణలు చోటుచేసుకుంటాయి. కొన్ని కారణాలవలన రంగనాధన్ పెళ్ళి కొంచెం ఆలస్యంగా జరిగింది. ఆ అనివార్య కారణాలు గురించి ఊరంతా చాటవద్దని సీతమ్మ నోరు మూసుకుంది. "వాడికి ఎప్పుడు పెళ్ళైనా సరే, సమయం వస్తే జరుగుతుంది. ఇప్పుడేగా అబ్బాయి గ్రామంలో స్థిరపడ్డాడు? కొంతకాలం వాడు నా వంట అనుభవించనీ!" అని ఆవిడ నవ్వుతూ ఊరు సద్దు అణచింది. ఇతరుల కబుర్లు తన సొంత కబుర్లుగా చర్చించే అలవాటు సీతమ్మకి లేదు; అది ఆవిడ స్వభావం.

కాని ఇతరులు సీతమ్మని విమర్శించుతూనే ఉన్నారు. "కోడలని వస్తే కొడుకుమీద చెలాయించే అధికారం ఏమౌతుంది? ఒకటే కొడుకు కదా, రాబోయే కోడలు గురించి ఆవిడకి దిగులు, భయం . . . " అని వాళ్ళు రకరకాల వదంతులు లేపారు. ముత్తులక్ష్మిని ఆవిడ 'తంగం' అని ముద్దులాడినప్పుడు వాళ్ళ ధోరణిలో మార్పు కనిపించింది, విమర్శన దిశమారింది. "చూసావా, ఈవిడకి కొత్తగా వచ్చిన కోడలంటే ఎంత అభిమానం! చూస్తూ ఉండు, కాలక్రమంలో ఆవిడ ఎన్ని బాధలు పడవలసి ఉంటుందో ఎవరికి తెలుసు?" అని వాళ్లు సవాలు చేసారు.

తన కాపురం బాగా వర్ధిల్లుతోందని, అందుకు తన తల్లీ, భార్యా దోహదం చేస్తున్నారని రంగనాధన్ సంతోషించాడు; దేవుడికి తన కృతజ్ఞత చెప్పుకున్నాడు.

"అమ్మా, నేనే వండుతాను," అని అంటుంది అతని భార్య.

"బాగుంది! నువ్వేకదా వంటలో నాకు బాగా సాయం చేస్తున్నావ్? నాకేం చిక్కూ లేదు!" అంటుంది సీతమ్మ.

"అమ్మా, ఇవాళ ఒక రోజైనా నేను వండుతాను," అని బతిమాలుతున్నట్టు కోడలు అడుగుతుంది.

"వంటకి మడి - పరిశుభ్రత - చాలా ముఖ్యం. నీకు అవన్నీ తెలీదు! పిల్లలు పుట్టినతరువాతే నీ మడి నాకు సాయం చేస్తుంది!" అని సీతమ్మ లక్ష్మి కోరికని కొట్టి పారేస్తుంది.

'పిల్లలు' అనే మాట వినగానే, అత్తగారి అభిమానం గ్రహించగానే లక్ష్మి మొహం సిగ్గుతో ఎఱ్ఱబారిపోతుంది. ఒక చిరునవ్వు నవ్వి మరేం అనదు.

లోకాచారంగా అధికారం చెలాయించకుండా ఆదరణ చూపే అత్తగారు తనకి లభించినందుకు లక్ష్మి మురిసిపోయింది, గర్వపడింది. "నీకేం తక్కువ? నీ అత్తగారేమో అత్తగారుగా అధికారం చూపే మనిషి కాదు!" అని ఆమె స్నేహితులు పొగడారు. అత్తగారికి కావలసిన సాయం, భర్తకి ఇష్టమైన సేవలు చేస్తూ, లక్ష్మి సంతృప్తితో కాపురం సాగింది.

కాలక్రమంలో సీతమ్మ నానమ్మ ఐంది. మొదట మనవడు, ఆ తరువాత మనవరాలు పుట్టారు. కాని సీతమ్మ ముసలమ్మలాగ వాళ్ళని ముద్దులాడుతూ ఉత్తికే వసారాలో కూర్చోలేదు. లక్ష్మిని, పిల్లలని అణచుకుంటూ ఇంటి పనులు తనే నిర్వహించింది. "ఇక నేను వంట చేస్తానమ్మా - ఎన్నిరోజులు ఇంకా మీరే అన్నీ చేస్తారు? నేను మడితో అన్నీ చేస్తాను!" అని లక్ష్మి నవ్వుతూ అంటుంది; నవ్వకుండా బతిమాలుతుంది; అడిగినప్పుడు అందులో కొంచెం మొండితనం కూడా ఉంటుంది.

"వద్దమ్మా, లక్ష్మి! ఈ రోజుల్లో ఎన్ని వ్యాధులు! రెండు పిల్లల తరువాత నువ్వూ జాగ్రత్తగా ఉండాలి! నేనెందుకు వూరికే ఉండాలి, చెప్పు! ఎందుకు నువ్వే అన్నీ చెయ్యాలి? నేనుగాని మంచమెక్కితే, నీకది ఉండనేవుంది, అవునా?" అవి సీతమ్మ అలవాటుగా తన పాట పాడుతుంది.

"మీరే రోజూ వంట చెయ్యడం, వడ్డించడం, అన్ని పనులూ చేస్తే, నాకు సిగ్గుగా ఉంది!" అని ఒకరోజు లక్ష్మి మనసు విప్పి చెప్పేసింది.

"మరి అన్నిపనులూ నువ్వే చేస్తూంటే నేను మాత్రం ఉత్తికే కూర్చోవాలంటున్నావా?" అని నవ్వుతూ సీతమ్మ ఎదురుప్రశ్న వేసింది.

తల్లి, భార్యా మధ్య ప్రేమానురాగాలతో జరిగే ఈ పరివర్తనలు విని రంగనాధన్ సంతోషించాడు. పిల్లలతో ముచ్చటలతోబాటు అనుగుణమైన వాతావరణం ఆ ఇంటిలో పుష్కలంగా ఉందని గ్రహించాడు.

ఆ రోజు లక్ష్మి వంట. అవాళ దాన్ని రుచిచూడడానికికూడా సీతమ్మ ఇంట్లో లేదు. ఎవరో బంధువుల ఇంట్లో ప్రసవంకి సాయం చెయ్యాలని సీతమ్మ వేరే ఊరుకి వెళ్ళిపోయింది. మనం కథల్లో సాయంకి తరచుగా ఒక అత్త రావడం చదువుతాం కదా? అలాగే రంగనాధన్ తల్లికూడా వెళ్ళడం జరిగింది. రంగనాధన్ సరదాగా తల్లికి అదే చెప్పాడు. ఆవిడ నవ్వుకుంటూ "అవును, కథలు చదివిన తరువాతే వీళ్ళకి అత్త జ్ఞాపకంలో వస్తోంది కాబోలు! నేను వెళ్ళి త్వరలో వస్తాను!" అని చెప్పి వెళ్ళింది. ఆ దినం లక్ష్మి వంటలో తన ప్రావీణ్యం చూపింది.

"అబ్బా, నీ వంట బ్రహ్మాండంగా ఉందే!" అని రంగనాధన్ భార్యని పొగడాడు.

లక్ష్మి ఏమీ అనక ఎంగిలి మింగింది.

"నేను ఉత్తికే, సరదాకి అనలేదు! నిజంగానే ఇవాళ భోజనం చాలా రుచిగా, అమోఘంగా ఉంది," అని రామనాధన్ మళ్ళీ అన్నాడు.

"ఇక నేను ఏం చేస్తానో తెలుసా?" అని లక్ష్మి అడిగింది.

"ఏమిటి?"

"వినండి. ఇక నేను అమ్మని వంట చెయ్యనివ్వను! మడి కట్టుకొని నేనే వండుతాను. ఇక ఎన్ని రోజులు ఇలాగే గడపడం? ఇంట్లో రెండు పిల్లలున్నారు! రోజూ అత్తగారు వండి నేను భోంచెయ్యడమా? బాగుంది!"

రంగనాధన్ నవ్వాడు. "నీకు పరుగెడుతూనే భోజనం చెయ్యాలని ఉంది. అమ్మకి నిల్చొని భోజనం చెయ్యడం ఇష్టం లేదు. ఇప్పుడు గభీమని అమ్మ మనసు మారుతుందా ఏమిటి?" అని అడిగాడు.

"మీకు తెలీదు, ఊరులో చాలామంది ఏమంటున్నారో, తెలుసా? నేను అత్తగారినుంచి పని గుంజుతున్నానని మాటాడుకుంటున్నారు! అమ్మనీ వాళ్లు చులకన చేస్తున్నారు! మనం ఎలాగ ఉండాలో అలగుంటే ఏ బాధా లేదుకదా?" అని లక్ష్మి అన్న మాటలు విని రంగనాధన్ చకితమయ్యాడు. "అత్తా, కోడలు

అన్యోన్యంగా ఉండడం చూసి వాళ్ళకి అసూయ!" అని భర్త అన్నప్పుడు లక్ష్మి అతనితో ఏకీభవించలేదు.

"ఈర్ష్య, అసూయ - ఏదైనా సరే, వాళ్ళ మాటల్లో న్యాయం ఉందని మనం ఒప్పుకోవలసిందే! పుట్టినిల్లులో ఉన్నట్టు అత్తవారింట్లో నేను విచ్చలవిడిగా ఉంటే బాగుంటుందా, మీరే చెప్పండి! 'సరే, మనం ఉండేది పట్టం, ఏదో డ్రామాలకీ, సినిమాలకీ, వెళ్తున్నాం అంటే ఇంటిపనుల గురించి ఆలోచించవద్దు!' అని మనం అనగలం. కాని మనం ఉండేది ఇరుగుపొరుగుల మధ్య, అవునా?"

లక్ష్మి ప్రశ్న విని రామనాథన్ ఆలోచించాడు. ఊరుకి తగినట్టు జీవించాలని ఆమె వాదన. తన తల్లి స్వతంత్రవాది. ఇప్పుడూ, ఇంతకుముందూ ఊరులో నలుగురు ఆవిడ గురించి విమర్శించడం అతను విన్నాడు. లక్ష్మికి సాంప్రదాయకంగా, ఇంటిలోనూ, సమాజంలోనూ, అందరూ తన్ను పొగడే విధంగా కాపురం గడపాలని ఆశ. 'అత్తగారికి సేవ చెయ్యాలి, రెండు పిల్లలకి తల్లిగా నేను నా బాధ్యత నెరవేర్చాలి!' అనే యాతన ఆమె మనసులో లోతుగా పాతుకుపోయింది. తరువుకి కాయ భారం కాదు; తనకేం బాధా లేదు, తనే అన్నీ చెయ్యాలని ఆమెకి అపేక్ష ఉంది.

తల్లి ఊరుకి తిరిగివచ్చే వార్త అందగానే తన భార్య కోరిక నెరవేరదని రామనాథన్ ఊహించాడు. ఎందుకంటే సీతమ్మ తను రాసిన ఉత్తరంలో తన ఆతురతని అంత బాహాటంగా తెలియజేసింది. తల్లికున్న ఆతురత చూస్తే - అదే వంట చేయబోతున్నట్టు - అతనికి అనిపించింది.

సీతమ్మ ఊరునుంచి తిరిగివచ్చింది. రాగానే ఆవిడ ఏమందో తెలుసా? "అబ్బా, ఇక మనింటి కట్టెల పొయ్యిలో ఎప్పుడు వండుతానని నాకు అనిపించింది! ఆ ఊరులో నాకు ఎండు కట్టెలు కనిపిస్తేనా? అక్కడ బొగ్గుల పొయ్యే వాడాను!" అని విసుగ్గుంటూ అంది. ఇక్కడ మంగళప్రదంగా ఉన్న మట్టి పొయ్యి ఆవిడని ఒక చంటిపాపలాగ ఆకర్షించింది.

"అమ్మా, ఊరునుంచి వచ్చిన అలసట పోనీ! రెండు రోజులు నా వంట రుచి చూడండి!" అని బతిమాలుతూ పెరడులో బావినుంచి నీళ్ళు తోడుతున్న అత్తగారి చెయిలోని బిందెని లాగడానికి లక్ష్మి ప్రయత్నించింది.

"నాకేం అలసట? అక్కడ నాకు ఎటువంటి బాధ్యతా, అలసటా లేదు! సాయంకి బోలెడుమంది, వాళ్లే నాకన్నీ చేసారు. ఇక్కడేమో నువ్వు ఒంటరిగా అన్ని పనులూ చేసావ్, బాగా చిక్కిపోయావ్! నీకే రెస్టు కావాలి!" అని అంటూ సీతమ్మ నొయ్యినుంచి ఎడతెగకుండా నీళ్ళు తోడి, స్నానం చేసి, వంట చెయ్యడానికి సిద్ధమైంది. లక్ష్మి మొహంలోని నీరసం, అస్వస్థతకి  కారణమేమిటి? రామనాధన్ భార్యకున్న ఆశని గ్రహించాడు; తల్లికున్న అనురాగం ఊహించాడు; తల్లికి విశ్రాంతి ఇవ్వాలని లక్ష్మికుంది, కాని కోడలుకి శ్రమ ఇవ్వడం తన తల్లికి ఇష్టం లేదు. ఈ పరిస్థితిని - కుటుంబంలో పైకెత్తిన ద్వజ స్తంబంలో ఎగురుతున్న పతాకంతో - సరిపోల్చవచ్చా?

పాపం, రంగనాధన్ అలాగే అనుకున్నాడు. కాని ద్వజ స్తంబం శిఖరంకి పతాకం దూకడానికి ఒక నిమిషమే పట్టుతుంది; అది దిగడం మెల్లగానేకదా జరుగుతుంది?

ఆ తరువాత  లక్ష్మి మరేం అనక ఊరుకుంది. అత్తగారి మనసు ఆమెకి తెలిసిపోయింది. ఐతే మరి, ఆమె మొహంలో ప్రశాంతి కనిపించదేం? కళ్ళలోని తళుకు ఏమైందని? భర్తని ఆమె చూసిన చూపులో ఆహ్లాదం లేదు. ఇవన్నీ గర్భిణి స్త్రీల లక్షణాలు కావు: కొన్నిసార్లు ఆమె కళ్ళు తడిసిపోయినట్టు కనిపిస్తాయి; మొహం వాడిపోతుంది; మాటాడితే, నవ్వితే అందులో అపేక్ష కానరాదు.

ఆ స్వభావమే సీతమ్మకి జన్నతహా ప్రాప్తం అనాలి. ఆవిడకున్న సభ్యతకి లభించిన మర్యాద, మాన్యత కొంచెం తక్కువే. అది రంగనాధన్కి తెలుసు.

రంగనాధన్ అబ్బాయికి అక్షరాభ్యాసం చేసారు. లక్ష్మి పుట్టినిల్లునుంచి పెద్దలు లాంఛనాలతో వచ్చి, నాలుగురోజులు ఉండి వెళ్ళారు; లక్ష్మిని కానుపు కోసం ఊరుకి పంపించమని అడిగారు. మూడవ ప్రసవం అత్తగారింటిలోనే జరగడం సాంప్రదాయమని సీతమ్మ చెప్పినప్పుడు వాళ్ళు సంతోషించలేదు. "వియ్యంకుల మధ్య ఈ గడబిడ ఎందుకు?" అని అడిగారు, విసుగ్గున్నారు. ఇటీవల తల్లి, భార్య మధ్య జరిగే పరివర్తనలు చూసి ఆనందించిన రంగనాధన్ ఆ సరసమైన మాటలు క్రమక్రమంగా అణగిపోవడం గ్రహించాడు.  దానికి బదులు అప్పుడప్పుడు అప్రియ, నికృష్టమైన మాటలు విన్నాడు. ఒక రోజు సాయంకాలం ఇంటికి వచ్చినప్పుడు

రంగనాథన్ భార్యతో ఒక పాలేరు గురించి నవ్వుతూ అన్నాడు: ". . . వాడు మొదట ఒక అబద్ధం చెప్పాడు; అంతే, ఆ తరువాత చాలా అబద్ధాలు చెప్పడం వాడికి అలవాటైపోయింది!"

"అవును, ఏదైనా ముందు అలాగే ఆరంభమౌతుంది!" అంది లక్ష్మి. "కూలి లేకుండా మనకి తమలపాకులు దొరుకుతున్నాయి. అందుకని మనకి ఇంటింటికీ వెళ్ళి, కట్టలు కట్టలుగా తమలపాకులివ్వాలని ఆశగా ఉంది. కాని మన ఆచారంకి తగినట్టుగా వక్కపొడి లేకుండా తాంబూలం ఇవ్వకూడదు; అందుకే మనం వక్కపొడి కూడా ఇస్తున్నాం! వక్కపొడికి ఎంత ఖర్చు చేస్తున్నాం అని మనకి గుర్తు లేదు! మనకని ఒక పోకచెట్టు తోట ఉంటే ఎంత బాగున్ను!" అని ఆవేశం, నవ్వుతో అంది.

అది విని పక్కనేవున్న సీతమ్మ అదిరిపడింది. "లక్ష్మి, నీవేమంటున్నావ్? నలుగురికి తమలపాకుతో వక్కపొడి ఇస్తే మంచిదేకదా? . . . సరే, నేను మరేం అననులే! . . . ఒక మాటకి నాలుగు మాటలు చెప్పవలసి వస్తుంది!" అని అంటూ చెయిలో నూనెగిన్నెతో సీతమ్మ కోవిలకి బయలుదేరింది.

"భలే, బాగుంది మీ ముచ్చట్లు, వాదం! . . . 'ఒక అబద్ధం, నాలుగు అబద్ధాలు!' అని నేను అనగానే మీకూ అదే ఆలోచన అన్నమాట!" అని రంగనాథన్ బాహాటంగా నవ్వేసినా ఇద్దరికీ మధ్య ఘర్షణ చూసి బాధపడ్డాడు. లక్ష్మి సానుభూతితో భర్తకి చెప్పింది: "తమలపాకుతో వక్కపొడి ఇవ్వడం శుభకార్యం, 'అది కూడదు!' అని నేననను. కాని అలాగే మరెన్నో ఉన్నాయి. వంటకి కట్టెలు మనకి కూలీ లేకుండా వస్తున్నాయి. కాని కట్టెలు తీసుకువచ్చే బండివాడికి రెండు రూపాయలు ఇవ్వాలే! మీకు జ్ఞాపకం ఉందా? 'పాపం, పేద కుటుంబం!' అని జాలి పడి ముందటి వారం ఒక బండినిండా కట్టెలు ఒక ముత్తైదువకి ఇచ్చాం; ఆవిడ ఆ బండికి కూలీకూడా ఇవ్వకూడదా? అదీ మనమే ఇచ్చాం! ఇలాగే ఎన్నో చిల్లర ఖర్చులు! వీటిగురించి మనకి అవగాహన లేదు, కాని తక్కినవాళ్ళు చూస్తున్నారు! ఎదిరింటి ముసలమ్మకి ఎంత లోకపరిచయం! ఆవిడ నన్నడిగినప్పుడు నాకేం చెప్పాలో తెలియలేదు!" అని లక్ష్మి అంది.

“అమ్మకి లేని బాధ ఎందుకా ముసలమ్మకి?” అని రంగనాథన్ గొణుక్కున్నాడు.

“దానిగురించికూడా ఆవిడ మాటాడారు. ఆ తరువాత నన్నడిగారు: ‘నీ అత్తగారికి ఒకడే కొడుకు; డబ్బుగరించి విచారం లేదు. కాని నువ్వలాగ ఉంటే సరిపోతుందా?’” అని తన మనసు విప్పి లక్ష్మి చెప్పింది. అది విని రంగనాథన్ మనసులో భారం ఎక్కినట్టనిపించింది.

మరికొన్నిరోజులలో ఆ ఇంటిలో ఇంకొక అనుభవం! సీతమ్మ జ్వరంతో మంచమెక్కింది. మనోవ్యధ వలన తల్లి దేహంకి హాని కలిగిందేమో అని రంగనాథన్కి భయం కలిగింది.

ఇప్పుడు లక్ష్మి వంటగది బాధ్యతని తీసుకుంది. బాధ్యత అంటే పూర్తిగా, అన్ని విధాలుగా ఆ హోదాని నిర్వహించడం తనకి సాధ్యం అని రుజువు చెయ్యడానికి ఇదే మంచి తరుణం అని తెలుసుకుంది. కొన్ని పనులు తనంతట తనే కల్పించుకొని చేసింది. ‘మంచి ఎండ పాడైపోతుందే?’ అని వడియాలు పెట్టింది. అప్పడాలు, చిరుతీళ్లు చేసింది. వంటగదికి, మేడకి, లెక్కలేనట్టుగా నడిచింది. అందుకు ఫలితం? సీతమ్మ జ్వరంనుంచి కోలుకునే సమయం లక్ష్మికి గర్భ స్రావం కలిగింది. మళ్ళీ సీతమ్మకి వంటగదిలో పని; లక్ష్మి సాయం లేకుండా ఆవిడ తనే అన్ని పనులూ చెయ్యవలసి వచ్చింది.

ఇప్పుడే రంగనాథన్ శ్రద్ధతో గమనించాడు. తను మరిచిపోయిన బాధ్యత గుర్తుచేసుకున్నాడు.

“అమ్మా, నువ్వు రెస్టు తీసుకో! కోడలు వచ్చినతరువాత నువ్వెందుకు పని చెయ్యాలి?” అని ఎప్పుడైనా - సరదాగా కూడా - తను తల్లిని అడిగాడా? లేదే? కోడలు లక్ష్మి ఎంత బతిమాలుకున్నా, తన కొడుకు తన్ను ఆ ప్రశ్న అడగలేదని ఆ తల్లికి మనసులో బాధగా ఉందా? అధికారం చెలాయించే అత్తగారంటే కోడలుకి ద్వేషం అనే భావనతో అతని తల్లి విశ్రాంతి తీసుకోకుండా మౌనంగా ఉండడం రంగనాథన్ పొరబాటు అనవచ్చా?

తల్లికి రంగనాధన్ చెప్పాడు: "అమ్మా, నువ్వు జ్వరం అని ఎప్పుడూ మంచమెక్కలేదు. ఇక నీకు విశ్రాంతి కావాలి. ఇన్నిరోజులూ నీకు పని చెయ్యడం బాగా అలవాటైపోయింది. ఇక లక్ష్మి కూడా పనిచేసి కోలుకోవాలి!" అన్నాడు.

"అలాగే కానీ!" అని సీతమ్మ ఒప్పుకుంది. తను ఇంతకుముందే తల్లితో మాటలాడివుంటే ఎంత బాగున్ను అని రంగనాధన్ నొచ్చుకున్నాడు.

లక్ష్మి కోలుకున్న వెంటనే సీతమ్మ వంటపని మానుకుంది. కాని కొన్నిరోజులలోనే మళ్ళీ వంటగదిలో బాధ్యత కావాలని అడిగి తీసుకుంది. "నాకేమో పిచ్చి పట్టుకున్నట్టుంది!" అని గొణుక్కుంది.

తడిసిన కళ్ళతో లక్ష్మి మళ్ళీ సీతమ్మని వేడుకుంది.

"సరేలే, నువ్వే అన్నీ చెయ్!" అని సీతమ్మ మళ్లీ వెనకాడింది. కాని పెరడుకి, వసారాకి వెయ్యసార్లు నడవడం ఆవిడ మానుకోలేదు. ఇరుగుపొరుగులకి వెళ్ళినా, ముచ్చటలుగా ఏమీ మాటాడక నిమిషాల్లో ఇంటికి తిరిగి వచ్చేసింది. "ఇదెలాగో ఉందే?, అదెలాగో ఉందే?," అని నిత్యమూ ఏదో గొణుక్కుంటూ ఇల్లంతా తిరిగి తిరిగి ఆరసించింది. రంగనాధన్ విస్తుబోయాడు: 'ఇంటిపనులు చెయ్యడానికి అభ్యాసం కావాలంటారు; కాని నా తల్లికి విశ్రాంతి అనుభవించడం ఎంత కష్టంగా ఉంది?'

ఇంతలో ఇంకొక విపరీతం. ఇంటిలోనే తిరిగి తిరిగి రావడం వలన తన మడికి హాని అని సీతమ్మ తప్పులెన్నడం ఆరంభించింది. 'అయ్యో, ఎక్కడ చూసినా ఎంగిలిమయం!' అని అల్లాడుతూ రోజు నాలుగుసార్లు స్నానం చేసింది. తడిసిన బట్టలే మళ్ళీ మళ్ళీ వాడడం వలన కాబోలు మళ్ళీ జ్వరం పట్టుకుంది. సరిగ్గా విశ్రాంతి లేకపోవడం వలన ఒడలులో బలహీనత ఎక్కువైంది. అప్పుడప్పుడు అప్పడాలు, ఊఱుగాయ, చిరుతిళ్ళు చెయ్యాలంటే సీతమ్మ వంటగదికి వస్తుంది, చిల్లర పనులు కూడా చేస్తుంది. కాని సీతమ్మలో అలవాటుగా కనిపించే చురుకతనం లేదు. గర్భ స్రావం తరువాత లక్ష్మి తరచుగా కడుపునొప్పితో బాధపడింది.

ఊరులో జనులు ఏమంటున్నారు?

"ఎద్దులాగ చాకిరీ చేసి ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటే ఎవరికి లాభం! తరచుగా మంచమెక్కడం ఆవిడకి అలవాటైపోయింది!" అని సీతమ్మని వాళ్ళు

నిందించారు. "కోడలు ఇన్నిరోజులూ సుకుమారంగా ఉంటే, ఇప్పుడు గభీమని దానికి త్రాణ రావడం ఎలా సాధ్యం? ముందునుంచి సీతమ్మలో అత్తగారుగా ఆధిపత్యం చేసే అలవాటు లేసేలేదు! అందుకే లక్ష్మి కూడా తగిన కోడలుగా లేదు!" అని వాళ్ళు ముత్తులక్ష్మిని కూడా నిందించారు. తల్లి, భార్య అస్వస్థతతో బాధ పడుతున్నారు, దానితోబాటు ఈ మాటలు విని రంగనాధన్ చిన్నబోయాడు. 'అమ్మకి మంచి గుణం ఉంది, కాని ఏం లాభం?' అని విసుగ్గున్నాడు. మాడిన పేజీలన్నీ విడిపోయిన తరువాత చెయిలో ఉన్న గ్రంధం గురించి ఎందుకు గర్వపడాలి? చలిగాలి ఆ కుటుంబంని పూర్తిగా ఆవరించుకున్నట్టు సూచనలు కనిపించాయి. క్రమేణ సీతమ్మ ఒక రోగిలాగే మారిపోయింది. వ్యాధిని అడ్డగించే బలం ఆవిడకి లేనట్టు కనిపించింది.

ఒకరోజు ఒక ఆంగ్ల వార్తా పత్రిక చదువుతుంటే రంగనాధన్ ఒక కటువైన నిజం గుర్తుచేసుకున్నాడు.

"బాధ్యత అంటే బలం! 'అధికారం చెలాయించడానికి బలం!' అన్న మాట!"

ఆ వాఖ్యంలోని నిజం అతని గుండెలో స్థిరపడిపోయింది!

'బాధ్యత త్యజించగానే అమ్మకి బలం పోయిందా?' అనే ఆలోచన రాగానే రంగనాధన్ తనలో తనే నవ్వుకున్నాడు. కాని వెంటనే అతనికు దిగులు పట్టుకుంది:

'అంటే . . . తల్లి హక్కుకూడా పోగొట్టుకుందా?'

మళ్ళీ ఆలోచించాడు: 'అవును, నిజం!'

ఒక పాలేరు వస్తున్నాడు. 'ఎన్ని కొబ్బరికాయలు కావాలమ్మా?'అని అడుగుతున్నాడు. వాడికి ఒక అంచనా కావాలి, అంతే. సీతమ్మ చెప్తోంది. కాని దాన్ని ఖాయపరచడం, మార్చి చెప్పడం ఎవరు? లక్ష్మి. ఇంటిలో సామగ్రి గురించి ఎద్దైనా సరే, లక్ష్మికే తెలుసు. ఇంతకుముందు పనిమనిషి వచ్చాడంటే వాడు సీతమ్మతోనే మాటాడేవాడు. ఇప్పుడు లక్ష్మిదగ్గర ఏం కావాలో తెలుసుకొని, ఆ పని అవగానే, పారిపోతున్నాడు.

చిక్కు ఏమిటని రంగనాధన్ గ్రహించాడు: 'ఇందుకేనా, తెలిసో లేక తెలియకుండానో, అతని తల్లి, భార్య బాధ్యత కావాలని కోరారు? అవును,

'బాధ్యత'కి నేపద్యంలో 'హోదా' ఉంది! తన తల్లి ప్రాణంని అణచేది ఈ విశ్రాంతి! విశ్రాంతివలనే ఆవిడ మనసూ, దేహమూ, ప్రాణమూ అణగిపోయాయి!

"అమ్మా, ఇక నీకే అన్ని బాధ్యతలు!" అని నమ్మకంతో తల్లికి చెప్పే సమయం రావాలని రంగనాధన్ కాచుకొనివున్నాడు; ఆవిడ కొంచెం తేరుకున్న తరువాత చెప్పాలి, అప్పుడే నమ్ముతుంది.

కాని ఆ సమయం రాలేదు.

"అమ్మా, నీకు విశ్రాంతి కావాలని నేను అన్నాను. కాని నువ్వేమో అన్ని బాధ్యతలు మాకే వదలేసి వెళ్ళిపోయావే!" అని రంగనాధన్ ఏడ్చే దినం వచ్చింది.

తల్లి అంతిమక్రియలు పూర్తి అవకముందే ఇంకోక మానసిక వ్యధ; లక్ష్మికి మళ్లీ గర్భ స్రావం. ఆ తరువాత తరచుగా లక్ష్మి అనారోగ్యంతో బాధపడింది. ఒడలులో బలం లేదు.

ఆమె తేరుకోవాలని రంగనాధన్ లక్ష్మితో ఆమె పుట్టిల్లుకి వెళ్ళాడు. భార్యని అక్కడ వదిలేసి ఊరుకి తిరిగివచ్చాడు.

వచ్చిన తరువాత ఒక ఉత్తరం రాసాడు:

"లక్ష్మీ, నీకు జ్ఞాపకం ఉందా? నా అమ్మ కన్నుమూసిన మరుదినం పురోహితులు ఏమన్నారో తెలుసా? 'అది చాలా దివ్యమైన సమయం' అన్నారు. ఆ మాటలు విని నేను ఏడ్చాను. ఇప్పుడూ అలాగే కన్నీరు కార్చుతున్నాను. కాని సంకోచం లేకుండా ఆ పురోహితుడు అన్న మాటలే నేను మళ్ళీ వల్లించుతున్నాను: అవును, మా అమ్మ కన్నుమూసిన వేళ, ఒక శుభ వేళ; అదొక పుణ్యదినం. గడియారంలో నాలుగు గంటలు కొట్టినప్పుడు దేవుడి పేరు వల్లించుతూ అమ్మ తుదిశ్వాసం విడిచింది. నీకది గుర్తుందా? లేకపోతే గుర్తుంచుకో! మీ అమ్మకి చెప్పు! మా అమ్మ పోయినతరువాత దానిగురించి ఎటువంటి అపనిందా నేను సహించలేను! మీ అమ్మ ఎవరితోనో చెప్పిందట, నీ అస్వస్థతకి మా అమ్మ చావే కారణం అని. అవన్నీ చాలా విషపూరితమైన మాటలు! ఆ మాటల్లో ఎంత కటువు, నిర్దయత!

"దాని అత్తగారు ఎవరికో సాయం చెయ్యాలని ఇంకొక ఉరుకి వెళ్ళగానే లక్ష్మిని రోగం పట్టుకుంది!" అని మీ అమ్మ ఉత్తికే ఊసులాడడం ఆపేయాలి. నా తల్లి

అంతరాత్మ గ్రహించే దేవుడు దాన్ని మంచి ముహూర్తంలో తనవశం చేసుకున్నాడు. ఏ రోజు నువ్వు మనసార నీ అత్తగారి సాయం, సహకారం స్వీకరించలేదో, ఆ రోజే నీ దేహంలో వ్యాధి పాకడం ఆరంభించింది అని గుర్తు చేసుకో! మీ అమ్మకి బుద్ధి చెప్పు!”

ఆ ఉత్తరం రాసి రంగనాధన్ పెక్కిపెక్కి ఏడ్చాడు.

తను కన్న తల్లి పరమపదించిన వేళ శుభవేళ అని వక్కాణించి చెప్పవలసిన నిర్బంధం ఏర్పడిన తరువాత రంగనాధన్ ఎలా ఏడవకుండా ఉండగలడు? అత్తగారికి సేవ చేసిన పుణ్యాత్మురాలుగా లక్ష్మిని శ్లాఘించడానికి ఎవరూ లేరని కూడా అతను ఏడ్చాడు.

********

**(మూలం ప్రచురణ: కావేరీ, డిసంబరు 1, 1952)**

# దాంపత్యలో నాటకం

**పెళ్ళి** అనే మాట వినగానే చక్కగా, చెవులకి ఇంపుగా ఉంటే చాలా? ఆడపిల్ల పుట్టగానే 'ఆమెకి ఎక్కడో ఒక భర్త ఉన్నాడు!' అని నమ్మినట్టు, ఈ పెళ్ళి అనే పదంకి యావజ్జీవ బంధం అనే అర్థమూ ఉంది. అదే దాంపత్యం - అందులో ఎన్ని అవస్థలు!

దాంపత్యంని ఎలా వర్ణించడం? అన్ని విషయాలలో మాదిరిగానే దాంపత్యంలోనూ జగడాలు, సర్దుబాటులు ఉంటాయి. కాని వాటికీ ఒక పరిమితి వద్దా?

ఈశ్వర శిక్ష, ఈశ్వర సృష్టి, ఈశ్వర చేష్ట - వీటిలో ఏ ఈశ్వర లీలతో హేమా-రాము దంపతులుకి పొత్తు ఉందో? దేవుడా, ఎవరికి తెలుసు?

నిత్యమూ జగడం, తర్కం, వాదం. వీళ్ళమధ్య చిక్కుకున్న దాంపత్యం చావకుండా గెంటెసలాడుతోంది. ఈ లోకం ఆరంభించిన రోజునుంచి సాగే ఈ ప్రక్రియ మనకి కావలసినప్పుడు అంతమైపోతుందా ఏమిటి?

హేమా, రాము రిక్షాలో ప్రయాణం చేస్తున్నారు. సగం ఫర్లాంగు దూరంలో వాళ్ళకు ముందు ముగ్గురు కలిసి వెళ్తున్నారు.

హేమా: "అదిగో, ఆ ముగ్గురిలోనూ మధ్య కనిపించేది సాంబులాగ కనిపిస్తున్నారే?

రాము: "Impossible! అతను ఊరులో లేరు!"

హేమా: (సూటిగా భర్తకి జవాబు ఇవ్వక) ఏయ్ రిక్షా! కొంచెం వేగంగా వెళ్ళు!

(రిక్షా త్వరగా సాగుతోంది. ముందుకు నడచి వెళ్ళిన ముగ్గరు ఒక దుకాణం దగ్గర ఆగినప్పుడు, రిక్షా వాళ్ళని దాటి వెళ్తోంది.)

హేమా: "చూసారా? అది సాంబువే కదూ? నేను ముందే చెప్పానుగా!"

రాము: "అవును, నిజం! వెనుకనుంచి అంత దూరంలో నీకెలా తెలిసింది?"

హేమా: "అతన్ని నేను రెండుసార్లే చూసాను. కాని అతని జుట్టు శైలి జ్ఞాపకం ఉంది; చూడడానికి అందంగా ఉంటుంది.

రాము: (మౌనం)

(కొంచెం సమయం తరువాత ఇద్దరూ ఒక సినిమా హాలులో కూర్చొనివున్నారు.)

హేమా: "అదిగో, అక్కడ చూడండి! నీలు కూడా సినిమాకి వచ్చింది! సినిమా తరువాత దాన్ని మనం కలుసుకోవాలి!"

రాము: "ఎక్కడ? అది నీలువా? లీలా లాగుందే?"

హేమా: "కాదండి. అది నీలూవే! అదే తరచుగా రేగుపండు వర్ణంలో పట్టుచీరతో కనిపిస్తుంది!"

రాము: "ఓ, అలాగా? సరేలే . . . అదిగో, అదీ నిన్ను చూసేసింది. అది లీలావే, నీలు కాదు!"

(హేమా చూస్తోంది, ఆమె కళ్ళలో చాదస్తం అలముకుంది. అక్కయ్య చీర కట్టుకొని వచ్చిన లీలని చూడగానే కలవరపడి ఒక చిరునవ్వు నవ్వుతోంది.)

హేమా-రాము దాంపత్య నాటికలలో ఇదొక రకం. మగవాళ్ళని సులభంగా పోల్చే హేమా సమర్ధతతో పోటీగా ఆడవాళ్ళని పోల్చే శక్తి రాముకి ఉంది. అర్ధ గంటలో ఇద్దరికీ పరాభవం, జయం! ఇదేం మెచ్చుకోతగ్గిన సమత్వం అనవచ్చా?

ఇలాంటి స్పర్ధలు ఎన్నెన్నో!

రాము క్రాప్ చేసుకొనే పద్ధతి చూసి హేమాకి ఒకటే రోత; దాని గురించి మనసార, నోరు తెరచి, భర్తకి చెప్తుంది. ఆమెకి కళాత్మక అభిరుచి ఉంది. రాము దట్టంగా నాలుగు పక్కలా పెరిగిన జుత్తుని కోసి పారేసి, నడుమున

వికారంగా కనిపించే క్రాప్ మీద వరుసని మాత్రం అలాగే ఉంచుకుంటాడు. దానితోబాటు చెయి పరిమాణమున్న బట్టతలతో, ఒక గోరు పరిమాణం జుత్తురేఖతో, మరేం కేశాలంకారం లేకుండా, నిర్లక్ష్యంగా కనిపించే భర్తని చూడగానే హేమాకి పట్టరాని జుగుప్స కలుగుతుంది. రాము తలని నాలుగు పక్కలా జుత్తు కప్పేసి, అతను చూడడానికి లక్షణంగా కనిపించితేనే హేమా మొహంలో శాంతం చోటుచేసుకుంటుంది. అతని క్రాపు సొగసుగా, తృప్తిగా కనిపించినప్పుడు ఆమెకి దిగిలు ఆరంభమౌతుది. "సరేలెండి, మీ మొహం వికారం చెసుకోడానికి సమయం వచ్చేసిందన్నమాట!" అని ఎత్తిపొడిచి మాటాడుతుంది. రాము చిరచిరలాడుతాడు. ఆమె మాటల్లో న్యాయం ఉండవచ్చు, కాని 'భార్య సలహా నేనెందుకు వినాలి? ఇది నా వ్యక్తిగత విషయం!' అని మొండిగా వాదిస్తాడు. హేమా ఎక్కడైనా వెళ్ళాలని ఆలోచించే సమయం రాము చింపిరి తలతో కనిపిస్తాడు.

సొంత విషయాల్లో స్వతంత్రం కావాలి. కాని ఆమెతో ఏకీభవిస్తే అదేం పొరబాటా, అవమానమా? 'మీ తల వెనుక భాగం ఎలా ఉందని కొంచెం అద్దంలో చూసుకోండి!' అని హేమా అన్నప్పుడు అతను వినకూడదా?

హేమా అనేక విధాల ఉపాయాలు వాడుతుంది. 'మీ ఇంటిలో భార్యతో సంతోషంగా ఉండాలా? ఉద్యోగంలో మీకు పదోన్నతి కావాలా? ఐతే, మా సలూన్ కి రండి!' అనే ప్రకటన అతనికి చూపించి 'అందరు భార్యలు కోరేది భర్త సొగసైన క్రాప్!' అని అంటే అతను వింటాడా? అదేం జరగదు! రాము మొండిపట్టు పట్టాడంటే అంతే!

'ఈ పాడు క్రాప్ నన్ను ఆ రోజుల్లో మోసం చేసింది. నాకు నా బావతో పెళ్ళి చెయ్యాలని ఆలోచించారు. ఒకరోజు వాడు కొత్తగా క్రాప్ చేసుకొని వచ్చి నా ముందు నిలబడినప్పుడు 'వీడినా నేను పెళ్ళి చేసుకోవాలి?' అని నాకు అనుమానం కలిగింది. నాలుగురోజుల తరువాత మీరు వచ్చారు - అప్పుడు మీ క్రాప్ బ్రహ్మాండంగా కనిపించింది. అది చూసి నేను మొసం పోయాను!' అని హేమా రాముతో ఫిర్యాదు చేస్తూందే? అది స్త్రీకి తగిన గుణం అనవచ్చ?

‘అందరు భార్యలు . . .  ‘ అని అతనికి సలహా ఇవ్వకుండా ‘భర్తలందరూ క్రాప్ చేసుకోవడంలో చాదస్తులుగా ఉన్నారు!’ అంటే సరిపోతుందా?

“మన పెళ్ళికి మూల కారణం ఈ క్రాప్!’ అని హేమ సభ్యతతో ఆరంభించగానే, “అలాగా, ఎంత ఘోరం!” అని రాము తిరగబడతాడు.

‘అసలు నేనెందుకు పుట్టాను?’, ‘ఈ పెళ్ళి గాని లేకపోతే నాకెంత స్వేచ్ఛ!’ అని వాపోయే యువతులు చాలామంది ఉన్నారు. కాని తమ పుట్టినరోజు, పెళ్ళైన రోజు మరచిపోకుండా, భర్త బహుమానాలు ఇవ్వరా?’ అని వాళ్ళు తపించిపోతారు!

‘పుట్టినరోజు కొనియాడడం ఎందుకు?’ అని రాము ఎప్పుడో ఒకసారి అడిగాడట! హేమా భర్తకి ప్రతీ సంవత్సరం అది గుర్తు చేస్తుంది. “ఈ వారం నాకు నచ్చిన handbag నాకు కొని ఇచ్చేయండి! వచ్చేవారం నా పుట్టినరోజు వస్తోంది. అప్పుడు పరాకుగా మీరు నాకది కొని తెచ్చినా నేను దాన్ని నూతిలో పారేస్తాను!” అని కేకలు పెడుతుంది. ఇంత పగ ఎందుకు? ఆడ జన్మ అంటే ఇలా ప్రలాపించాలా ఏమిటి?

ఆమె భర్త ఒక  పొరబాటు చేస్తున్నాడు. అతని స్నేహితుడు ఊరులో లేనప్పుడు అతని ఇంటికి వెళ్ళడానికి అగత్యం ఏమిటి? ‘ఎందుకు వెళ్ళకూడదు?’ అని అతని అనుచితమైన వాదం. “అతని భార్యని చూసి మీరు పిచ్చివాడులాగ నిలబడతారు!” అని హేమా అంటే అది పొరబాటా? అది అబద్దమా? “అదంటే నీకు ద్వేషం, అందుకే నేను వెళ్ళాను!” అని రాము చెప్తాడు. అందులో కొంటెతనం లేదూ?

“నా బంధువులగురుంచే ఏమీ అనవద్దు!” అని రాము అంటాడు. హేమా జాడగా వాళ్ళగురించి మూలుగుతుంది. రాము మొహం చిట్లించుకుంటే “నేను సామాన్యంగా లోకంలోమనుషులగురించి మాటాడుతున్నాను. మీకెందుకు రోషం?” అని అడుగుతుంది. ఆమె వాలకంలోనూ కొంటెతనం ఉందికదూ?

ఆఖరికి  వీళ్ళ దాంపత్యంలో తర్కం, వాదం, కలహాలు, అన్నీ కలిసి సమష్టిగా చోటుచేసుకున్నాయి. ఈ అంశాలలో ఏ బేధమూ లేదు!

మోహంకి ఆధారం సౌందర్యం లేక వివేకం కావచ్చు.  సౌందర్యంతో వలపు ఆరంభమైతే, దానితోబాటు మనసు వివేకంని కల్పన చేసుకుంటుంది. వివేకంతో

వలపు ఆరంభమైతే, దానితోబాటు  మనసు అందాన్ని కల్పన చేసుకుంటుంది. అందం, వివేకం - ఈ రెండూ దాంపత్యంలో కలిసి పని చెయ్యాలి. ఇది అసాధ్యమా? ఒకరి ఇష్టాలు, అయిష్టాలు, ఇంకొకరు గ్రహించి, అన్యోన్యంగా మెలగడమే అందానికి, వివేకంకి నిదర్శనం అని లోకాచారం.  పొత్తు అని అన్న తరువాత ఈ ప్రజ్ఞ కూడా లేదంటే ఎలాగ?

కథ, నాటకం అని తీసుకుంటే వాటి ప్రభావం వాటి ముగింపు బట్టి ఉంటుంది. వీరి దాంపత్యం ముగింపు కూడా అమోఘంగా ఉంటుందని ఒప్పుకోవలసిందే! ఇద్దరూ విడిపోకుండా దాంపత్య జీవితం గడుపుతున్నారని, అందులో వెలుగునీడలున్నాయని మనం గ్రహించాలి.

కొత్త మినప్పప్పులాగ అంటుకొని ఉండవలసిన దాంపత్యంలోని బంధం సడలడం మనం చూస్తున్నాం! ప్రేమని పునరుద్ధరణ చెయ్యాలి. ఈ దంపతులకి దానిగురించి అపేక్ష లేదనిపిస్తోంది!

వీళ్ళమధ్య చిక్కుకొని నాకూ క్షీణదశ, అగౌరవం వచ్చేసాయి. నా పతనంకి సాహిత్య ఉపమానం అంటూ ఏమీ లేదు. నాది దుర్బలమైన దాంపత్యం! ఎదుగుతూ, క్షీణించుతూ, అన్యూన్యమైన ప్రతిష్టతో ప్రకాశించే చంద్రుడులాగ నేనలాగే ఉన్నాను!

********

**(మూలం ప్రచురణ: స్వదేశమిత్రన్, ఫిబ్రవరి 18, 1951)**

# వింధియా కథలు

సంపుటం 1 ప్రేమ హృదయం(2018)

సంపుటం 2 పార్వతి (2018)

సంపుటం 3 మొలకెత్తిన ముత్యం (2019)


సంపుటం 4 తీయని చుట్టరికం (2019)

సంపుటం 5 ఇదొక శుభవేళ!(2020)

సంపుటం 6 అతను ఎవరు?(2020)

సంపుటం 7 ఒక పురాతన చిహ్నం(2021)

********



భర్త V. సుబ్రహ్మణ్యన్ తో
ఇందియాదేవి (1942)